



## జిల్లాను మాదకద్రవ్య రహితగా తీర్చిదిద్దాలి

- జిల్లా కలెక్టర్ షేక్‌రిజ్వాన్‌భాషా

16వ పేజీలో...


# వరంగల్ వార్త

వరంగల్, హనుమకొండ, మహబూబాబాద్, జయశంకర్, జనగామ, ములుగు

శనివారం 14, డిసెంబర్ 2024 | 16 పేజీలు


# పేదల పెన్నిది.. సీతక్క





వరదల సమయంలో.. పేదలకు తోడుగా..



తల్లిదండ్రులు, సీఎం రేవంత్‌రెడ్డితో సీతక్క

**అడవిలో అయినా... అసెంబ్లీలో అయినా... ఆ గొంతుకు పేదల సంక్షేమం కోసమే ఎలుగెత్తింది...**

**అడవి నుండి అసెంబ్లీకి నడిచినా... పల్లెల్లో మట్టి వాసన పై మమకారం వదలలే...**

**పల్లె నుండి ఢిల్లీకి పోయినా గూడెపోల్లపై ఆప్యాయతలు మరువలే...**

**కీకారణ్యం నుండి జననారణ్యంలోకి వచ్చినా ఆదివాసుల అభ్యున్నతికై ఆరాటమే తప్ప... తను స్వార్థం ఎరుగలె..**



సోనియా గాంధీతో ఆత్మీయ అలింగనం





పాదయాత్రలో రాహుల్ గాంధీతో సీతక్క

**ములుగు జిల్లా, ప్రభాతవార్త :** వాగు వంకల సెలయేర్ల ప్రకృతి పరవశాల ఖిల్లా... ములుగు జిల్లాలోని(గతంలో ఉమ్మడి వరంగల్ జిల్లా) ములుగు మండలం జగ్గన్నపేట గ్రామంలో కడుపేద గిరిజన కుటుంబంలో పుట్టింది. సమ్మక్క సారక్కల పోరు గడ్డపై పుట్టిన మన్యం ముద్దుబిడ్డ సీతక్కను ఏ మారుమూల పల్లెకు వెళ్లిన తమ ఇంటి బిడ్డలా అక్కున చేర్చుకుంటారు... ఎవరికి కష్టమొచ్చిన నేనున్నానంటూ భరోసానిచ్చే మనసున్న పీపుల్స్ లీడర్ మా సీతక్క అంటూ ప్రజలు కొనియాడతారు. .కరోనా కష్టకాలంలో నాటి అధికార పార్టీ నేతలు గడప దాటడానికి జంకుతుంటే మండుటెండలను సైతం లెక్కచేయకుండా వాగులు వంకలు దాటుకుంటూ,గుట్టలు కొండలు ఎక్కుతూ అన్ని తానై ఎన్నో కార్యక్రమాలు నిర్వహించిన ఘనత ఆమె సొంతం.ఆ సమయంలో ఆమె చేసిన సేవా కార్యక్రమాలు జాతీయస్థాయిలో ఎంతో గుర్తింపు తెచ్చాయి.సీతక్క.. ఈ మూడు అక్షరాలు మన్యంలో నవశకానికి దిక్సూచి.పల్లెల్లో నూతన అభివృద్ధికి నిర్మాణ సారథి.

9 లో..

## వరంగల్, హన్మకొండ జిల్లాల్లో బీజేపీకి.. గడ్డుకాలమే!





హన్మకొండ బ్యూరో, ప్రభాతవార్త రోజురోజుకు వరంగల్ రాజకీయాల్లో బీజేపీ ఊసులో కూడా లేకుండా పోతోంది. గడిచిన కొంతకాలంగా రాష్ట్రవ్యాప్తంగా కూడా ఎంతో కొంత బీజేపీకి బలం పెరిగిందన్న మాట కాదనలేని వాస్తవం. ఈ వేవ్ ఉమ్మడి వరంగల్ జిల్లాలోని అన్ని నియోజకవర్గాల్లోనూ కొనసాగింది. కానీ రానురాను ఉమ్మడి వరంగల్ జిల్లాలోని

8 లో..

**రైల్వే కోచ్, ఎయిర్ పోర్ట్ వచ్చినా లాభం లేదు..**

**పార్టీ అభివృద్ధికి జిల్లా అధ్యక్షులకు పట్టింపు లేదు...**

**ఎన్నికల సమయాల్లో కొంచెం హడావుడి**

**రానున్న పంచాయతీ ఎన్నికల్లో డిపాజిట్ దక్కుడు కష్టమే..**

**బీజేపీ నాయకుల ఎవరి దారి వారిదే..**

**అయోమయంలో ఆరూరి..**

**ప్రదీప్‌కు కష్ట పడ్డా కనపడని గుర్తింపు..**





ఆశ్రమ విద్యార్థులపైన ఆ ఐటీడీఏ అధికారుల..

## నీలి నీడలు?

అర్ధాకలితో అలమటిస్తున్న ఆశ్రమ పాఠశాల విద్యార్థులు..?

పౌష్టికహారం మాట దేవుడెరుగును..

బాలికల్లో పెరుగుతున్న రక్త హీనత..

లోపిస్తున్న మానసిక, శారీక ఎదుగుదల.. పస్తులున్నా పట్టించుకునే అధికారి కరువు..

8 లో..

# గ్రూప్ II పరీక్ష కేంద్రాల వద్ద 163 BNSS సెక్షన్ అమలు

## వరంగల్ పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా

*ప్రభాత వార్త పోచమ్మ మైదాన్ కార్పొరేషన్*

వరంగల్ పోలీస్ కమిషనరేట్ జిల్లా పరిధిలో నేడు అలాగే డిసెంబర్ 15 నుండి 16 వరకు జరిగే TGPSC గ్రూప్II పరీక్షల నేపథ్యంలో అయా పరీక్ష కేంద్రాల వద్ద సెక్షన్ 163 BNSS యాక్ట్ 2023 (భారతీయ నాగరిక్ సురక్షా సంహిత) అమలులో ఉంటుందని పోలీస్ కమిషనర్ ఓ ప్రకటన ద్వారా తెలిపారు. ఈ సందర్భంగా పరీక్షలను సజావుగా నిర్వహించేందుకు రేపటి నుండి రెండు రోజుల పాటు గ్రూప్ 2 పరీక్షలు నిర్వహించబడే పరీక్షా కేంద్రాలలో వద్ద డిసెంబర్ 15వ తేది ఉదయం 6:00 గంటల నుంచి డిసెంబర్ 16వతేది సాయంత్రం 07:00 వరకు అంక్షలు అమలులో ఉంటాయని, పరీక్ష కేంద్రాలకు 200 మీటర్ల దూరం వరకు ఐదుగురికి మించి గుంపులుగా ఉండరాదని, ఏలాంటి సభలు, సమావేశాలు, ర్యాలీలకు, మైకులు, డిజేలతో ఉరేగింపులు, ధర్నాలు, ప్రచారాలు



నిర్వహించరాదని పెర్కొన్నారు. పరీక్ష సమయంలో పరిసరాలలోని ఇంటర్నెట్ సెంటర్స్, జిరాక్స్ షాపులు, స్టేషనరీ దుకాణాలు మూసివేయాలని సూచించారు. ఎవరైనా ఈ ఉత్తర్వులను అతిక్రమిస్తే వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని పోలీస్ కమిషనర్ తెలిపారు.

# ఇంటి పెరట్లో గంజాయి మొక్కల పెంపకం

## నిందితున్ని అరెస్ట్ చేసిన పోలీసులు

*ప్రభాత వార్త పోచమ్మ మైదాన్ కార్పొరేషన్*

సులభంగా డబ్బు సంపాదించడమే లక్ష్యంగా కొన్ని సందర్భాల్లో నేరమని తెలిసినా కొంత మంది అడ్డదారులను ఎంచుకుంటున్నారు. ఈ క్రమంలోనే ఇంటి ఆవరణలో సాధారణ మొక్కలను పెంచినట్టుగా ఓ వ్యక్తి డబ్బు కోసం తన ఇంటి పెరట్లో గంజాయి మొక్కల పెంపకం చేపట్టిన ఆ వ్యక్తిని శుక్రవారం పోలీసులు అరెస్టు చేశారు. వివరాల్లోకి వెళ్తే.. సుబేదారి పోలీస్ స్టేషన్ పరిధిలోలోని న్యూ శాయంపేట ప్రాంతంలో నివాసం వుంటున్న అట్ల వెంకట నర్సయ్య (72), వ్యవసాయం కూలీగా పనిచేస్తూనే సులభంగా మరింత డబ్బు సంపాదించాలను కున్నాడు. ఇందు కోసం వెంకట నర్సయ్య తన ఇంటి పెరట్లో ఐదు అడుగుల గంజాయి మొక్కలు పెంపకం చేపట్టి వాటిలో కొన్ని మొక్కలను





ఎండబెట్టి విక్రయించేందుకు సిద్దమైయ్యాడు. నిందితుడు గంజాయి మొక్కలను పెంపకం చేపట్టినట్లుగా యాంటీ డ్రగ్స్ కంట్రోల్ టీం కు పక్కా సమాచారం రావడంతో ఇన్స్ స్పెక్టర్ సురేష్, ఆర్. ఐ శివ కేశవులు గంజాయి పెంపకం చేస్తున్న ఇంటిలో యాంటీ డ్రగ్స్ కంట్రోల్ బృందం తనిఖీ చేయడంతో ఇంటి పెరట్లో గంజాయి మొక్కను గుర్తించి సదరు మొక్కలను పెంపకం చేపట్టిన వ్యక్తిని అదుపులోకి తీసుకొని సుబేదారి పోలీసులకు అప్పగించారు. అనంతరం నిందితుడి పై పోలీసులు కేసు నమోదు చేశారు. ఈ తనిఖీల్లో ఆర్. ఎస్.ఐలు పూర్ణ, మనోజ్, నాగరాజు ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

# గీసుకొండ మండలం వంచనగిరిలో చేపల చెరువు తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్ సత్య శారద

*డిసెంబర్ 13, ప్రభాతవార్త వరంగల్ కలెక్టరేట్ :*

జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద శుక్రవారం గీసుకొండ మండలం వంచనగిరి లో చేపల చెరువు తనిఖీ చేశారు. ఈ తనిఖీలో భాగంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ అగ్రికల్చర్ కి ప్రత్యామ్నాయం గా ఆక్వా కల్చర్ ని పెంపొందించేందుకు గాను చిన్న రైతులు యొక్క ఆర్థిక ప్రమాణాలు పెంచేందుకు కేంద్ర ప్రభుత్వం చే పి ఎం ఎం ఎస్ వై పథకం క్రింద చెరువులు తవ్వడానికి జిల్లా స్థాయి కమిటీ వారు పర్మిషన్ ఇవ్వడం ద్వారా ఫ్రెష్ వాటర్ ఆక్వా కల్చర్ సర్టిఫికెట్ ఇవ్వడం జరుగుతుందని అన్నారు. అందులో భాగంగా ఈ రోజు జిల్లా స్థాయి కమిటీ అధికారులతో పాటు చెరువులు తవ్వుటకి క్షేత్రస్థాయిలో తనిఖీ నిర్వహించనైనది. వారి వెంట గీసుకొండ తహసీల్దార్ రియజుద్దీన్ , జిల్లా మత్స్యశాఖ అధికారి నాగమణి, సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.



# జిల్లా కలెక్టర్ కాన్ఫరెన్స్ హాల్లో మైనింగ్ టాస్క్ ఫోర్స్ సమీక్ష సమావేశం

## పాల్గొన్న జిల్లా కలెక్టర్ సత్య శారద, అదనపు జిల్లా కలెక్టర్ జి సంధ్యారాణి

*డిసెంబర్ 13, ప్రభాత వార్త వరంగల్ కలెక్టరేట్ :*

వరంగల్ జిల్లా కలెక్టర్ కాన్ఫరెన్స్ హాలులో శుక్రవారం మైనింగ్ శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన మైనింగ్ టాస్క్ ఫోర్స్ సమీక్ష సమావేశం నిర్వహించడమైనది. ఈ సమీక్ష సమావేశంలో జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద, అదనపు కలెక్టర్ జి సంధ్యారాణి గార్లు పాల్గొని జిల్లాలోని వివిధ మండలాల తాహాసిల్దార్లు, జిల్లా పోలీసు అధికారులు, నీటిపారుదల శాఖ అధికారులతో కలిసి సమీక్ష నిర్వహించారు. ఈ సమీక్ష సమావేశంలో జిల్లా కలెక్టర్ సత్య శారద మాట్లాడుతూ గతంలో మైనింగ్ టాస్క్ ఫోర్స్ అధికారులు ఆర్డీవోలు,కమిషనర్ ఆఫ్ పోలీస్, మైన్స్ అండ్ జువాలజీ, పొల్యూషన్ కంట్రోల్ బోర్డ్, ఇరిగేషన్, జిడబ్ల్యూఎంసి డిప్యూటీ కమిషనర్, ఆయా మండలాల తాసిల్దార్లు, ఎంపీడీవోలతో కమిటీలుగా ఏర్పాటు చేసి జిల్లాలో నిర్వహిస్తున్న మైనింగ్ అనుమతుల వివరాలు పనిచేస్తున్న మైనింగ్ మరియు మూసివేయబడిన మైనింగ్ ల నివేదికలను తయారు చేసి సమర్పించవలసినది గా ఆదేశించారు. అట్టి నివేదికలు ఇప్పటికీ సమర్పించబడని అధికారులతో సమీక్ష నిర్వహించి శుక్రవారం సాయంత్రం వరకు నివేదికలు సమర్పించవలసినదినదిగా సంబంధిత అధికారులను ఆదేశించారు. అలాగే గురుకులాల విద్యాలయాల సంక్షేమ వసతి గృహాల్లో రేపు జరగబోయే డైట్ చార్జీల పెంపు ప్రత్యేక కార్యక్రమానికి ప్రజాప్రతినిధులను, విద్యార్థుల తల్లిదండ్రులను ఆహ్వానించే ప్రత్యేక కార్యక్రమానికి పటిష్ట ఏర్పాట్లు చేయవలసిందిగా సంబంధిత మండల తాసిల్దార్లను ఆదేశించారు. ఈ కార్యక్రమం లో ఎడి మైన్స్ రవి శంకర్ , వరంగల్, నర్సంపేట ఆర్డీవోలు సత్యపాల్ రెడ్డి, ఉమారాణి, జి డబ్ల్యూ ఎం సి డిప్యూటీ కమిషనర్ కృష్ణా రెడ్డి, సంబంధిత మండలాల తహసీల్దార్లు,ఎంపీడీవోలు పాల్గొన్నారు.



**వరంగల్ వార్త**

### మిస్సయిన చేతి బ్యాగ్ ను

# అప్పగించిన పోలీసులు

*ప్రభాత వార్త పోచమ్మ మైదాన్ కార్పొరేషన్*




వరంగల్ నగరంలో శుక్రవారం మధ్యాహ్నం సమయంలో హనుమకొండ కు చెందిన తహీర జాబీన్ అనే మహిళ వరంగల్ మండి బజారుకు వచ్చి తన వద్ద ఉన్న చేతి బ్యాగును పొరపాటుగా మిస్ చేసుకున్నారు. అందులో నగదు 30 వేల రూపాయలు ఉన్నాయని సదరు మహిళ ఆ పరిధికి చెందిన ఇంతేజార్గంజ్ పోలీస్ స్టేషన్ లో దరఖాస్తు ఇవ్వగా స్పందించిన పోలీసులు తనిఖీలు చేపట్టి ఆ బ్యాగును సదరు మహిళకు తిరిగి అప్పగించడం జరిగింది. ఫిర్యాదుకు వెంటనే స్పందించి తన బ్యాగును తనకు అప్పగించిన పోలీసులకు కృతజ్ఞతలు తెలిపారు.

# బాలల హక్కుల పై అవగాహన

*భీమదేవరపల్లి డిసెంబర్ 13 ప్రభాతవార్త:*

ముల్కనూర్ కళాశాలలోబాలల హక్కులపై అవగాహన ఏ హెచ్ టి యు. సి ఐ .వెంకన్న విద్యార్థులకు అవగాహన కల్పించారు. శుక్రవారం రోజున కైలేష్ సత్యార్థి చిల్డ్రన్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఏ కెవిఆర్ కళాశాలలో ఏర్పాటు చేసిన కార్యక్రమానికి సిఐ మాట్లాడుతూ ఈ సమాజంలో బాల్య వివాహాల వల్ల కలిగే అనర్ధాల పై బాలికల అక్రమ రవాణా, బాల కార్మికుల నిర్మూలన, బాలలను. అక్రమంగా దత్తత పై విద్యార్థులకు పూర్తి అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఏఎస్ఐ భాగ్యలక్ష్మి రామారావు ఐసిడిఎస్ సూపర్వైజర్ సుశీల డిహెచ్ఈడబ్ల్యు స్వర్ణలత మానసఎన్జీవో కమ్యూనిటీ మొబైల్ లేజర్ జగన్ గాయత్రి అంగన్వాడి టీచర్స్ కళాశాల అధ్యాపకులు సిబ్బంది విద్యార్థులు పాల్గొన్నారు





## బల్కంపేట అమ్మవారికి దర్శించుకున్న దొంతి ఆవియుక్త్ రెడ్డి

నర్సంపేట, డిసెంబర్ 13, ప్రభాతవార్త



హైదరాబాద్‌లోని ప్రముఖ దేవాలయం బల్కంపేట అమ్మవారిని శుక్రవారం నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి కుమారుడు దొంతి ఆవియుక్త్ రెడ్డి,కూతురు అనన్యరెడ్డి దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు.

## ఎమ్మెల్యే కడియం చొరవతో ఆగిన కెనాల్ నీటి వృధా

రఘునాథపల్లి, డిసెంబరు13 ప్రభాతవార్త :



మండలంలోని అశ్వరావు పల్లి రిజర్వాయర్ కెనాల్ కాల్వ నుండి చిటకోడూరు వైపు వెళ్లే కెనాల్ కాలువ మంగల్‌బండ తండా సమీపంలో తెగి నీరు వృధాగా పంట పొలాల్లో నుండి వెళుతూ రైతులకు తీవ్ర పంట నష్టం జరుగుతున్న విషయాన్ని ఖిలాషాపురం గ్రామానికి చెందిన రైతులు స్టేషన్గన్పూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి దృష్టికి తీసుకెళ్లగా వెంటనే ఎమ్మెల్యే స్పందించి ఇరిగేషన్ శాఖకు చెందిన ఎస్ఈ సుధీర్ బాబుతో ఫోన్ లో మాట్లాడుతూ అశ్వరావుపల్లి రిజర్వాయర్ కెనాల్ కాలువ మరమ్మత్తు పనులు చేపట్టి వృధాగా పోతున్న నీటిని చిటకోడూర్ రిజర్వాయ ర్కు మళ్లించాలని చెప్పడం జరిగింది. దీంతో ఇరిగేషన్ అధికారులు వెంటనే మరమ్మత్తు పనులు చేపట్టి కెనాల్ కాల్వ నుండి వృధాగా పోతున్న నీటిని చిటకోడురు రిజర్వాయర్ లోకి వెళ్లే విధంగా ఇంజనీరింగ్ అధికారులు మరమ్మత్తు పనులు పూర్తి చేశారు. దీంతో అశ్వరావుపల్లి రిజర్వాయర్ నుండి చిటకోడూరు రిజర్వాయర్ లోకి నీరు సాఫీగా వెళుతుండడంతో రైతులు హర్షం వ్యక్తం చేసారు. ఈ సందర్భంగా రైతులు ఎమ్మెల్యే కడియం శ్రీహరికి కృతజ్ఞతలు తెలియజేశారు.

## నిరుపేద విశ్వబ్రాహ్మణ కుటుంబానికి ఆర్థికచేయూత

పాలకుర్తి, డిసెంబరు13 ప్రభాతవార్త :



పాలకుర్తి మండల కేంద్రానికి చెందిన నిరుపేద విశ్వబ్రాహ్మణ కుటుంబానికి స్వర్ణకార సంఘం సభ్యులు ఆర్థికంగా చేయూతనందించారు. శుక్రవారం మరోజు శంకరాచారి- సునీత దంపతుల కుమార్తె అఖిల వివాహానికి రూ.20వేలు ఆర్థికసహాయంను నగదు రూపంలో అందజేశారు. కార్యక్రమంలో ఉమ్మడి వరంగల్ జిల్లా విశ్వబ్రాహ్మణ సంఘం ఉపాధ్యక్షులు శ్రీపాద ఉప్పలాచారి, ఉమ్మడి వరంగల్ జిల్లా సెక్రటరీ పెందోట వెంకటాచారి, పట్టణ స్వర్ణకార సంఘం అధ్యక్షుడు ముత్తోజు రాజు, కార్యదర్శి కడార్ల భానుచందర్, రామగిరి దామోదర్, నంగునూరు సత్యం, శ్రీపాద శ్రీరాములు, మారోజు భిక్షపతి తదితరులు పాల్గొన్నారు.

## యువతి అదృశ్యంపై కేసు నమోదు

గార్ల, డిసెంబర్13 ప్రభాతవార్త:



యువతి అదృశ్యంపై కేసు నమోదైన సంఘటన మండలంలో శుక్రవారం జరిగింది. ఎస్సై ఎన్. జీనత్‌కుమార్ తెలిపిన వివరాల ప్రకారం మండల పరిధి ముల్కనూరు గ్రామానికి చెందిన 23 సంవత్సరాల వయసున్న బొల్లం ఉష అదృశ్యమైందని పెర్కొన్నారు. గురువారం రాత్రి 9గంటలకు అన్నం తిని గదిలో నిద్రిస్తుండగా తెల్లవారు జామున 4గంటలకు గదలో చూస్తే కనిఇపంచడం లేదని, చుట్టుప్రక్కల వెతికినా ఆచూకి దొరకలేదని తల్లి బొల్లం లలిత ధరఖాస్తులో పెర్కోంటు పోలీస్‌స్టేషన్‌లో ఇచ్చిన పిర్యాదు మేరకు కేసునమోదు చేసి ధర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై పెర్కొన్నారు.

## సిఎం కప్ జిల్లాస్థాయి క్రీడలకు ఎంపికైన గార్ల నిర్మలాస్కూల్ చిన్నారులు

గార్ల, డిసెంబర్13 ప్రభాతవార్త:



మండల స్థాయిలో నిర్వహించిన సిఎం కప్ క్రీడలలో ప్రతిభ కనబరిచి ప్రధమస్థానంలో నిలిచి జిల్లా స్థాయి క్రీడలకు మానిర్మలా హైస్కూల్ విద్యార్థులు ఎంపిక కావడం అభినందనీయమని నిర్మలా హైస్కూల్ ప్రిన్సిపాల్ సిస్టర్ జీన్సి, వైస్ ప్రిన్సిపాల్ జర్లిన్, కరస్పాండెంట్ మెర్సి అన్నారు. శుక్రవారం స్థానికంగా పాఠశాలలో విద్యార్థులతో ఏర్పాటు చేసిన అభినందన కార్యక్రమంలో వారు మాట్లాడారు. గ్రామీణస్థాయి క్రీడాకారులలో నైపుణ్యాలను వెలికితీయాలనే సదుద్దేశ్యంతో తెలంగాణ రాష్ట్రప్రభుత్వం గ్రామీణ, మండల, జిల్లా, రాష్ట్రస్థాయి సిఎంకప్ క్రీడాపోటీలు నిర్వహజంచడం హర్షించదగ్గ విషయమన్నారు. అందులో భాగంగా మండల స్థాయిలో రెండు రోజుల పాటు మర్రిగూడెం శ్రీవేటవెంకటేశ్వరస్వామి క్రీడామైదానంలో నిర్వహించిన మండల స్థాయి సిఎంకప్ క్రీడాపోటీల్లో సీనియర్ విభాగంలో ఖోఖో, జూనియర్ విభాగంలో కబడ్డి, అథ్లెటిక్స్ జూనియర్ విభాగంలో 100మీ. పరుగుపందెంలో ప్రతిభ కనబరిచి ప్రధమ స్థానంలో నిలిచారని తెలిపారు. ఈనెల 16 నుండి 20వ తేది వరకు జిల్లాల్లో జరిగే జిల్లా స్థాయి సిఎంకప్ క్రీడా పోటీలలో 10మంది విద్యార్థులు ఎంపికకావడం గర్వకారణమన్నారు. ఈసందర్భంగా మండల స్థాయిలో ప్రధమస్థానంలో నిలిచి జిల్లాస్థాయిలో ఎంపికైన విద్యార్థులను, అందుకు విద్యార్థులలో క్రీడానైపుణ్యాలను వెలికితీస్తు ప్రోత్సహిస్తున్న పిఈటి ఉపాద్యాయులు, సహకరించిన ఉపాద్యాయులను వారు అభినందించారు. ఈకార్యక్రమంలో సిస్టర్స్ కొచ్చు తెరిసా, జీనా, లిస్సి, పిఈటిలు శేఖర్, పవన్, ఉపాద్యాయులు రవి, నరేష్, జోబి, శ్రీనివాస్, శివకృష్ణ, సురేందర్, నాగమాల, సరిత, శిరోమణి, కళ్యాణి, కరుణ, రమణ, నజీయ, లావణ్య, సినీ, సిజీఅక్సా, రోషిని, సౌందర్య, వర్షానా, బంగారమ్మ, విద్యార్థులు, తదితులున్నారు.

## పవర్ లిఫ్టింగ్ పోటీల్లో గోల్డ్‌మెడల్ సాధించిన గార్ల యువకుడు

గార్ల, డిసెంబర్13 ప్రభాతవార్త:



సౌల్ నేషనల్ పవర్ లిఫ్టింగ్ పోటీలో 105కిలోల విభాగంలో గార్లకు చెందిన యువకుడు చక్కటి ప్రతిభ కనబరిచి బంగారు పతకాన్ని సాధించారు. మండల కేంద్రంలోని కొలిమికొట్టం బజారుకు చెందిన మహ్మద్ కాశింసాహెబ్ పిల్లల ఉన్నత చదువుల కోసం హైదరాబాద్ ఉంటు కుమారుడు మహ్మద్ పాషను విజయవాడలోని కెఎల్ యూనివర్సిటిలో బిటెక్ మొదటి సంవత్సర చదువిస్తున్నాడు. హైదరాబాద్‌లోని గన్‌పహాడ్ కమిటి హాల్‌లో ఇండియన్ పవర్ లిఫ్టింగ్ ఫెడరెషన్ ఆద్వర్యంలో ఈనెల 8వతేది నుండి 11వతేది వరకు జరిగిన సౌత్‌జోన్ ఎక్విప్‌డు, అన్‌ఎక్విప్‌డ్ పవర్‌లిఫ్టింగ్ చాంపియన్ షిప్ పోటీలో కెఎల్ యూనివర్సిటి తరుపున పాల్గొన్నట్లు వారు తెలిపారు. 105కేజీల విభాగంలో చక్కటి ప్రతిభ కనబరిచి బంగారు పతకాన్ని సాధించాడు. అందుకు ఆంధ్రప్రదేశ్ అమరావతి పవర్ లిఫ్టింగ్ సంఘం కార్యదర్శి డి. దినేష్‌బాబు, అద్యక్షులు సిహెచ్ మహేష్ అభినందనలు తెలిపారు. మండల కేంద్రంలోని విశ్వశాంతి విద్యాలయంలో చదివి ఉన్నత విద్యనభ్యసిస్తు విద్యతో పాటు పవర్‌లిఫ్టింగ్ క్రీడలలో ప్రతిభ కనబరిచి బంగారు పతకాన్ని కైవసం చేసుకోవడం గర్వంగా ఉందని పాఠశాల యాజమాన్యం వడ్లమూడి దుర్గాప్రసాద్, జీరవెల్లి సంజీవరెడ్డి, ప్రిన్సిపాల్ పసుపులేటి రమేష్, ఉపాద్యాయులు శ్రీనివాస్, మునీర్, పాష తండ్రి కాశింసాహెబ్ చిన్ననాటి స్నేహితులు గుండా వెంకటరెడ్డి, కత్తిబాలరాజు, రజాలి, మేడి దుర్గాప్రసాద్, సాధిక్, అంబయ్య, మాదవరావు, శ్రీధర్, నగేష్, మారేడి రమేష్, సీతారాం, మణి, రవి, ఐలేష్, తదితరులు హర్షం వ్యక్తం చేసి అభినందనలు తెలిపారు.

## యాజమాన్య పద్దతులతో అధికదిగుబడులు సాధించవచ్చు

గార్ల, డిసెంబర్13 ప్రభాతవార్త:

పంటలలో యాజమాన్య పద్దతులను అవలంభించి అత్యధిక దిగుబడులు సాధించి అధిక లాభాలు పొందవచ్చని మండల వ్యవసాయ అధికారి కావటి రామారావు రైతులకు సూచించారు. శుక్రవారం మండల పరిధి శేరిపురం గ్రామంలోని వ్యవసాయ క్షేత్రంలో విత్తనాలు వెదజల్లే పద్దతిపై రైతులకు అగాహన కార్యక్రమం నిర్వహించి అవగాహన కల్పించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతు వరిపంటల్లో వరినాటు అవసరం లేకుండానే విత్తనాలు వెదజల్లే పద్దతిలో తక్కువఖర్చులతో లాభదాయకమన్నారు. ఈపద్దతిలో నాటుకూలీలు అవసరం లేదని, దీంతో 8వేలవరకు ఖర్చు ఆదాచేయవచ్చని, సకాలంలో కలుపును నివారించుకుంటే మెరుగైన ఫలితాలు పొందవచ్చన్నారు. విత్తనాలు వెదజల్లిన వెంటనే సాతిఅనే కలుపు మందును పిచకారి చేయాలని, నెలరోజుల తదుపరి నామిని గోల్డ్ లేదా, కౌన్సిల్ యాక్టివ్ కలుపు మందును వాడటంతో కలుపు నివారించుకోవచ్చని సూచించారు. సలహా, సూచనల కోసం మండల వ్యవసాయ అధికారులను సంప్రదించాలి కోరారు.



## వైద్యశాఖలో జాతీయ కార్యక్రమాలు అమలు జరిగేలా చూడాలి

మహబూబాబాద్,డిసెంబర్13,ప్రభాతవార్త:



ప్రజలకు వైద్య సేవలను అందించుటలో జాతీయ కార్యక్రమాలను జిల్లాలో 100శాతం అమలు జరిగేలా చూడాలని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ జి.మురళిధర్ అన్నారు. శుక్రవారం జిల్లా వైద్యశాఖ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ జాతీయ కార్యక్రమాల్లో భాగంగా మెటర్నల్ చైల్డ్ హెల్త్‌ప్రొగ్రాం, చైల్డ్ హెల్త్ ఇమ్యూనైజేషన్, అసంక్రమిత వ్యాదుల ప్రొగ్రాం, నేషనల్ మలేరియా ప్రొగ్రాం, నేషనల్ టిబెర్క్యులోలిసిన్ కంట్రోల్ ప్రొగ్రాం, వ్యాది నిరోదక టీకాల కార్యక్రమం, లెప్రసి, ప్రొగాముల సమీక్షిస్తూ ప్రాథమిక ఆరోగ్యకేంద్రాల్లో సాధారణ ప్రసవాలు పెంచాలని సిజెరియన్ తగ్గించాలన్నారు. గర్భిణీ స్త్రీలను 12వారాల్లో నమోదు చేయాలని, రక్తహీనత ఉన్న గర్భిణీ స్త్రీలను గుర్తించి ఐరన్ అండ్ ఫొలిక్ యాసిడ్ టాబ్లెట్స్ అందించాలన్నారు. 30సంవత్సరాలు పైబడిన వారందరికి బిపి, షుగర్, క్యాన్సర్ వ్యాదులపై పరీక్షించాలన్నారు. పుట్టిన బిడ్డ నుండి ఐదు సంవత్సరాల లోపు పిల్లలందరికి అందించాలని 100శాతం అయ్యేలా చూడాలన్నారు. క్షయ వ్యాది ప్రొగ్రాం సమీక్షిస్తూ రెండువారాలు మించి దగ్గు ఉన్నచో తెమడ పరీక్ష చేసి క్షయ వ్యాది ఉన్నట్లైతే ఆరు నెలలు మందులు వాడినచో వ్యాది నయం అవుతుందన్నారు. అన్ని జాతీయ కార్యక్రమాలలో జిల్లాను ముందంజలో ఉంచాలని అన్నారు. డిప్యూటి డియంహెచ్‌వో డాక్టర్ ప్రమీల, ప్రొగ్రాం ఆఫిసర్ డాక్టర్ సుధీర్‌రెడ్డి, డాక్టర్ సారంగం, డాక్టర్ నాగేశ్వర్‌రావు, డాక్టర్ లక్ష్మినారాయణ, డాక్టర్ విజయ్‌కుమార్, డాక్టర్ శ్రావణ్‌కుమార్, హెల్త్ ఎడ్యుకేటర్‌లు కె.వి రాజు, గీత, సబ్ యూనిట్ ఆఫిసర్ రామకృష్ణ, డిడిఎం సౌమిత్, ప్రాథమిక ఆరోగ్య కేంద్ర వైద్యాధికారులు పాల్గొన్నారు.




## టిఆర్ఎస్ పార్టీ జెండా గద్దెను కూల్చిన వారిపై చర్యలు తీసుకోండి

**పోలీసులకు నాయకుల ఫిర్యాదు**

*మల్హర్‌రావు, డిసెంబర్ 13, ప్రభాతవార్త*




మండలంలోని రుద్రారం గ్రామంలో ప్రధాన కూడలిలో గల బిఆర్ఎస్ పార్టీ జెండా గద్దెను కూల్చిన వారిపై చర్యలు తీసుకోవాలని శుక్రవారం రుద్రారం బిఆర్ఎస్ నాయకులు కొయ్యూరు పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ 20 సంవత్సరాల క్రితం ఆనాడు ఉద్యమ పార్టీ కి అండగా నిర్మించుకున్న పార్టీ జెండా గద్దె ను అక్రమంగా కూల్చి వేయడం జరిగిందని పార్టీ ఆత్మగౌరవ పతకాన్ని ఎగరవేసే జెండా గద్దె ను కాంగ్రెస్ పార్టీ నాయకులు కూల్చేయడం దారుణమని ఇట్టి సంఘటనపై దర్యాప్తు జరిపి నిందితులపై కఠిన చర్యలు తీసుకోవాలని ఫిర్యాదులో పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో రుద్రారం మాజీ సర్పంచ్ పగడాల ధనలక్ష్మి నారాయణ , మాజీ ఉప సర్పంచ్ బుడిగే వెంకటేష్ , మాజీ మండల అధ్యక్షుడు తాజుద్దీన్ , మండల నాయకులు వాల యాదగిరి రావు, మందోట రాజబాబు, నౌళ్ళ సంపత్, పగడాల రామ్, కొటం సతీష్, శ్రీరాముల ప్రశాంత్, సుమన్, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఏఎంఆర్ లో ఘనంగా భద్రత పక్షోత్సవాలు

*మల్హర్ రావు, డిసెంబర్ 13, ప్రభాతవార్త*




మండల కేంద్రమైన తాడిచర్ల గ్రామంలో ఏఎంఆర్ సంస్థ నిర్వహిస్తున్న ఉపరితల బొగ్గు గనులలో శుక్రవారం 55 భద్రతా పక్షోత్స వాలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా డైరెక్టర్ ఆఫ్ ఓపి జీఎం వెంకటేశ్వర్ రావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భద్రతా నియమాలు పాటించడం ద్వారా ప్రమాదాల నివారణ సాధ్యమవుతుందని అన్నారు. అదేవిధంగా కార్మికులకు భద్రతా ఆవశ్యకతపై అవగాహన కల్పించారు. మైన్ పాటిస్తున్న భద్రత పట్ల ఆయన హర్షం వ్యక్తం చేశారు. 2023 వార్షిక సంవత్సరానికి సంబంధించిన సేఫ్టీ అవార్డు ను ఏఎమ్ఆర్ అధికారులకు అందించారు. అనంతరం ట్రేడ్ టెస్ట్లో ప్రతిభ కనబర్చిన ఉద్యోగులకు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో కోల్ కమర్షియల్ సిఈఓ టీఎస్ జెన్కో జీవకుమార్, టీఎస్ జెన్కో జీఎం మోహన్ రావు, వైస్ ప్రెసిడెంట్ శ్రీధర్, సీనియర్ జెనరల్ మేనేజర్ కే ఎస్ ఎన్ మూర్తి, మైన్ మేనేజర్ శ్రీనివాస్, సేఫ్టీ ఆఫీసర్ సురేష్ బాబు, ఏఎమ్ఆర్ ఉద్యోగులు, కార్మికులు పాల్గొన్నారు.

## నేడు విద్యుత్ సరఫరాలో అంతరాయం

*మహదేవపూర్, డిసెంబర్ 13, ప్రభాతవార్త*

మహదేవపూర్ మండలంలోని సూరారం, పెద్దంపేట సబ్‌స్టేషన్ పరిధిలోని విద్యుత్ వినియోగదారులు సబ్‌స్టేషన్ మరమ్మతుల దృష్ట్యా ఉదయం 9గంటల నుండి 10:30వరకు విద్యుత్ సరఫరాలో అంతరాయం వాటిల్లుతుందని మహదేవపూర్ విద్యుత్ శాఖ శుక్రవారం ప్రకటనలో పేర్కొంది. కావున సంబంధిత విద్యుత్ వినియోగదారులు గమనించి విద్యుత్ సిబ్బందికి సహకరించాలని వారు కోరారు.

## పేద ప్రజలకు అండగా నిలుస్తున్న మంత్రి శ్రీధర్‌బాబు

**-అనారోగ్య బాధితులకు మంత్రి శ్రీధర్‌బాబు భరోసా**

**-రూ.2లక్షల 50వేల ఎల్ఓసి మంజూరు చేయించిన శ్రీధర్‌బాబు**

*మహాముత్తారం, డిసెంబర్ 13, ప్రభాతవార్త*



తెలంగాణ రాష్ట్ర ఐటీ, పరిశ్రమలు మరియు శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రివర్యులు దుద్దిళ్ల శ్రీధర్‌బాబు సిఎంఆర్ఎఫ్ ద్వారా మంథని నియోజకవర్గంలోని మహాముత్తారం మండలం మీనాజీపేట గ్రామానికి చెందిన గంగవేని శ్రీనివాస్‌కి రూ. 2,50,00ల ఎల్ఓసి మంజూరు చేసి శుక్రవారం ఇప్పించినట్లు తెలిపారు. శ్రీనివాస్ అనారోగ్యంతో నిమ్స్ ఆసుపత్రిలో చికిత్స పొందుతూ సహాయం కోసం మంత్రి శ్రీధర్‌బాబుకు తెలుపగా వెంటనే సిఎంఆర్ఎఫ్ ద్వారా వైద్య ఖర్చుల నిమిత్తం రూ. 2లక్షల 50వేల ఎల్ఓసి మంజూరు చేయించి మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు ఆసుపత్రి సహాయకులు వారికి హైదరాబాద్‌లోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో అందజేసినట్లు తెలిపారు. ఈసందర్భంగా మంత్రి శ్రీధర్‌బాబుకు శ్రీనివాస్ కుటుంబ సభ్యులు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.

## ద్విచక్ర వాహనాన్ని ఢీకొట్టిన ట్రాక్టర్..!

**-ఇద్దరికీ తీవ్ర గాయాలు**

**-క్షతగాత్రులను చికిత్స నిమిత్తం 108లో తరలింపు**

*కాటారం, డిసెంబర్ 13, ప్రభాతవార్త*



కాటారం మండలంలోని ధర్మసాగర్ గ్రామ సమీపంలో విలాసాగర్ గుమ్మళ్ళపల్లి మార్గమధ్యలో ట్రాక్టర్ అదుపు తప్పి ద్విచక్ర వాహనాన్ని ఢీకొట్టింది. ఈసంఘటనలో ఒకరికి తీవ్ర గాయాలు కాగా మరొకరికి స్వల్ప గాయాలు అయినట్లు సమాచారం. అంకుషాపూర్ గ్రామానికి చెందిన అయిలి శ్రీనివాస్ ద్విచక్ర వాహనంపై ధర్మసాగర్ గ్రామంలో దశదినకర్మకు హాజరై అనంతరం బొమ్మాపూర్ గ్రామానికి చెందిన తన బంధువైన లక్ష్మీ అనే మహిళను ద్విచక్ర వాహనంపై తీసుకొని కాటారం వైపు వెళ్తున్నాడు. దీంతో మార్గమధ్యలోని విలాసాగర్ గుమ్మళ్ళపల్లి వద్ద ట్రాక్టర్ అదుపు తప్పి ద్విచక్ర వాహనాన్ని ఢీకొట్టి ట్రాక్టర్ రోడ్డు కిందకు దూసుకెళ్లింది. ఈసంఘటనలో శ్రీనివాస్ తలకు తీవ్ర గాయాలు కాగా లక్ష్మీ అనే మహిళ కాళ్ళు, చేతులకు గాయాలయ్యాయి. పరిస్థితి విషమంగా ఉండడంతో క్షతగాత్రులను 108అంబులెన్స్ సహాయంతో చికిత్స నిమిత్తం భూపాలపల్లికి తరలించారు. వెంటనే పోలీసులు సంఘటన స్థలానికి చేరుకొని వివరాలు సేకరించినట్లు తెలిపారు.

## దళారులను నమ్మి రైతులు మోసపోవద్దు

**-పిఏసిఎస్ ఛైర్మన్ సోమ శాంతకుమార్**

**-బోర్లగూడెంలో ధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభం**

*మహాముత్తారం, డిసెంబర్ 13, ప్రభాతవార్త*

దళారులను నమ్మి రైతులు మోసపోవద్దని మహాముత్తారం పిఏసిఎస్ ఛైర్మన్ సోమ శాంతకుమార్ అన్నారు. శుక్రవారం మహాముత్తారం మండలంలోని బోర్లగూడెంలో వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని డైరెక్టర్లు తూటి భాస్కర్ రెడ్డి, సుజాతతో కలిసి ప్రారంభించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ..రైతులు నేరుగా ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాల వద్దకు తీసుకు వచ్చి ప్రభుత్వం నిర్ణయించిన మద్దతు ధర పొందాలని రైతులకు సూచించారు. ప్రభుత్వం ప్రకటించిన బోనస్ క్వింటాలుకు రూ. 500లు రైతుల ఖాతాలోకి జమ అవుతాయని అన్నారు. కార్యక్రమంలో సొసైటీ సిఈఓ మార్క శ్రీధర్, రైతులు, పాల్గొన్నారు.



## పదవ తరగతి విద్యార్థులకు స్టడీ మెటీరియల్ పంపిణీ

*కురవి,డిసెంబర్13,ప్రభాతవార్త:*




మండలకేంద్రంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో పదవ తరగతి విద్యార్థులకు బుక్క వీరన్న స్టడీ మెటీరియల్ సమకూర్చగా జిల్లా విద్యాశాఖ అధికారి ఏ.రవీందర్‌రెడ్డి పంపిణీ చేశారు. శుక్రవారం ఏర్పాటు చేసిన ఈ కార్యక్రమంలో వారు మాట్లాడుతూ పదొవ తరగతి విద్యార్థులు ప్రణాళిక బద్ధంగా చదివి వార్షిక పరీక్షల్లో ఉత్తమ ఫలితాలు సాధించాలన్నారు. లిటిల్ టీచర్ కాన్సెప్ట్‌ను డైవలప్ చేయాలని సూచించారు. విద్యార్థులకు సబ్జెక్టుల్లో స్లిప్‌టెస్టులు, చాప్టర్‌వైజ్ టెస్టులు నిర్వహించాలన్నారు. గత సంవత్సరం పాఠశాలలో 95శాతం ఉత్తీర్ణత సాధించగా ఈ యడాది 100శాతం ఉత్తీర్ణత సాధించాలన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎం.డి వాహిద్, నాగయ్య, సైదులు, అప్పారావు, వెంకటేశ్వర్లు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## బయ్యారం సిఐని కలసిన యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు నరేందర్

*బయ్యారం,డిసెంబర్13,ప్రభాతవార్త:*



ఇటీవల ఇల్లందు నియోజకవర్గ యువజన కాంగ్రెస్ అధ్యక్షునిగా గెలుపొందిన చెరుకుపల్లి నరేందర్ శుక్రవారం గార్ల– బయ్యారం సిఐ రవికుమార్‌ని మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా పూలబొకే ఇచ్చి శాలువాతో సత్కరించారు. ఆయన వెంట వెంకటపతి ఉన్నారు. అనంతరం అధ్యక్ష, కార్యదర్శులుగా గెలుపొందిన వారిద్దరిని సిఐ రవికుమార్ అభినందించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో నీలారపు సతీష్, రావుల సందీప్, మబ్బు ప్రశాంత్, పోతురాజు అలెక్స్, నిమ్మల అఖిల్ తదితరులు పాల్గొన్నారు.

## హామిలకే పరిమితమైన కాంగ్రెస్ నాయకులు

*మరిపెడ,డిసెంబర్18,ప్రభాతవార్త:*



టిఆర్ఎస్ మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ మాదిరిగానే కాంగ్రెస్ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి హామిలకే పరిమితమై ప్రజల అభివృద్ధిపై దృష్టిపెట్టకపోవడం చాలా బాధాకరమని సిపిఎం మండల నాయకులు బాణాల రాజన్న అన్నారు. శుక్రవారం మండలంలోని బావోజిగూడెం, చిల్లంచర్ల గ్రామాల్లో సిపిఎం పార్టీ నాయకులు దొంతు సోమన్నతో కలిసి ఇంటింటి సర్వే నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం గత ఎన్నికల్లో ఇచ్చిన ఆరు గ్యారెంటీలను పూర్తిస్థాయిలో అమలు చేయాలన్నారు. గ్రామాల్లోని ప్రజలకు రేషన్‌కార్డులు లేక తీవ్ర ఇబ్బందులు పడుతున్నారన్నారు. ఆసరా పెన్షన్లు రాక వికలాంగులు, వృద్దులు, వితంతువులు ఇబ్బందులు పడుతున్నారన్నారు. మండలానికి ఒక ఇంటర్నేషనల్ స్కూల్ ఏర్పాటు చేస్తామని దాన్ని ఇంతరవకు ఆచరణలో పెట్టలేదన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం పునరాలోచించి ఇచ్చిన హామిలను తక్షణమే అమలు చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో భాను, లక్ష్మయ్య, లక్ష్మినారాయణ, సోమక్క, శ్రీను, సాలమ్మ తదితరులు పాల్గొన్నారు.

## పెంబర్తి లో సర్వే ను పరిశీలించిన కలెక్టర్

హసన్ పర్తి, డిసెంబర్ 13, ప్రభాతవార్త.

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ ఇండ్ల ఇంటి ఇంటి సర్వే లో బాగంగా ఈ రోజు పెంబర్తి గ్రామంలో అకస్మాత్తుగా హనుమకొండ జిల్లా కలెక్టర్ ప్రావీణ్య సందర్శించారు. ఈ సందర్భంగా లబ్ధిదారులు అడిగిన ప్రశ్నలకు సమాధానం చెప్పారు .ఇంటి స్థలం ఉండి ఇల్లులేకుండా ఉన్నారో వారికి మొదటి ప్రాధాన్యతగా ఇండ్లు మంజూరీ వస్తుంది, ఇంటి స్థలం లేని వారికి రెండవ దశ మంజూరి అవుతవి అని అన్నారు, హసన్ పర్తి ఎంపిడిఓ జె ప్రవీణ్ కుమార్ గారు,ఎంపీఓ కట్ల కరుణాకర్ రెడ్డి గారు, తహసీల్దార్ చల్ల ప్రసాద్ గారు,హౌజింగ్ ఇఇ రాజేందర్, ఇందిరమ్మ ఇండ్ల కమిటి సభ్యులు చైర్మన్ నాగవల్లి శ్రీనివాస్



(ప్రత్యేక అధికారి) కమిటి సభ్యులు జోరుక పూల,తాళ్లపెల్లి రమాదేవి రమేష్,గోపాల్,కొయ్యడ సునీల్,సౌరం సుధాకర్,కన్వీనర్ పరకాల హేమలత (పంచాయతీ కార్యదర్శి),కారోబార్ చాతల్ల సదానందం ఇందిరమ్మ ఇండ్ల ఇంటి ఇంటి కి వెళ్ళి వారి వివరాలు ఫోన్ ఆప్ లో నమోదు చేసుకొని,సర్వే చేస్తున్నారు,గ్రామస్తులు పాల్గొన్నారు.




## అరుణాచలం గిరి ప్రదక్షణకు సూపర్ లగ్జరీ బస్సు

డిసెంబర్ 13 ప్రభాతవార్త బాలసముద్రం :

శుక్రవారం మధ్యాహ్నం మూడు గంటలకు అరుణాచలం గిరి ప్రదక్షిణ కు వెళ్తున్న సూపర్ లగ్జరీ బస్సును డిప్యూటీ రీజినల్ మేనేజర్ (ఎం) శ్రీ. మాధవ రావు గారు జండా ఊపి ప్రారంభించారు. ముఖ్యఅతిథిగా వరంగల్ 1 డిపో కి విచ్చేసిన డిప్యూటీ రీజినల్ మేనేజర్ శ్రీ మాధవరావు గారు మాట్లాడుతూ వరంగల్ రీజియన్ లో భక్తుల సౌకర్యార్థం అరుణాచలం గిరి ప్రదక్షణకు ప్రత్యేక సూపర్ లగ్జరీ బస్సు సర్వీసును 92222.. అందుబాటులో ఉంచడం జరిగిందని వారన్నారు. ఈ సందర్భంగా వరంగల్ వన్ డిపో మేనేజర్ శ్రీ వంగల మోహన్ రావు మాట్లాడుతూ భక్తులందరూ తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ వరంగల్ వన్ డిపో ఆర్టీసీ బస్సు ను ఆదరించి టికెట్లు బుక్ చేసుకున్న భక్తులందరికీ డిపో మేనేజర్ ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. భవిష్యత్తులో కూడా భక్తులందరూ



పుణ్యక్షేత్రాలకు బస్సు కావలసి వస్తే బస్సు కు సరిపోను భక్తులందరూ ఒక గ్రూపుగా వచ్చి తనను కలిసినా లేక తన నెంబర్ 9959226047 కి కాల్ చేసిన ఎప్పుడైనా సరే బస్సులు వేయడానికి సిద్ధంగా ఉన్నామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఎం.ఎఫ్. శ్రీనివాసులు, అరుణాచలం బస్సు ప్రయాణికులు, మరియు ఆర్టీసీ సిబ్బంది పాల్గొన్నారు.

## భాధిత కుటుంబాన్ని పరామర్శించిన నాగుర్ల

నడికూడ, ప్రభాతవార్త :



పరకాల నియోజకవర్గంలోని నడికుడ మండలం నర్సక్కపల్లి గ్రామంలో అనారోగ్యంతో కోడెపాక రాజయ్య మృతి చెందగా బి ఆర్ ఎస్ రాష్ట్ర నాయకుడు, రాష్ట్ర రైతు రుణ విమోచన కమిషన్ మాజీ చైర్మన్ నాగుర్ల వెంకటేశ్వర్లు రాజయ్య మృత దేహాన్ని సందర్శించి పూల మాల వేసి నివాళులర్పించారు. ఆయనతో పాటు బి ఆర్ ఎస్ జిల్లా నాయకులు సంతోష్, సమ్మయ్య, రాజయ్య, భాస్కర్, స్వామి సూరయ్య, మొగిలి తదితరులు ఉన్నారు

## ముఖ్యమంత్రి గారు అసలైన ఉద్యమకారులను గుర్తించండి

డిసెంబర్ 13, ప్రభాతవార్త బాలసముద్రం

:తెలంగాణ గౌరవ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిగారు తెలంగాణ కవులు కళాకారులకు 300 గజాల ఇంటి స్థలం తొ పాటు కోటి రూపాయల నిజరానను ప్రకటించడం పట్ల తెలంగాణ ఉద్యమకారుల ఆకాంక్షల వేదిక హర్షం ప్రకటిస్తుంది. తెలంగాణ రాష్ట్రం కోసం 1969 లొ స్వరాష్ట్రం కోస ం ప్రాణాలు అర్పించిన సుమారు 369 మంది అమరులైనారు. అదేవిధంగ మలిదశ ఉద్యమంలో సుమారు 1262 మంది తెలంగాణ రాష్ట్రం కోసం విలువైన ప్రాణాలు అర్పించారు. తెలంగాణ ఉద్యమ నిర్మాణంలో ఎంతో మంది ఉద్యమకారులు అప్పటి ఉమ్మడి ప్రభుత్వం లో వున్న ఆంధ్ర పెట్టుబడి దారులు వారికి వంతపాడిన తెలంగాణ నాయకులు అప్పటి ప్రభుత్వం కలిసి ఎంత ఇబ్బందులకు గురి చేసిన ఎన్ని నిర్బంధాలు. చిత్ర హింసలకు గురి చేసిన స్వరాష్ట్రం కోసం ప్రాణాలను అర్పించిన అమరులకు క్రియాశీలంగ పనిచేసిన ఉద్యమకారుల జీవితాలు ఎంతో దుర్భరంగ వున్నాయని రెక్కాడితే గాని డొక్కాడని ఉద్యమకారులు ఎంతో మంది నేడు వారి జీవితాలు ఉన్నాయని గత ప్రభుత్వం ఉద్యమకారులను మర్చి పోయి కుటుంబ పాలననగా మార్చి తెలంగాణ వ్యతిరేకులను అందలం ఎక్కించి కుటుంబ పాలనకు ఎదురు లేదనుకున్న నియంతను ఉద్యమకారులతో పాటు సబ్బండవర్గాలు ఓటు ద్వారా బుద్ధిచెప్పి. కాంగ్రెస్ మ్యానిఫెస్టోలో ఉద్యమకారులను గుర్తించి 250గజాల ఇంటి ప్లాట్ తొ పాటు సంక్షేమం కల్పిస్తామని తెలంగాణ ఉద్యమ ఆకాంక్షలను గౌరవిస్తానని చెప్పిన కాంగ్రెస్ ప్రభుత్వాన్ని స్వాగతించామని కాంగ్రెస్ ప్రభుత్వం రేవంత్ ప్రభుత్వం పైన ఉద్యమకారులకు న్యాయం జరుగుతదనే నమ్మకం ఉన్నదని ఆశబావం ప్రకటిస్తున్నాం

## ప్రభుత్వ పాఠశాలలో పండ్ల పంపిణీ

హసన్ పర్తి, డిసెంబర్ 13, ప్రభాతవార్త

. ..66వ డివిజన్ తీలీలీ పార్టీ అధ్యక్షులు లయన్ పాపిశెట్టి శ్రీధర్ కవిత జ్యోతి గార్ల వివాహ మహోత్సవ సందర్భంగా ప్రభుత్వ పాఠశాలల్లోని పదవ తరగతి మరియు జూనియర్ కాలేజ్ విదిధ విద్యార్థులకు లయన్స్ క్లబ్ ఆఫ్ హసన్ పర్తి వారి ఆధ్వర్యంలో వందమంది విద్యార్థులకు పండ్లు పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ అధ్యక్షుడు ఇనుముల కృపాకర్, చెన్నూరి శ్రీనివాస్, బండారి శేఖర్, నల్ల కిరణ్, పాఠశాల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## బాల్యవివాహాలను నిరోధించాలి

హసన్‌పర్తి, డిసెంబర్ 13, ప్రభాతవార్త.



హసన్ పర్తి మండలంలోని సిద్దాపురం గ్రామ గ్రంథాలయము లో సైబర్ క్రైమ్, బాల్యవివాహాల మీద అవగాహన సదస్సు ఎఫ్ ఎం ఎం సాంఘిక సేవ సమితి మరియు షేర్ ఎన్జీవో సంయుక్త ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సమావేశానికి 40 మహిళా గ్రూపు సభ్యులు హరిచంద్ర నాయక్ తండ, సిద్దాపూరు మహిళా గ్రూపు సభ్యులకు మహిళా సాధికారత సాధించుటకు స్వయం ఉపాధి లో ముందంజ ఉండడానికి గాను ఆర్థిక అభివృద్ధి సాధించడానికి కొన్ని మెలకువలు నేర్పుతూ ప్రతి ఒక్కరు ఆర్థికంగా ఎదగాలని కుటుంబానికి చేయూత నిచ్చేటువంటి ఒకేషనల్ ట్రైనింగ్ తీసుకోవాలని టైలరింగ్ మగ్గం వర్క్ లాంటి వాటి మీద శిక్షణ తీసుకోవాలని సూచించారు. బాల్యవివాహాలు జరగకుండా ప్రతి మహిళ సభ్యురాలు కృషి చేయాలని అలాగే సైబర్ క్రైమ్ 1930 నంబర్ కలిగి ఉండాలని ఆపద వచ్చినప్పుడు ఈ నంబర్ ను సంప్రదించాలని మహిళల ఉద్దేశించి మండల కోఆర్డినేటర్ ఈసంపల్లి సుదర్శన్ కోరారు. ఈ సమావేశానికి విచ్చేసిన షేర్ ఎన్జీవో ఫీల్డ్ కోఆర్డినేటర్ జమున మాట్లాడుతూ 18 సంవత్సరాలు నిండని అమ్మాయికి 21 సంవత్సరాలు నిండని అబ్బాయికి వివాహము జరి పించినట్లయితే చట్టపరంగా వారి మీద కేసులు నమోదు అవుతాయని ప్రోత్సహించి నటువంటి పాస్టర్ల మీద ఇమాముల మీద అయ్యగార్ల మీద వీడియో గ్రాఫర్ల మీద ఫోటోగ్రాఫర్ల మీద అక్షింతలు వేసిన వారిపైన కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. అనురాధ, ( యాదగిరి, వివో పరమేశ్వరి, అనూష ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## అర్హులైన నిరుపేదలకు ఎకరం సాగు భూమి ఇవ్వాలి

శాయంపేట, డిసెంబర్ 13, ప్రభాతవార్త:

మండల కేంద్రంలో ధర్మ సమాజ్ పార్టీ ఆధ్వర్యంలో రిలే నిరాహార దీక్షలను పార్టీ మండల అధ్యక్షులు అమరేందర్ మహారాజ్ అధ్యక్షతన రిలే నిరాహార దీక్షలను భూ పరిరక్షణ సంఘం రాష్ట్ర అధ్యక్షులు మాదాసి అబ్రహం మద్దతు తెలిపారు. ధర్మ సమాజ్ పార్టీ హనుమకొండ జిల్లా అధ్యక్షులు దీక్షలో కూర్చున్న వారికి పూలమాలలు వేసి రిలే నిరాహార దీక్షలను ప్రారంభించారు.అనంతరం పార్టీ జిల్లా అధ్యక్షులు మంద రమేష్ మహారాజు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం రాజ్యాంగబద్ధమైన ఐదు డిమాండ్లను పరిశీలించి తక్షణమే అమలు చేయాలన్నారు. నిరుపేద ప్రజలందరికీ నాణ్యమైన ఉచిత విద్య వైద్యాన్ని అందించి ప్రతి గ్రామంలో అత్యాధునికమైన పాఠశాలలు, కళాశాలలు నిర్మించాలన్నారు. రాష్ట్రంలోని ప్రతి గ్రామంలో అత్యాధునిక హంగులతో ప్రభుత్వ ఆసుపత్రిని నిర్మించి ప్రజలకు అందుబాటులో ఉండే విధంగా చర్యలు చేపట్టాలన్నారు. ప్రజలందరికీ చేసుకోవడానికి వారి అర్హతను బట్టి ఉపాధిని అందించే విధంగా



చేతినిండా గౌరవప్రదమైన పనిని కల్పించాలని డిమాండ్ చేశారు. అర్హులైన వారందరికీ సాగునీటి సౌకర్యంతో ఒక ఎకరం వ్యవసాయ భూమిని ఇవ్వాలని, అర్హులైన వారందరికీ 200 గజాల స్థలంలో 4 గదుల ఇల్లుని నిర్మించి ఇవ్వాలని, రాజ్యాంగబద్ధమైన మౌలిక సదుపాయాలు కల్పించాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో రిలే నిరాహార దీక్షలతో మా పోరాటం ఆగదని పెద్ద ఎత్తున పోరాటం చేస్తామని హెచ్చరించారు. మాదాసి అబ్రహం ధర్మ సమాజ్ పార్టీ చేస్తున్న పోరాటానికి సంపూర్ణ మద్దతు తెలిపారు.ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి మైదం రవీందర్, జిల్లా ఉపాధ్యక్షుడు షేక్ సలీం పాషా, శాయంపేట మండల ప్రధాన కార్యదర్శి మధు, చిరంజీవి,రామ్ చరణ్, సదానందం పాల్గొన్నారు

## శ్రీ సాయి కిరాణం షాపులో గుట్కాల పట్టివేత.

శాయంపేట, డిసెంబర్ 13, ప్రభాతవార్త:

ప్రభుత్వ నిషేధిత గుట్కాలు అమ్మిన వారిపై కఠిన చర్యలు తప్పవని ఎస్సై ప్రమోద్ కుమార్ హెచ్చరించారు. మండల కేంద్రంలోని సాంఘిక సంక్షేమ బాలికల వసతి గృహం ఎదురుగా ఉన్న శ్రీ సాయి కిరాణం షాపులో గుట్కాలు అమ్ముతున్నారనే వక్క సమాచారం మేరకు తనిఖీలు నిర్వహించగా రూ. 20వేల విలువైన గుట్కా ప్యాకెట్లను స్వాధీనం చేసుకుని నిందితుడు బాసని వెంకటేశ్వర్లపై కేసు నమోదు చేసినట్లు ఎస్సై తెలిపారు.



## కేయూ మాదిగ ఎంప్లాయిస్ ఫెడరేషన్ నూతన కమిటీ

ఎడ్యుకేషన్ కేయూ, డిసెంబరు 13 ప్రభాతవార్త :

కేయూ మాదిగ ఎంప్లాయిస్ ఫెడరేషన్ నూతన కమిటీని ఎన్నుకున్నారు. నూతన కమిటీ అధ్యక్షుడుగా ప్రొఫెసర్ పోడేటి శ్రీనివా స్,ప్రధాన కార్యదర్శిగా డాక్టర్ సుజాత, లైబ్రరీ అసిస్టెంట్ ఉపాధ్యక్షులుగా జి.సుమన్, ఎం.ప్రవీణ్, ఎన్.ఐలయ్య, విజయలక్ష్మీకొట్టే, కార్యదర్శులుగా డి.సాయిప్రసాద్, ఎస్.మహర్షి, కే.ఏమీల్య, మహిళా కార్యదర్శిగా ఎస్. పద్మావతి, సహాయ కార్యదర్శులుగా ఎం.బాబు ు,దేవమ్మ, కోశాధికారిగా ఎస్.సు మన్, కార్యవర్గసభ్యులుగా డి.దేవదాసు, డి.సాగర్,ఎం.శ్రీనివాస్, బి.గట్టయ్య, డి.రణధీర్, ఎం.నవీన్, ఇ.నాగరాజు కుమార్, ఈ.శోభన్‌కుమార్, ముఖ్య సలహాదారుడుగా ప్రొఫెసర్ వి.రామచంద్రం ఎన్నికయ్యారు. కార్యక్రమంలో మందకుమార్ మాదిగ, డా.పుల్ల శ్రీనివాస్, బొడ్డు దయాకర్ మాదిగ, వేల్పుల సూరన్న, మున్నూరుకాపు బొచ్చుతిరుపతి మాదిగ తదితరులు పాల్గొన్నారు.

## బాల సంక్షేమం పై సర్వోదయ యువజన సంఘం సమావేశం

కమలాపూర్, ప్రభాత వార్త:

సర్వోదయ యువజన సంఘం ఆధ్వర్యంలో కమలాపూర్ మండలం అంబాల గ్రామంలోని జెడ్పీహెచ్ఎస్ పాఠశాలలో హెచ్ఎం రోజా రమణి అధ్యక్షతన బాలల పరిరక్షణ కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ప్రాంతంలోని బాలికలు, విద్యార్థుల రక్షణ, సంక్షేమంపై చర్చలు జరిగాయి. పిల్లలను దుర్వినియోగం, నిర్లక్ష్యం, దోపిడీ నుండి రక్షించాల్సిన అవసరం గురించి సహాయం అందించే మార్గాలను వివరించి చెప్పారు.

# 4 కేజీల నుండి 7 కేజీల వరకు కటింగ్ చేస్తున్న రైస్ మిల్లర్లు

### రైతుల ధాన్యం కోతలు విధించరాదు
### ధాన్యం కోతలతో నష్టపోతున్న రైతులు
### ములుగు జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్ పోరిక గోవింద నాయక్
### టిఆర్ఎస్ ములుగు మండల అధ్యక్షులు పాలెపు శ్రీనివాస్



ములుగు, డిసెంబర్ 13, ప్రభాతవార్త : ములుగు జిల్లాలో జగ్గన్నపేట గ్రామములో వ్యవసాయ గ్రామ రైతు కొనుగోలు కేంద్రాన్ని సందర్శించిన బిఆర్ఎస్ పార్టీ ములుగు మండల అధ్యక్షులు పాలెపూ శ్రీనివాస్ ఆధ్వర్యంలో వ్యవసాయ రైతు కొనుగోలు కేంద్రాలను సందర్శించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ములుగు జిల్లా మాజీ గ్రంథాలయ చైర్మన్ పోరిక గోవింద్ నాయక్ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ప్రభుత్వం. అధికారం రాకముందు రైతును రాజు చేస్తానని రైతు పండించిన ప్రతి గింజ తడిసిన ధాన్యం కూడా ఒక కిలో కట్టింగ్ లేకుండా తీసుకుంటాము క్వింటాకు ప్రతి రైతుకు తప్పకుండా 500 రూపాయలు బోనస్ ఇస్తాను అని మాట ఇచ్చి ఇప్పుడు రైతు కొనుగోలు కేంద్రాల వద్ద వరి ధాన్యాన్ని అమ్ముకోలేక చాలా ఇబ్బందులకు గురవుతున్నారు. వారు ఏదైతే క్వింటాకు 500 రూపాయలు బోనస్ ఇస్తామన్నారు మరియు కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం కిల కటింగ్ కూడా లేకుండా తీసుకుంటామని చెప్పారు రైతులను రేవంత్ రెడ్డి గారు రాజు చేస్తానని చెప్పి రైతులను ముప్పు తిప్పలు పెడుతున్న ప్రభుత్వం ఏకైక ప్రభుత్వం కాంగ్రెస్ రాష్ట్ర అరాచక ప్రభుత్వం బోనస్ కూడా కొంతమందికి ఇచ్చి మిగతా రైతులకు ఎన్ని క్వింటాలు అయితే అన్ని డబ్బులు మాత్రమే వస్తున్నాయి తప్ప బోనస్ డబ్బులు ఎవ్వరూ కూడా రావడం లేదు ఏ పని చేసినా ప్రభుత్వం చెప్పిన హామీలను మరచి ఏదో నామమాత్రంగా నలుగురికి బోనస్ లో వేసి మిగతా వారందరికీ తిప్పలు పెట్టే ప్రయత్నం చేస్తా ఉన్నారు. కాబట్టి మేము ఒకటే ప్రశ్నిస్తాము ఏదైతే 42 పేజీలలో ఆరు గ్యారెంటీలో అమలుపరిచారో తప్పకుండా హామీలు ప్రకటించకపోతే ఈ రైతులే ప్రభుత్వానికి తగిన బుద్ధి చెప్తారని ఒక్కొక రైతుకు క్వింటకు 4 నుండి 7కేజీలో కటింగ్ చేసి రైస్ మిల్లర్లు తీసుకుంటున్నారు ప్రభుత్వం చెప్పి ఇప్పుడు రైతులను ఇబ్బంది పెడుతున్న ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వం ఈ కార్యక్రమంలో సానికొమ్ము ఆది రెడ్డి మాజీ సర్పంచ్ జగ్గన్నపేట మరియు గడ్డమీద భాస్కర్, మండల ఉపాధ్యక్షులు కవంపల్లి బాబు మరియు తదితరులు పాల్గొన్నారు.

# సమగ్ర శిక్షా ఉద్యోగులను విద్యాశాఖలో విలీనం చేసి తక్షణమే రెగ్యులర్ చేయాలి

### రేగుల సహదేవ్సమగ్ర శిక్షా ఉద్యోగుల సంఘం రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు

**ములుగు, డిసెంబర్ 13, ప్రభాతవార్త :** ములుగు జిల్లా కేంద్రంలో నాలుగో



రోజు నిరవధిక సమ్మె కార్యక్రమంలో భాగంగా తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా 33 జిల్లాలో గతవారం నుండి జరుగుతున్న సమగ్ర శిక్షా ఉద్యోగుల నిరవధిక సమ్మె కార్యక్రమంలో భాగంగా రాష్ట్రవ్యాప్తంగా ఉన్న 19323 మంది ఉద్యోగస్తులను తక్షణమే రెగ్యులర్ చేయాలని, గత సంవత్సరం వరంగల్ లోని ఏకాశిల పార్క్ యందు సమగ్ర శిక్షా ఉద్యోగస్తులు సమ్మె చేస్తున్న దీక్ష శిబిరానికి మద్దతు తెలపడానికి వచ్చిన ఆనాటి టిపిసిసి అధ్యక్షులు అనుముల రేవంత్ రెడ్డి గారు నేటి ముఖ్యమంత్రివర్యులు తప్పకుండా కాంగ్రెస్ ప్రభుత్వం తెలంగాణ రాష్ట్రంలో వస్తే వంద రోజులలో మిమ్మల్ని సచివాలయానికి పిలిపించి టీ త్రాగే సమయంలో ఉద్యోగస్తులందరిని రెగ్యులర్ జీవో ఇచ్చి పంపిస్తామని తెలిపిన ముఖ్యమంత్రి గారు ఎందుకు మర్చిపోయారో రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు సహదేవ్ అన్నారు.పే స్కేల్ వచ్చేంతవరకు మన యొక్క లక్ష్యాన్ని చేరింతవరకు నిష్క్రమంచే లేదని ముక్తకంఠంతో తెలియజేస్తూ ఏ అధికారి భయభ్రాంతులకు గురిచేస్తే వెనకడుగు వేసేదేలేదని రాష్ట్ర నాయకత్వం మీ వెంబడి ఉంటుందని అలాంటి అధికారులు ఎవరైనా హెచ్చరిస్తే క్షమించే పరిస్థితి లేదని మేము మా కడుపులు మండుతుంటే నిరవధిక సమ్మెలు చేస్తే సమ్మె చేస్తున్న దిక్షాస్థలికి వచ్చి బెదిరిస్తున్న అధికారులు వారి ప్రతాపం చూపించడం ఎంతవరకు సమంజసము అర్థం కావడం లేదని తెలిపారు.రానున్న రోజుల్లో ఈ నిరవధిక సమ్మె తెలంగాణ ఉద్యమం వలే ఉప్పొంగే విధంగా సమగ్ర శిక్ష ఉద్యోగుల కార్యచరణ ప్రణాళిక ఉండాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో సమగ్ర శిక్ష రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు కె.రాజయ్య,ములుగు జిల్లా అధ్యక్షులు చల్లా భాస్కర్ రెడ్డి, ఏపీఓ హేమ పటేల్,మహేందర్ రెడ్డి,ప్రధాన కార్యదర్శి సోమిడి కరుణాకర్, కోశాధికారి కుమార్ పాడియా, ఉపాధ్యక్షులు ఎండి ఫిరోజ్, బి.విష్ణు, సహాయ కార్యదర్శిలు వసంతలక్ష్మి,విష్ణు,కార్యవర్గ సభ్యులు సుజాత,వెంకటేశ్వర్లు, వెంకటలక్ష్మి, లలిత,దేవి,రమేష్ సమన్వయ కర్తలు రాజశ్వరి, ప్రవీణ్,దేవేందర్,ప్రవీణ్, చిరంజీవి, భాగ్యలక్ష్మి, కేజీబీవీ టీచింగ్ నాన్ టీచింగ్ సిబ్బంది,కాంప్లెక్స్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పార్టీలో కయ్యం

### పార్టీలో గుప్పుమన్న వర్గ పోరు బహిస్కరణకు గురైన కిరణ్ కుమార్ వర్గం

**..ములుగు జిల్లా క్రైమ్ (వెంకటాపురం) ప్రభాతవార్త,** అంతః కలహాలకు తరుచూ చిరునామాగా మారే కాంగ్రెస్ పార్టీ తాజాగా మరో వివాదం తో తెరపైకి వచ్చింది. వెంకటాపురం మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షడు సయ్యద్ హుస్సేన్ అధ్యక్షతన శుక్రవారం అత్యవసర సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ బ్లాక్ అధ్యక్షులు చిడెం శివ పాత్రికేయుల సమావేశంలో మాట్లాడారు. గత కొద్దీ రోజులుగా మండల కాంగ్రెస్ పార్టీ అనుమతి లేకుండా కాంగ్రెస్ పార్టీ పేరు చెప్పుకుంటూ కొత్తగా పార్టీ లోకి వచ్చిన వ్యక్తులు కాంగ్రెస్ పార్టీని అబాసుపాలు చేస్తున్నారని వారి పైన మండిపడ్డారు . సంక్షేమ పథకాలు వచ్చేలా చేస్తామని ప్రజల్లోకి వెళ్తున్నట్లు తెలిపారు. ప్రజలను తమ మాయ మాటలతో ప్రలోబపెడుతన్నారని అయన విమర్శించారు . ఎన్నో ఏళ్లుగా కాంగ్రెస్ పార్టీ ని కాపు కాసి కాపాడినామని అన్నారు. ప్రజల్లో విశ్వసనీయత లేని కొంతమంది కొత్తగా పార్టీలో చేరి పార్టీ కార్యకర్తల్లో గందరగోళం సృష్టిస్తూ ఉన్నట్లు ఆరోపించారు. మండల కాంగ్రెస్ కమిటీ నాయకులు పార్టీలో ఉత్పన్నం అయిన గందరగోళ పరిస్థితిని భద్రాచలం నియోజకవర్గం శాసన సభ్యులు తెల్లం వెంకట్రావు దృష్టికి లిఖిత పూర్వకంగా చేరవేసినట్లు తెలిపారు. భద్రాచలం శాసన సభ్యులు తెల్లం వెంకట్రావు స్థానిక పరిస్థితులను పరిశీలించారు. పార్టీ కార్యకర్తలు, అభిమానులు గందరగోళం చెందకుండా క్రమశిక్షణ చర్యలు చేపట్టాలని ములుగు జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు పైడాకుల అశోక్ కి లిఖిత పూర్వకంగా సమాచారం అందజేశారు. కాంగ్రెస్ పార్టీ నాయకులమని చెప్పు కుంటూ చెలామణి అవుతున్న ఎస్ఆర్ఆర్ కిరణ్ కుమార్ వర్మ, చిట్టిమల్ల దేవా, మండల ఎస్సి సెల్ అధ్యక్షులు రావుల నాని, యాసం రమేష్ లను కాంగ్రెస్ పార్టీ నుండి బహిష్కరిస్తూ శుక్రవారం పత్రికా ప్రకటన విడుదల చేశారు . బహిస్కరణకు గురైన వ్యక్తులకు నేటి నుండి కాంగ్రెస్ పార్టీతో ఎటువంటి సంబంధం లేదన్నారు. మండల కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు ఆందోళన చెంద వద్దన్నారు.ఈ విషయాన్ని మండల కాంగ్రెస్ పార్టీ పాత్రికేయుల సమావేశంలో ప్రజలకు విజ్ఞప్తి చేసింది. ఈ కార్యక్రమంలో పిఎసిఎస్ అధ్యక్షులు చిడెం మోహన్ రావు, పార్టీ నాయకులు మన్యం సునీల్, బాలసాని వేణు,యువ కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# గోపిక ఆరోగ్య పరిస్థితిని తెలుసుకున్న ములుగు డిఎం అండ్ హెచ్ ఓ



**ములుగు, డిసెంబర్ 13, ప్రభాతవార్త :** ములుగు జిల్లా కలెక్టర్ ఆదేశానుసారం, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్. గోపాలరావు ఈరోజు వరంగల్ లోని ఎం.జీ.ఎం ఆసుపత్రిని సందర్శించి, రామన్నగూడెం జడ్పీ ఉన్నత పాఠశాలలో పదవ తరగతి చదువుతూ, సీఎం కప్ క్రీడల్లో అస్వస్థతకు గురి అయిన గగ్గూరి గోపిక విద్యార్థిని యొక్క ఆరోగ్య స్థితిని అడిగి తెలుసుకున్నారు. మరియు సకాలంలో మెరుగైన చికిత్స ను అందించాలని యం.జి. మ్ హాస్పిటల్ సూపరింటెంట్ను ,డాక్టర్లను మరియు వైద్య సిబ్బందిని కోరారు.

# ములుగు వార్త

## అన్నం పెల్లి నుండి దేవగిరిపట్నం వరకు తారు రోడ్డును వెంటనే నిర్మించాలి

### సిపిఐ పార్టీ జిల్లా కార్యవర్గ సభ్యుడు ఎండి అంజాద్ పాషా డిమాండ్



**ములుగు, డిసెంబర్ 13, ప్రభాతవార్త :** ములుగు మండలంలోని అన్నం పెల్లి నుండి దేవగిరిపట్నం వరకు కంకర రోడ్డు నిర్మించి సంవత్సరం దాటుతున్న డాంబర్ రోడ్డు నిర్మించకుండా ప్రజలను ఇబ్బందులకు గురి చేస్తున్నారని సిపిఐ ములుగు జిల్లా కార్యవర్గ సభ్యుడు అంజద్ పాషా అన్నారు. ఈ రోడ్డుపైన ప్రజలు సుమారు 20 గ్రామాల ప్రజలు నిత్యం రాకపోకలు జరుగుతాయని అన్నారు. ఇప్పటికే ముగ్గురు వ్యక్తులకు ప్రమాదాలు జరిగించడం జరిగింది ఒకరికి చేయి విరగడం జరిగిందన్నారు. ఇద్దరికీ కాళ్లు ఇరగడం జరిగిందన్నారు. కంకర రోడ్డుపైన దుమ్ము లేవడం వలన ఇటు పంట చేనులకు నష్టం జరుగుతుందన్నారు. ఇప్పటికైనా ములుగు జిల్లా అధికారులు మేలుకొని తారు రోడ్డును వెంటనే నిర్మించాలని రాష్ట్ర ప్రభుత్వం ను భారత కమ్యూనిస్టు పార్టీ ములుగు జిల్లా కార్యవర్గ సభ్యుడు ఎండి అంజాద్ పాషా డిమాండ్ చేయడం జరిగింది. రోడ్డుపైన నిరసన కార్యక్రమంలో ప్రజాసంఘాల నాయకులు ఎండి మదర్ సుబ్బారెడ్డి స్వామి లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## పాము కాటుతో యువ రైతు మృతి

*ములుగు జిల్లా క్రైమ్ (వెంకటాపురం), ప్రభాత వార్త,*



ములుగు జిల్లా వెంకటాపురం మండల కేంద్రంలోని తానిపర్తి గ్రామానికి చెందిన దుర్గం సోమేశ్వం రావు (36) పాము కాటుకు గురై మృతి చెందారు. ఈ ఘటన శుక్రవారం జరిగింది. స్థానికుల వివరాలు ప్రకారం దుర్గం సోమేశ్వరరావు తన మిర్చి తోటలో కలుపు తీస్తుండగా పాము కాటుకు గురైనట్లు తెలుస్తోంది . ఇది పక్క చేను వారు గమనించి అంబులెన్స్ వారికి సమాచారం అందించారు.108 సహాయం తో స్థానిక ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. అక్కడ పరిస్థితి విష మించడంతో ములుగు ఏరియా ఆసుపత్రి తరలిస్తుండగా మార్గ మధ్యలోనే మృతి చెందాడు.దుర్గం సోమేశ్వర్రావు తండ్రి రాంబాబు పిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై కొప్పుల తిరుపతి రావు తెలిపారు.

## అరుణోదయ 50 వసంతాల స భకరపత్రాన్ని ఆవిష్కరించిన బుల్లెట్ ఎంకన్న, ముంజల బిక్షపతి

**ములుగు, డిసెంబర్ 13, ప్రభాతవార్త :** హైదరాబాదులో నిర్వహించే బహిరంగ సభ కరపత్రాన్ని అరుణోదయ కళాకారులు బుల్లెట్ వెంకన్న పాల్ అధ్యక్షతన ములుగు జిల్లా కేంద్రంలో కరపత్రాన్ని ఆవిష్కరించడం జరిగినది ఈ కరపత్ర ఆవిష్కరణ కార్యక్రమంలో పూర్వ పి డి ఎస్ యు ప్రగతిశీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం ములుగు జిల్లా అధ్యులు ముంజల బిక్షపతి గౌడ్ ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ మహోత్తర తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటానికి సాక్షి భూతంగా నిలిచిన హైదరాబాదులోనే అరుణోదయ సాంస్కృతిక సంస్థ పురుడు పోసుకొని 50 వసంతాలు పూర్తి అవుతున్నాయి అరుణోదయ కళాకారులు తెలంగాణ ఉద్యమంలో కూడా ప్రముఖ పాత్ర పోషించినారని ముంజల బిక్షపతి గౌడ్ అన్నారు 14 మరియు 15వ తేదీల్లో హైదరాబాదులో జరిగే అరుణోదయ సంస్కృతిక సమాఖ్య 50 వసంతాల సభలను జయప్రదం చేయాలని ముంజల బిక్షపతి గౌడ్ పిలుపునిచ్చారు ఈ కరపత్ర ఆవిష్కరణ కార్యక్రమంలో పాల్గొన్న ప్రజా సంఘాల నాయకులు న్యూ డెమోక్రసీ పార్టీ కార్యదర్శి నున్న అప్పారావు కవిత సిపియూఎస్ఐ రాష్ట్ర కార్యదర్శి దైద వెంకన్న భీమన్న కొండన్న అరుణ తదితరులు కరపత్ర ఆవిష్కరణ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# మేడారం అభివృద్ధికి ప్రభుత్వం మాస్టర్ ప్లాన్

**భక్తులకు శాశ్వత సౌకర్యాల కోసం ఓ ప్రణాళిక**

**భక్తులు ప్రశాంతంగా దేవతలను దర్శించుకునే విధంగా గద్దెలు విస్తరణ**

**శాశ్వత ప్రాతిపధికన గద్దెల వెనుక ఉన్న కాటేజీల నిర్మాణ పనులు**

**మినీ జాతర నుండి ప్రారంభం కానున్న పనులు**

**జాతర పనులపై ప్రత్యేక దృష్టి పెట్టిన మంత్రి సీతక్క**





**తాడ్వాయి,డిసెంబర్ 13, ప్రభాతవార్త:** మేడారంపై ప్రభుత్వం దృష్టి పెట్టినట్లు తెలుస్తుంది. ఇందులో భాగంగానే మినీ జాతరకు ముందుగానే నిధులను మంజూరు చేసింది. ఇదిలా ఉండగా, శాశ్వత పనులను జారతకు ముందు గానే చేపట్టేందుకు ఓ మాస్టర్ ప్లాన్‌ను రూపొందించినట్లు సమాచారం. శాశ్వత పనులు ఇప్పటి నుండి చేపడితేనే నాణ్యతగా చేస్తారు. చాలా కాలం పాటు ఉంటాయి. ఈ క్రమంలో శివరామ్ సాగర్ చెరువు సమీపంలో విఐపిలు విడిది చేసి వంటా, వార్పు సౌకర్యంగా ఉంటుంది. సౌకర్యాలు లేక లక్షలాది మంది విఐపిలు ఇబ్బందులు పడుతున్నారు. విఐపీలు వెళ్లేందుకు శాశ్వతంగా రోడ్డును మంజూరు చేశారు. జాతర పనులు శాశ్వతంగా చేసేందుకు ఓ ప్రణాళికను ముందగానే రూపొందించినట్లు తెలిసింది. ఇదిలా ఉండగా, ఇప్పుడున్న గద్దెల ప్రాంతం ఇరుకుగా ఉంది. భక్తులు లక్షల సంఖ్యలో వస్తే బయట తడికెల కింద నిలబడి ఉంటున్నారు. దర్శనం చేసుకున్న భక్తులు బయటకు వెళ్లి పోగానే బయట ఉన్న భక్తులను లోపలికి అనుమతిస్తున్నారు. ఇలాంటి ఇబ్బందులు తలెత్తకుండా గద్దెల ప్రాంతాన్ని విస్తరణ చేయాలని ప్రభుత్వం నిశ్చయించింది. పనులు చేపట్టేందుకు ఎండోమెంట్ కమిషనర్‌కు ఆదేశాలు జారీ చేశారు. అదే విధంగా గద్దెల వెనుకగల కాటేజీలను అద్భుతంగా మరమ్మతులు చేపట్టేందుకు చర్యలు చేపడుతున్నారు. చాలా కాలం క్రిందట నిర్మించినందువల్ల శిథిలావస్థకు చేరుకొని అపరిశుభ్రంగా మారాయి. ఈ మినీ జాతర నుండి పనులు చేపట్టనున్నట్లు అధికారులు తెలిపారు. అదే విధంగా జాతర పనులపై మంత్రి సీతక్క ప్రత్యేక దృష్టి పెట్టినట్లు తెలుస్తుంది. మాస్టర్ ప్లాన్ ద్వారా మేడారం అభివృద్ధికి చేయూతనిస్తున్నారు.

# ఇంధన వనరుల పొదుపు భవితకు మదుపు

**జాతీయ మిర్చి టాస్క్ ఫోర్స్ మెంబర్ నాసిరెడ్డి సాంబశివరెడ్డి**



**మంగపేట డిసెంబర్13, ప్రభాతవార్త** విద్యార్థులకు ఇంధన వనరులపై అవగాహన అవసరం అన్నాను మంగపేట తహశీల్దార్ తోట రవీందర్. మంగపేట మండలంలో ఘనంగా ఇంధన పొదుపు పరిరక్షణ దినోత్సవ వేడుకలు నిర్వహించారు. ఇంధన వనరుల పొదుపు భావితరాలకు మధుపు అని జాతీయ మిర్చి టాస్క్ ఫోర్స్ మెంబర్ నాసిరెడ్డి సాంబశివరెడ్డి అన్నారు శుక్రవారం ఆయన మంగపేట మండల కేంద్రంలో ప్రభుత్వ జూనియర్ కళాశాలలో కళాశాల ప్రిన్సిపల్ నాయిని వీరేందర్ అధ్యక్షతన వికాస్ అగ్రి ఫౌండేషన్ ఆధ్వర్యంలో జరిగిన జాతీయ ఇంధన పరిరక్షణ దినోత్సవం కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరయ్యారు ఈ సందర్భంగా సాంబశివరెడ్డి మాట్లాడుతూ ఇంధన వనరులను ఆదా చేసి భావితరాలకు బహుమానంగా ఇవ్వాలని అన్నారు విద్యార్థులు ఇంధన పొదుపుపై అవగాహన విజ్ఞానాన్ని పెంపొందించు కోవాలన్నారు సాంప్రదాయేతర తరగని ఇంధన వనరుల పరిరక్షణ మరియు పొదుపుకై ప్రతి పౌరుడు పాటుపడాలన్నారు బయోగ్యాస్ ఉత్పత్తి సౌర మరియు వాయు విద్యుత్ వినియోగం విద్యుత్ వాహనాల వినియోగం వల్ల వాయు కాలుష్యాన్ని ఘననీయంగా తగ్గించి ఇంధన వనరులను పొదుపు చేయవచ్చునని అన్నారు ఈ కార్యక్రమానికి విశిష్ట అతిథిగా హాజరైన మంగపేట తహసిల్దార్ తోట రవీందర్ మాట్లాడుతూ విద్యార్థులు విద్యాదశ నుండే ఇంధన వనరుల పరిరక్షణ మరియు పొదుపుపై అవగాహన కలిగి ఉండాలన్నారు తరగని ఇంధన వనరులు దేశ ప్రజల సొంతమని వాటిని పొదుపు చేయడం ప్రతి పౌరుడి బాధ్యత అని తహసిల్దార్ అన్నారు అనంతరం వ్యాసరచన పోటీల్లో గెలుపొందిన విద్యార్థిని విద్యార్థులకు అతిథుల చేతుల మీదుగా బహుమతులను ప్రధానం చేశారు అనంతరం విద్యార్థులు ఇంధన పొదుపు పరిరక్షణ ప్రతిజ్ఞ చేశారు ఈ కార్యక్రమంలో మంగపేట సబ్ ఇన్స్పెక్టర్ రెండు సురేష్ కుమార్ విద్యుత్ శాఖ అసిస్టెంట్ ఇంజనీర్ శర్మ కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ చెట్టుపెల్లి వెంకటేశ్వర్లు కళాశాల అధ్యాపకులు సంతోష్ కుమార్ రవీంద్ర నాయక్ శ్రీమతి రేణుకా దేవి అనిల్ కుమార్ లక్ష్మణ చిరంజీవి కుమారి వందన వైష్ణవి శ్రీకాంత్ విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు

# రెవెన్యూ, పోడు భూములలో సాగులో ఉన్న ప్రతి రైతుకు పట్టా ఇవ్వాలి

**మరమ్మతులు నోచుకోని లక్నవరం చెరువు కాలువలు**

**లక్నవరం చెరువులోకి గోదావరి జలాలు మళ్లించాలి**

**లక్నవరం కాలువల మరమ్మతులు చేపట్టాలి.**

**తెలంగాణ రైతు సంఘం రాష్ట్ర కమిటీ సభ్యులు తుమ్మల వెంకటరెడ్డి**

**గోవిందరావుపేట ప్రభాతవార్త** మండల వ్యాప్తంగా రెవిన్యూ పోడు భూములు సాగులో ఉన్న ప్రతి రైతుకు పట్టాలు ఇవ్వాలని,తెలంగాణ రైతు సంఘం రాష్ట్ర కమిటీ సభ్యులు తుమ్మల వెంకట్ రెడ్డి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శుక్రవారం మండల పరిధిలోని పసర రైతు సంఘం కార్యాలయంలో, తెలంగాణ రైతు సంఘం మండల కమిటీ సమావేశం సామ చంద్రారెడ్డి ఆధ్వర్యంలో కన్నోజు సదానందం అధ్యక్షతన నిర్వహించటం జరిగింది .ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా తుమ్మల వెంకటరెడ్డి హాజరై మాట్లాడుతూ,కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల ముందు సాగులో ఉన్న ప్రతి రైతుకు పట్టా ఇస్తానని హామీ ఇచ్చిందని ఆయన తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చి సంవత్సరం గడుస్తున్న నేటి వరకు ఆ ఊసే లేదని ఆరోపించారు. మండలంలో వేలాది మంది రైతులు పట్టాదారు పాస్ పుస్తకాలు లేక, వ్యవసాయానికి ప్రైవేటు వడ్డీ వ్యాపారస్తులపై ఆధారపడవలసి వస్తుందని, ఆయన ఆందోళన వ్యక్తం చేశారు .రైతాంగం తీవ్ర ఇబ్బందుల్లో ఉన్నారని, ఇప్పటికైనా ప్రభుత్వం కళ్ళు తెరిచి ప్రతి రైతుకు పట్టాదారు పాస్ బుక్ ఇవ్వాలని, లేనట్లయితే తెలంగాణ రైతు సంఘం ఆధ్వర్యంలో ఆందోళన చేస్తామని ఆయన హెచ్చరించారు. అదేవిధంగా గోదావరి ములుగు నియోజకవర్గం నుండి ప్రవహిస్తున్న ములుగు నియోజకవర్గంలోని ప్రజలకు గోదావరి నది జనాలు అందడం లేదని ఆయన అన్నారు. లక్నవరం చెరువులోకి గోదావరి నది జనాలు మళ్ళించాలని మండలంలో ఉన్న రైతాంగానికి రెండు పంటలు గ్యారెంటీ ఇవ్వాలని డిమాండ్ చేశారు. లక్నవరం కాలువల మరమ్మత్తు నేటికీ నోచుకోలేదని ఏనాడో కాకతీయులు నిర్మించిన కాలువలు పూ డిపోయి రైతులకు సాగు నీరు అందక పంట పొలాలు ఎండిపోతున్నాయని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. వెంటనే ప్రభుత్వం లక్నవరం కాలువల మరమ్మతులు లైనింగులు చేపట్టాలని డిమాండ్ చేశారు .భవిష్యత్తులో రైతాంగ సమస్యల పరిష్కారం కోసం తెలంగాణ రైతు సంఘం గోవిందరావుపేట మండల కమిటీ ఆధ్వర్యంలో ఉద్యమాలు చేపట్టాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో రైతు సంఘం మండల కమిటీ నాయకులు మారబోయిన సారయ్య, ఖ్యాతం సూర్యనారాయణ, యానాల ధర్మారెడ్డి ,కన్నోజు సదానందం ,సప్పిడి ఆదిరెడ్డి ,సామ శ్రీనివాసరెడ్డి , గుండు రామస్వామి ,మోడం కృష్ణ, గుండు లెనిన్, కాప కోటేశ్వరరావు తీగల ఆగిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.






## మున్సిపాలిటీ వ్యవసాయ మార్కెట్ ఏర్పాటు కోసం పార్టీలకు అతీతంగా మద్దత్తు ఇవ్వండి

**జాడి.రామరాజు నేత.**



**ఏటూరునాగారం రూరల్, డిసెంబర్ 13(ప్రభాత వార్త).** మండల కేంద్రం లో బీజేపీ దళిత మోర్చా రాష్ట్రఅధికార ప్రతినిధి డా జాడి రామరాజు నేత మాట్లాడుతూ, 2011 జనాభా లెక్కల ప్రకారం 20148మంది జనాభా కలిగిన ఏటూరునాగారం ఎందుకు మున్సిపాలిటీ కాకా పోవడానికి మన ప్రాంత కాంగ్రెస్ తెరాస నాయకులతో పాటు మైదానప్రాంత నాయకులే ప్రధాన కారణం అన్నారు. ఆదివాసీ దళిత బహుజన వర్గాల రైతులు అధికంగా మిర్చి, వరి ఇతర ధాన్యాలు పంటలు పండించే రైతులకు వ్యవసాయ మార్కెట్ అందుబాటులో ఉండక పోవడానికి కాంగ్రెస్ తెరాస నాయకులే కారణం అన్నారు. అదేవిదంగా ఇప్పటికైనా పంచాయతీ రాజ్ గ్రామీణ అభివృద్ధి మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి ఆదివాసీ దళిత బహుజన వర్గాల రైతుల అభివృద్ధి కోసం వ్యవసాయ మార్కెట్ ఏర్పాటు చేయ్యాలని అన్నారు. అదేవిదంగా మైదాన ప్రాంత నాయకులు 1952 హన్మంతరావు నుండి నేటి పంచాయతీ రాజ్ గ్రామీణ అభివృద్ధి మహిళా, శిశుసంక్షేమ శాఖ నీటి పారుదల శాఖమంత్రి మైదాన ప్రాంతనాయకులు పాలకులు కావడంవలనే ఆదివాసీ దళిత బహుజన మైనార్టీ వర్గాలు నివాచించే ప్రాంతాలు కానీ ప్రజలు కానీ అభివృద్ధి కాలేదని అన్నారు. ఇప్పటికైనా మైదానప్రాంత నాయకులు మాటలు నమ్మి మోసపోకుండా మన ప్రాంత అభివృద్ధి కోసం మున్సిపాలిటీ వ్యసాయ మార్కెట్ కోసం చేసే పోరాటానికి పార్టీలకు అతీతంగా మద్దత్తు ఇవ్వాలని అన్నారు.

## మంత్రి చొరవతో శ్రీరాంపతి కాల్వ మరమ్మతులు



**గోవిందరావుపేట ప్రభాతవార్త** మండలంలోని శుక్రవారం లక్నవరం సరస్సు క్రింద శ్రీరాంపతి కాలువకు పూడిక కోసం 3 లక్షల రూపాయల నిధులు మంజూరు చేయించిన తెలంగాణ రాష్ట్ర పంచాయితీరాజ్, గ్రామీణాభివృద్ధి గ్రామీణ నీటి సరఫరా, మహిళా మరియు శిశు సంక్షేమ శాఖా మంత్రి దనసరి సీతక్కకి, కలెక్టర్ నిధి నుండి వెంటనే మంజూరు చేసిన ములుగు జిల్లా కలెక్టర్ టి.ఎస్.దివాకర్ కి అలాగే జిల్లా అధ్యక్షులు పైడాకుల అశోక్ కి శ్రీ రాంపతి కాలువ క్రింద పంట సాగు చేసుకునే రైతులందరూ ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేస్తూ శ్రీరాంపతి కాలువ పూడిక పనులు ప్రారంభించారు. ఈ సందర్భముగా రైతులు మాట్లాడుతూ,మంత్రి సీతక్క ప్రత్యేకంగా కలిసి, మా పంట పొలాలకు సాగు నీరు అందించే శ్రీరాంపతి కాలువ యొక్క పరిస్థితి గురించి వివరించామని, కాల్వ కింద సుమారుగా పదకొండు వందల నుండి పదిహేను వందల ఎకరాలు సాగు చేసుకుంటాం అని, అలాంటిది శ్రీరాంపతి కాలువ కొన్ని సంవత్సరాల నుండి సరిగ్గా పూడిక తీయక అస్తవ్యస్తంగా తయారైందని, మా యందు దయతలచి కాలువ పూడిక కోసం ప్రత్యేక నిధులు మంజూరు చేయించాలని కోరగా, వెంటనే సీతక్క జిల్లా అధ్యక్షుడు అశోక్ స్పందించి,ములుగు జిల్లా కలెక్టర్ టి.ఎస్. దివాకర్ తో చరవాణిలో మాట్లాడి వెంటనే రైతులకు పూడిక కోసం ప్రత్యేక నిధులు మంజూరు చేయమని కోరగా తక్షణమే కలెక్టర్ తన ప్రత్యేక నిధి నుండి 3 లక్షల రూపాయల మంజూరు చేశారని, నేడు పూడిక తీయడం కోసం పనులు ప్రారంభించాం అని అన్నారు. రైతుల బాధల్ని వెంటనే అర్థం చేసుకొని, నిధుల మంజూరు కోసం కృషి చేసిన సీతక్కకి, మంజూరు చేసిన కలెక్టర్ దివాకర్ కి శ్రీరాంపతి కాలువ రైతులు ప్రత్యేక కృతజ్ఞతలుతెలుపుతున్నామని అన్నారు.ఈ కార్యక్రమంలో కోటగడ్డ, గాంధీనగర్, మొద్దులగూడెం, ఎల్బినగర్, బాలాజీనగర్, సండ్రగూడెం, పాపయ్యపల్లి గ్రామాల రైతులు అందరూ పాల్గొన్నారు.

# ఆశ్రమ విద్యార్థుల పైన ఆ ఐటీడీఏ అధికారుల నీలి నీడలు...?

**అర్ధాకలితో అలమటిస్తున్న ఆశ్రమ పాఠశాల విద్యార్థులు..?**

**పౌష్టికహారం మాట దేవుడెరుగును..**

**బాలికల్లో పెరుగుతున్న రక్త హీనత..**

**లోపిస్తున్న మానసిక, శారీక ఎదుగుదల..పస్తులున్నా పట్టించుకునే అధికారి కరువు..**

**ఈ రెండు మండలాలకు టెండర్ ఉండదా..?**

**టెండర్ అడ్డుకునే ఆ కూరగాయల వ్యాపారి ఎవరు..?**

**ప్రభుత్వం ఇచ్చిన ధరలకు పొంతన లేని మార్కెట్ ధరలు..**

ములుగు జిల్లా క్రైమ్ ప్రభాత వార్త,

రాష్ట్రంలో ఇటీవల సర్కార్ స్కూళ్లు, హాస్టళ్లలో నాణ్యతలేని భోజనం తిని విద్యార్థులు అనారోగ్యం బారిన పడడం ఆందోళనకు గురిచేస్తోంది. నిత్యం ఏదో ఒక పాఠశాలలో, హాస్టల్ లో ఇలాంటి ఘటనలు జరగడంతో విద్యార్థుల తల్లిదండ్రులు ఆవేదన చెందుతున్నారు. దేశం అంటే మట్టి కాదోయ్.. దేశం అంటే మనుషులోయ్.. తిండి కలిగితే కండ కలదోయ్.. కండ కలిగిన వాడే మనసులోయ్ అని గురజాడ అప్పారావు అన్నారు .. నేడు ఆశ్రమ పాఠశాలల పరిస్థితి చూస్తే సరిగ్గా గురజాడ మాటలు గుర్తుకు రాక తప్పదు..పౌష్టిక ఆహారం లోపంతో శారీరక, మానసిక ఎదుగుదల లోపిస్తున్న గిరి బిడ్డలకు ప్రభుత్వం ఆశ్రమ పాఠశాలలు స్థాపించి విద్య తో పాటు సమతుల్య ఆహారం అందించడం జరుగుతోంది. కానీ ఐటీడీఏ విద్యా శాఖ ప్రధాన అధికారి లోపభూయిష్ట విధానాలు గిరి బిడ్డలకు శాపంగా మారినాయా..అనే అనుమానాలు ప్రజల్లో సర్వత్రా వ్యక్తం అవుతున్నాయి..ఆశ్రమ విద్యార్థుల పైన విద్యాశాఖా అధికారి నీలి నీడలు..?గిరిజన సమగ్ర సమీకృత అభివృద్ధి సంస్థలో ఉన్న అంగాలలో అతి ప్రధాన అంగం విద్యా శాఖా.దీని పరిధిలో గిరిజన ప్రాథమిక పాఠశాలలు, ఆశ్రమ పాఠశాలలు పని చేస్తున్నాయి.దీనికి ప్రత్యేక అధికారులను కూడా నియమించడం జరిగింది. ఆశ్రమ పాఠశాలల్లో చదువుతున్న గిరిజన బాల బాలికలకు ప్రతి రోజు నిర్దేశిత ఆహార మెనూ ప్రకారం గా ఆహారం పెట్టాలి. కానీ విద్యా శాఖా అధికారి వెంకటాపురం వాజేడు మండలాలకు టెండర్ ప్రక్రియ నిర్వహించక పోవడంతో విద్యా సంవత్సరం ముగింపు దశకు వచ్చినా టెండర్ నిర్వహించ పోవడానికి అసలు కారణాలు ఏంటని ఆదివాసీ సంఘాలు ఆరా తీస్తున్నాయి.అర్ధాకలితో అలమటిస్తున్న ఆశ్రమ పాఠశాల విద్యార్థులు..?గిరిజన ఆశ్రమ పాఠశాలలకు




సంబందించిన బియ్యం, పప్పు, ఉప్పు తో పాటు మరికొన్ని ఆహార పదార్థాల సరఫరా జీసీసీ ద్వారా జరుగుతుంది.గుడ్లు, కూరగాయలతో పాటు మరికొన్ని నిత్యవసర సరుకులు సరఫరా చేయడానికి విద్యా శాఖా ప్రధాన అధికారి టెండర్ ప్రక్రియ సకాలంలో నిర్వహించాలి. కానీ వెంకటాపురం, వాజేడు మండలాలకు టెండర్ పిలవకపోడం వల్ల వార్డెన్ ల వద్ద డబ్బులు లేక, అప్పటికే చేసిన అప్పులు కట్టకలేక,అన్ని రకాల కూరగాయలు పెట్టడం లేదనే విమర్శ ఉన్నది. వారానికి నాలుగు సార్లు గుడ్లు కూడా ఇవ్వలేక పోతున్నట్లు తెలుస్తోంది . పై అధికారికి తమ సమస్య చెప్తే పట్టించు కోక పోగా, శిక్షలు, చర్యలు అని బెదిరింపులు చేస్తున్నట్లు వార్డెన్లు బాహాటంగానే చర్చించు కోవడం విశేషం... టెండర్ ప్రక్రియ లేక పోవడం వల్ల రెండు మండలాలలో ఆశ్రమ పాఠశాలలో చదువుతున్న సుమారు వెయ్యిమంది గిరిజన విద్యార్థులకు పూర్తి స్థాయిలో మెనూ అందడం లేదు. దీనితో గిరిజన విద్యార్థులు అర్ధాకలితో అలమటిస్తున్నారని ఆదివాసీ సంఘాలు అధికారి పైన మండిపడుతున్నాయి.విద్యార్థుల ఆకలి కేకలు ప్రాజెక్ట్ అధికారికి వినపడం లేదా అనే ప్రశ్నలు కూడా తలెత్తుతున్నాయి. ప్రాజెక్ట్ అధికారిణి ని సైతం ఆ విద్యా శాఖా అధికారి తనకున్న ప్రతిభతో మాయ మాటల మత్తులో ఉంచు తున్నట్టు ప్రజల నుండి ఆరోపణలు వినిపిస్తున్నాయి.. బాలికల్లో పెరుగుతున్న రక్త హీనత..దేశంలో అత్యధికంగా పౌష్టిక ఆహార లోపంతో వివిధ రకాల వ్యాధులకు గురి అయి చనిపోయేది ఆదివాసీలు మాత్రమే. నేటికీ ఆ సంఖ్య గణనీయం గా పెరుగుతూ ఉండడం గమనార్హం. ముఖ్యంగా బాలికల్లో సరైన ఆహారం ఇవ్వక పోవడంతో రక్త హీనత క్రమంగా పెరుగుతోంది.దీని కారణంగా బాలికలు నిత్యం అనారోగ్యానికి గురవతున్నారు. విద్య పైన శ్రద్ద పెట్టలేక పోతున్నారు.దీని ప్రభావం తో బాలికల్లో విద్య పైన ఆసక్తి లేకపోవడం, మానసిక, శారీరక శక్తి క్షీనించడం జరుగుతుందన్నదని విద్యావంతులు, మేధావులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. రక్త హీనత నుండి గిరిజన బాలికలను బయట బడేలా చేయాలి. అందుకు సరైన సమతుల్య ఆహారం అందివ్వాలి. లేకుంటే భావితరం బాలికల బ్రతుకులు శూన్యం అవ్వక తప్పదు..రెండు మండలాలకు టెండర్ ఉండదా..? జిల్లాల విభజన కారణంగా వెంకటాపురం, వాజేడు ఏజెన్సీ మండలాలు ఏటూరునాగారం ఐటీడీఏ లో నామమాత్రంగా కలపడం జరిగింది. సుదూర ప్రాంతంలో ఉన్న భద్రాచలం ఐటీడీ ఏ పరిధిలో ఉన్నప్పుడు ఎటువంటి పర్యవేక్షణ లోపాలు ఉండేవి కావని రెండు మండలాల ప్రజలు మాట్లాడుకుంటున్నారు. కూతవేటు దూరంలో ఏటూరునాగారం ఐటీడీఏ ఉన్నప్పటికీ అధికారులు రెండు మండలాల విద్యార్థుల సమస్యలను పెడ చెవినపెడుతూ పట్టించు కోవడం లేదని ప్రజలు ఆందోళన చెందుతున్నారు. అందుకే మిగతా మండలాలకు టెండర్ ప్రక్రియ నిర్వహించి ఈ రెండు మండలాలను విస్మరించి టెండర్ నిర్వహించ లేదని రెండు మండలాల గిరిజనులు ఆవేదన చెందుతున్నారు. దీనితో రెండు మండలాల ఆదివాసీల పరిస్థితి రెంటికి చెడిన రేవడిలా తయారైంది.రెండు మండలాలకు టెండర్ ప్రక్రియ ఐటీడీఏ అధికారుల నిర్వహించక పోవడం పైన ఆదివాసీ సంఘాలు తీవ్ర అసహనం వ్యక్తం చేస్తున్నాయి.పొంతన లేని ప్రభుత్వ మార్కెట్ ధరలు..ప్రస్తుతం రాష్ట్రంలో ఈ ఏడాది లోనే 38 సార్లు జరిగినట్లు ఫుడ్ పాయిజనింగ్ ప్రభుత్వ నివేదికలు చెప్తున్నాయి. అందుకు గల కారణం నాసిరకం ఆహార పదార్థాలు,గడువు ముగిసిన ఆహార పదార్థాలు సంక్షేమ వసతి గృహాల్లో పెట్టడం.ఇలాంటి పరిస్థితులు ఆశ్రమ పాఠశాలల్లో కూడా ఇలాంటి ఘటనలు జరుగకుండా చూడాల్సిన బాధ్యత ఐటీడీఏ విద్యా శాఖా అధికారి పైన ఉన్నది.కానీ ఐటీడీఏ అధికారులు నిమ్మకు నీరేత్తినట్టు వ్యవహారిస్తున్నారు. టెండర్ ప్రక్రియ చేపట్టి నిర్దేశిత ధరలు నిర్ణయించారు.ఈ ధరలోనే కూరగాయలు కొని విద్యార్థులకు పెట్టాల్సి ఉంటుంది.కానీ ప్రస్తుతం ఉన్న మార్కెట్ ధరలకు ప్రభుత్వం ఇచ్చిన ధరలకు ఎక్కడ పొంతన లేక పోవడంతో ఉన్నంతలోనే అరకొరగా నాసిరకం కూరగాయలు పెడుతున్నట్లు తెలుస్తోంది. టమాటా రెండు రోజుల క్రితం కిలో ఎనభై రూపాయలు, క్యాబేజ్ కిలో యాభై రూపాయలు, మిర్చి కిలో ఎనభై రూపాయలు, వీటన్నిటికీ ప్రభుత్వం నిర్ణయించిన ధర ముప్పై ఐదు రూపాయలు మాత్రమే.గుడ్డు 7 రూపాయలు ఉంటే ప్రభుత్వం నిర్ణయించిన ధర ఆరు రూపాయలు.ఈ విధంగా మార్కెట్ ధరలకు, ప్రభుత్వం నిర్ణయించిన ధరలకు ఎక్కడ సారుప్యత లేక పోవడంతో వార్డెన్లు చాలిచాలని మెనూ అందిస్తున్నట్టు విద్యార్థులు చెప్తున్నారు. నాణ్యమైన ఆహారం పెట్టడం లేదని, నీళ్ల చారు, తినే అన్నం లో రాళ్లు ఉంటున్నట్లు తల్లిదండ్రులకు విద్యార్థులు తమ గోడు చెప్పుకుంటున్నట్లు సమాచారం.. టెండర్ అడ్డుకునేది ఎవరు..?రెండు మండలాలకు టెండర్ ఎందుకు నిర్వహించడం లేదని ఐటీడీఏ అధికారులను అడిగితె ఒక వ్యాపారి అడ్డుకుంటున్నారని తెలపడం ఆశ్చర్యాన్ని కలిగిస్తోంది. టెండర్ నిర్వహించక పోవడం వల్ల రెండు మండలాల గిరిజన బిడ్డలకు సరైన ఆహారం అందడం లేదు. టెండర్ నిర్వహించక పోవడంతో వారానికి నాలుగు సార్లు పెట్టాల్సిన గుడ్డు రెండు సార్లే పెట్టడం తో ఆదివాసీ సంఘాలు అసంతృప్తి వ్యక్తం చేస్తన్నాయి.అధికారులు ఆ వ్యాపారికి భయపడి టెండర్ ఆపుతున్నట్లు తెలుస్తోంది..?. ఇదే జరిగితే గిరిజన విద్యార్థులకు మరింత అన్యాయం జరిగే ప్రమాదం ఉంది.రాష్ట్ర వ్యాప్తంగా సంక్షేమ వసతి గృహాల్లో కలుషిత ఆహారం తిని ఫుడ్ పాయిజనింగ్ అయి విద్యార్థులు దావఖానాలో చేరుతున్నారు.అందులో కొందరు విద్యార్థులు పరిస్థితి విషమించి చనిపోయారు.ఇలాంటి పరిస్థితిలో ప్రభుత్వం గత ప్రభుత్వం ఇచ్చిన మెనూ ను రద్దు చేసి కొత్త మెనూ ఈనెల 14 వ తేదీ నుండి మొదలు పెట్టనుంది. కొత్త మెనూ ప్రకారం గా అయిన పేద, గిరిజన విద్యార్థులకు సరైన సమతుల్య ఆహారం అందుతుందని ప్రజలు, విద్యార్థులు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు.

**వాజేడు,వెంకటాపురం మండలాలకు టెండర్ ప్రక్రియ నిర్వహించకపోవడం అన్యాయం : ఉయిక శంకర్.. ఆదివాసీ సంక్షేమ పరిషత్ రాష్ట్ర అధ్యక్షులు..**



గిరిజన బిడ్డలకు విద్యతోపాటు పౌష్టిక ఆహారం అందించాల్సిన బాధ్యత సమగ్ర గిరిజనాభివృద్ధి సంస్థకు ఉన్నది.కానీ సంబంధిత విద్యాశాఖ అధికారి సరైన ఆహారం అందించడం లో జాప్యం వహిస్తున్నారు. దీని వల్ల గిరిజన విద్యార్థులు అనేక రకాలుగా నష్టపోతున్నారు. రెండు మండలాలకు టెండర్ ప్రక్రియ చేపట్టక పోవడం అన్యాయం. వాజేడు, వెంకటాపురం మండలాల విద్యార్థులకు నష్టం జరుగుతోంది. ప్రాజెక్ట్ అధికారి స్పందించి రెండు మండలాల విద్యార్థులకు న్యాయం చేయాలి...

**గిరిజన సబ్ ప్లాన్ నిధులే కాబట్టి మేము చార్జెస్ పెంచాలి : కొర్స నర్సింహా మూర్తి**

**ఆదివాసీ నవనిర్మాణ సేన రాష్ట్ర వ్యవస్థాపక అధ్యక్షులు.**



జిల్లా మంత్రి నేతృత్వం వహిస్తున్న ఈ జిల్లాలో ఆశ్రమ పాఠశాలల పరిస్థితి దయనీయంగా ఉంది. చాలి చాలని ఆహారం ఇస్తున్నారు. ప్రభుత్వం నిర్ణయించిన ధర పూర్తిగా లోప భూయిష్టంగా ఉండడం వల్ల మార్కెట్ ధరలకు ఎటువంటి సారూప్యత లేదు. వార్డెన్లు అప్పులపాలవుతున్నారు. ఉన్నదాంట్లోనే నాసిరకం ఆహార పదార్థాలు పెట్టడం గమనార్హం. ఐటీడీఏ ల కు పూర్వ వైభవం తేవాలి. గిరిజన సబ్ ప్లాన్ నిదులే కాబట్టి మెనూ చార్జెస్ పెంచాల్సిన అవసరం ఉంది. నాణ్యమైన విద్య తో పాటు నాణ్యమైన ఆహారం కూడా ఇవ్వాలి.

## వరంగల్, హన్మకొండ జిల్లాలో బీజేపీకి గడ్డు కాలమే

(మొదటి పేజీ తరువాయి..)

శ్రేణులు నిరాశ నిస్పృహాలకు లోనవుతున్నారు. దీంతో గత ఎన్నికల్లో కూడా కమలం పువ్వు ఓరుగల్లులో వికసించలేకపోయింది. బీ ఆర్ ఎస్ నుండి వచ్చిన అరురి రమేష్ అయోమయం లో పడ్డాడు. ఎంపీ స్థానం నుంచి పోటీ చేసి ఓడిపోయారు.అతనికి వున్న సొంత పలుకు బడి ఉపయోగ పడింది తప్ప పార్టీ తరపున ప్రచారం,ఓట్లు దక్కలేదు అనే అనుమానాలు ఉన్నాయి. వరంగల్ అసెంబ్లీ నియోజక వర్గంలో కాంగ్రెస్ కు పోటా పోటీ కలపడి కొద్ది తేడాతో ఒడి పోయి నప్రదీప్ రావు కు పెద్ద గుర్తింపు లేదు.పార్టీ కోసం కష్ట పడే వారికి అండగా పార్టీ అధ్యక్షులు నిలపడ్డట్టు లేక పోవడం కొంత అనుమానాలకు తావిస్తుంది. ఎన్నిక ల సమయాల్లో తప్ప పార్టీ తరపున ప్రచారం ఎక్కడ కన పడడం లేదు అనే వార్తలు వినిపిస్తున్నాయి. రేపు లోకల్ ఎన్నికల్లో ఈ విధంగా జిల్లా పార్టీ పనిచేస్తే డిపాజిట్ దక్కవని రాజకీయ విశ్లేషకులు అంటున్నారు. కాజీపేట కోచ్ ఫ్యాక్టరీ ఏర్పాటుపై కూడా పట్టింపులేనట్లేనా..ఓరుగల్లు ప్రజల దశాబ్దాల కల సాకారమైన విషయం తెలిసిందే. సౌత్ సెంట్రల్ రైల్వేలో కీలకమైన కాజీపేట జంక్షన్ లో కోచ్ ఫ్యాక్టరీ ఏర్పాటుకు కేంద్ర ప్రభుత్వం గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. కాజీపేట వ్యాగన్ మ్యానుఫాక్చర్ యూనిట్‌ను రైల్వే కోచ్ ఫ్యాక్టరీగా అప్ గ్రెడ్ చేస్తున్నట్టు కేంద్ర ప్రభుత్వం ఇటీవల ప్రకటించింది. 1969 నుంచే ఇక్కడ కోచ్ ఫ్యాక్టరీ డిమాండ్ ఉండగా.. రాష్ట్ర ప్రభుత్వ చొరవ, కేంద్ర ప్రభుత్వ నిర్ణయంతో 55 ఏళ్ల ఉద్యమ కల సాకారమైంది. దీంతో ఓరుగల్లు ప్రజల్లో హర్షం వ్యక్తం అవుతోంది.కాగా, ఓరుగల్లులోని హన్మకొండ జిల్లా బీజేపీ పార్టీ అధ్యక్షురాలికి, వరంగల్ జిల్లా అధ్యక్షుడికి కాజీపేట కోచ్ ఫ్యాక్టరీపై అసలు పట్టింపే లేనట్లు ప్రజలు గుసగుసలాడుకుంటున్నారు. ఎయిర్‌పోర్టు అభివృద్ధిపై ఊసేత్తని బీజేపీమరోపక్క ఉమ్మడి వరంగల్ జిల్లా ప్రజల చిరకాల వాంఛ అయిన మామునూరు విమానాశ్రయం అభివృద్ధి దిశగా ముందడుగు పడింది. ఎయిర్ పోర్టు విస్తరణ కోసం 253 ఎకరాల భూమిని సేకరించేందుకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రూ.205 కోట్లను విడుదల చేసిన విషయం తెలిసిందే. అయితే ఎయిర్ పోర్టు అభివృద్ధిపై కూడా బీజేపీ జిల్లా నేతలు అంతగా పట్టింపులేకుండా ఉంటున్నారని ప్రజలు అనుకుంటున్నారు.పంచాయతీ ఎన్నికల్లో డౌటేనా..?కొద్దిరోజుల్లోనే పంచాయతీ ఎలక్షన్స్ జరగనున్న తరుణంలో ఓరుగల్లు బీజేపీ తీరుపై చర్చ జరుగుతోంది. ఓ వైపు రాష్ట్రంలో అధికారంలో ఉన్న కాంగ్రెస్, ఫీల్డ్ లో బలమైన క్యాడర్ ను కలిగి ఉన్న బీఆర్ఎస్ కు పంచాయతీ ఎన్నికల్లో బీజేపీ పోటీ ఇవ్వగలదా అనే సందేహాలు వ్యక్తమవుతున్నాయి. ఇప్పటికైనా రాష్ట్ర కమిటీ చొరవ చూపితే కానీ వరంగల్,హన్మకొండ జిల్లాల్లో బీజేపీ పుంజుకోవడం కష్టమని విశ్లేషకులు భావిస్తున్నారు.

# పేదల పెన్నిధి.. సీతక్క

**అడవిలో అయినా...**
**అసెంబ్లీలో అయినా...**
**ఆ గొంతుకు పేదల సంక్షేమం కోసమే ఎలుగెత్తింది...**
**అడవి నుండి అసెంబ్లీకి నడిచినా... పల్లెల్లో మట్టి వాసన పై మమకారం వదలలే...**
**పల్లె నుండి ఢిల్లీకి పోయినా గూడెపోల్లపై ఆప్యాయతలు మరువలే...**
**కీకారణ్యం నుండి జనారణ్యంలోకి వచ్చినా ఆదివాసుల అభ్యున్నతికై ఆరాటమే తప్ప... తను స్వార్థం ఎరుగలె..**


కరోనా సమయంలో నిత్యవసర వస్తువులు తలపై మోస్తూ ఆదివాసి పల్లెలకు వెళుతున్న దృశ్యం




మల్లంపల్లి మండలం గా ప్రకటించి గెజిట్ విడుదల సందర్భంగా ముఖ్యమంత్రిగా రేవంత్ రెడ్డికి ధన్యవాదములు తెలుపుతూ...


భారత్ జూడో యాత్రలో రాహుల్ గాంధీతో సీతక్క


ఎన్నికల ప్రచార సమయంలో మేడారంలో రేవంత్ రెడ్డితో సీతక్క

**ములుగు జిల్లా, ప్రభాతవార్త**

**వాగు వంకల సెలయేర్ల ప్రకృతి పరవశాల ఖిల్లా... ములుగు జిల్లాలోని(గతంలో ఉమ్మడి వరంగల్ జిల్లా) ములుగు మండలం జగ్గన్నపేట గ్రామంలో కడుపేద గిరిజన కుటుంబంలో పుట్టింది. సమ్మక్క సారక్కల పోరు గడ్డపై పుట్టిన మన్యం ముద్దుబిడ్డ సీతక్కను ఏ మారుమూల పల్లెకు వెళ్లిన తమ ఇంటి బిడ్డలా అక్కున చేర్చుకుంటారు... ఎవరికి కష్టమొచ్చిన నేనున్నానంటూ భరోసానిచ్చే మనసున్న పీపుల్స్ లీడర్ మా సీతక్క అంటూ ప్రజలు కొనియాడతారు. .కరోనా కష్టకాలంలో నాటి అధికార పార్టీ నేతలు గడప దాటడానికి జంకుతుంటే మండుటెండలను సైతం లెక్కచేయకుండా వాగులు వంకలు దాటుకుంటూ,గుట్టలు కొండలు ఎక్కుతూ అన్ని తానై ఎన్నో కార్యక్రమాలు నిర్వహించిన ఘనత ఆమె సొంతం.ఆ సమయంలో ఆమె చేసిన సేవా కార్యక్రమాలు జాతీయస్థాయిలో ఎంతో గుర్తింపు తెచ్చాయి.సీతక్క.. ఈ మూడు అక్షరాలు మన్యంలో నవశకానికి దిక్సూచి.పల్లెల్లో నూతన అభివృద్ధికి నిర్మాణ సారథి.**

2023 తెలంగాణ శాసనసభ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ మొదటి జాబితాలో ములుగు అభ్యర్థిగా సీతక్కని ప్రకటించారు. ప్రత్యర్థి పార్టీలు ఎన్ని కుయుక్తులు పన్నినా... ప్రజలలో సీతక్క పై ఉన్న అభిమానాన్ని ఓట్లుగా మలిచి గంపగుత్తుగా 102,267 ఓట్లను కట్టబెట్టి, ప్రత్యర్థి పార్టీలను మట్టి కరిపించి,ములుగు నియోజకవర్గ చరిత్రలో మునుపెన్నడూ లేని విధంగా 33,700 ఓట్ల మెజారిటీని కట్టబెట్టి సీతక్కకు అఖండ విజయం కట్టబెట్టి,నోట్లకు ప్రలోభాలకు లొంగని మేమంతా సీతక్క బలగమే అని బ్యాలెట్ సాక్షిగా ప్రపంచానికి చాటిచెప్పారు.ఎమ్మెల్యేగా గెలిచి రేవంత్ రెడ్డి మంత్రి వర్గంలో 2023 డిసెంబర్ 7న ప్రజల జయ జయ ద్వానాల మధ్య రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రిగా ప్రమాణస్వీకారం చేసిన సీతక్క యావత్ ఎమ్మెల్యేలందరిలో ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. కొన్ని నిమిషాలపాటు స్టేడియం మొత్తం సీతక్క సీతక్క అంటూ ప్రజల అరుపులతో దద్దరిల్లిపోయింది.

“పవిత్ర హృదయంతో ప్రతిజ్ఞ చేస్తున్నానన్ను... అని ఆమె అనగానే ఎల్బీ స్టేడియం మొత్తం హర్షధ్వానాలతో మారుమోగింది.డిసెంబర్ 14న డా.బి.ఆర్ అంబేద్కర్ సచివాలయంలో మంత్రిగా సీతక్క బాధ్యతలు స్వీకరించింది. మంత్రిగా బాధ్యతలు స్వీకరించిన నాటినుండి తన శాఖలో అనేక మార్పులతో రాష్ట్రంలో తనదైన పాలన శైలిని చాటింది.

రాష్ట్రంలో గ్రామాలు, పట్టణాల అభివృద్ధికి,మహిళ సాధికారత కొరకు నిత్యం సమీక్షలు జరుపుతూ,అధికారులతో మమేకమై ములుగు నియోజకవర్గ అభివృద్ధికి అహర్నిశలు కృషి చేస్తున్నారు. అటు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నుండి, ఇటు మంత్రుల నుండి జిల్లాకు కావలసిన వనరులన్నీ సాధించుకుంటున్నారు. దశాబ్దాలుగా ఉన్న సమస్యలను తన శక్తితో, యుక్తితో సులువుగా పరిష్కరిస్తున్నారు. నియోజకవర్గంలోని ఏటూరునాగారంకు బస్ డిపోను సాధించారు. మూడు రాష్ట్రాల సెంటర్ గా ఉన్న ఏటూరునాగారం కి ఆర్టీసీ బస్సు డిపో మంజూరు కావటం పట్ల మంత్రి సీతక్కకి ప్రజలు బ్రహ్మరథం. ఏటూరు నాగారంలో బస్సు డిపో మంజూరు కావడంతో ఏజె న్సీ ప్రజల చిరకాల వాంఛ నెరవేరిందని సీతక్క అన్నారు. సచివాల యంలో రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్, రవాణా శాఖ స్పెషల్ చీఫ్ సెక్రటరీ వికాస్ రాజ్ ను కలిసి మంత్రి సీతక్క, ములుగు డిసిసి అధ్యక్షులు పైడాకుల అశోక్ ధన్యవాదాలు తెలిపారు. ఇటీవల నూతన మండలం మల్లం పల్లిని సాధించారు.గత ప్రభుత్వ హయాంలో నీలి నీడలు అలుముకున్న ములుగు జిల్లా మెడికల్ కాలేజ్ నిర్మాణం మొదలుకొని, గిరిజన యూనివర్సిటీ వంటి దీర్ఘకాలిక సమస్యలను పరిష్కరించారు.పంచాయతీరాజ్ శాఖా మంత్రిగా ములుగు నియోజకవర్గానికి నిధులవరద పారిస్తున్నారు.

### ఆదివాసి పల్లెల్లో అభివృద్ధికి దారులు... కంటైనర్ హాస్పిటల్, కంటైనర్ పాఠశాలలు

ములుగు జిల్లా అంటేనే పూర్తిగా అడవులు,వాగులు వంకలుతో నిండిన కాలిబాటలతో గ్రామీణ వాతావరణం కనబడుతుంది.ఇటువంటి పల్లెల్లో విద్యా, వైద్యం అక్కడికి ప్రజలకు అందని ద్రాక్షే... ఇటువంటి మారుమూల ప్రాంతాల్లో ప్రజలకు మెరుగైన సేవలు అందించాలన్న లక్ష్యమే మంత్రి సీతక్క మదిలో మెదిలింది.ఆలోచన వచ్చింది తడవుగా జిల్లా కలెక్టర్ దివాకర్ టి.ఎస్ కి అభివృద్ధికి బాటలు వేయాలని ఆదేశాలు ఇచ్చింది. ఆ విధంగా వచ్చిన ఆలోచన రాష్ట్రంలో తొలి కంటెయినర్ ఆసుపత్రిని అందుబాటులోకి వచ్చింది. తొలిసారిగా మలుగు జిల్లా, తాడువాయి మండలం పోచాపూర్(కొడిశాల) ఏజెన్సీ ప్రాంతంలో ప్రభుత్వ ఆసుపత్రిని కంటెయినర్‌లో ఏర్పాటు చేశారు. కంటైనర్ ఆసుపత్రిని మంత్రి సీతక్క అందుబాటులోకి తేవడంతో స్థానిక ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందుతున్నాయి.గిరిజన బాలుర విద్య కోసం కన్నాయి గూడెం మండలంలోని కాంతనపల్లి అటవీ ప్రాంతంలో బంగారుపల్లి ఆవాస గ్రామం ఉంది.గుడిసెలో నడుస్తున్న పాఠశాల శిధిలావస్తకు చేరుకోవడంతో అటవి ప్రాంతం కావడంతో కొత్త పాఠశాల భవన నిర్మాణానికి అటవీ అధికారులు అనుమతులివ్వలేదు. దీంతో ఇక్కడ కంటెయినర్ పాఠశాల ఏర్పాటుకు మంత్రి సీతక్క కృషి చేశారు ఈ కంటెయినర్ పాఠశాల 25 అడుగుల వెడల్పు, 25 అడుగుల పొడవు ఉంటుంది. ఇందులో ఇద్దరు టీచర్లు పనిచేస్తుండగా..వారితో పాటు విద్యార్థులు సౌకర్యవంతంగా కూర్చునే విధంగా కంటేయినర్ పాఠశాలను అందుబాటులోకి తెచ్చారు.

### పంచాయతీలకు మొండి బకాయిల ఊరట...

గత ప్రభుత్వ తీరుతో అనేక సమస్యలతో కొట్టుమిట్టాడుతున్న గ్రామ పంచాయతీ వ్యవస్థను గాడిలో పెట్టేందుకు అధికారంలోకి వచ్చి రాగానే కాంగ్రెస్ నేతృత్వంలోని ప్రజా ప్రభుత్వం రంగంలోకి దిగింది. దాదాపు 2 కోట్ల మంది ప్రజలతో అనుబంధం ఉన్న శాఖ కావడంతో ప్రత్యేక దృష్టి సారించింది. అందులో భాగంగా చరిత్రలో ఎన్నడు లేనంతగా పంచాయతీ రాజ్ గ్రామీణాభివృద్ధి శాఖకి రూ. 29,816 కోట్ల రూపాయల నిధులను కేటాయించింది. గ్రామ పంచాయతీలకు గత ప్రభుత్వం చెల్లించాల్సిన బకాయిలు రూ.750 కోట్ల వరకు ఈ ప్రభుత్వం చెల్లించింది.అయితే స్థానిక ప్రజా ప్రతినిధుల పదవీకాలం ముగియడంతో కొన్ని ఇబ్బందులు ఎదరవుతున్నాయి.ఎన్నికలు జనగకపోవడంతో కేంద్రం నుంచి రావాల్సిన గ్రాంట్లు నిలిచిపోయాయి. అయితే ఎన్నికల్లో ఇచ్చిన మాట ప్రకారం కుల గణన సర్వే ప్రక్రియ కొనసాగుతోంది.సర్వే అనంతరం... జనాభా నిష్పత్తి ప్రకారం రిజర్వేషన్లు పెంచే కసరత్తు జరుగుతోంది. గ్రామాల అభివృద్ధి కోసం పలు వినూత్న కార్యక్రమాలు, పథకాలకు ప్రజా ప్రభుత్వం శ్రీకారం చుట్టింది. మంత్రి సీతక్క పంచాయతీ రాజ్, గ్రామీణాభివృద్ధి శాఖపై తనదైన ముద్ర వేసారు.స్థానిక ప్రభుత్వాల పునరుజ్జీవనం కోసం పటిష్ట ప్రణాళికలు రూపొందిస్తున్నారు. సర్పంచ్ లు, పంచాయతీల ఆస్తిత్వాన్ని, ఆత్మగౌరవ కీలకమార్పులకు బీజం వేస్తున్నారు. దీంతో పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖలో తొలి ఏడాదిలో మార్పు విస్పష్టంగా కనిపిస్తోంది. గ్రామీణ ప్రాంతాల ఆర్థిక పటిష్టత, పంచాయతీల స్వతంత్రతను కాపాడే దిశలో మంత్రి సీతక్క నేతృత్వంలోని ప్రజా ప్రభుత్వం ఎన్నో సంస్కరణలకు,మరెన్నో వినూత్న పథకాలను అమలు చేస్తోంది.తాను మంత్రిగా చేపట్టిన శాఖలపై సంవత్సర కాలంలో తనదైన మార్పును స్పష్టంగా చూపింది. మేడారం జాతరలో శాశ్వత నిర్మాణాల దిశగా బృహత్తర ప్రణాళికలకు అడుగులు వేస్తున్నారు.మరింత పకడ్బం దీగా గ్రామా లు,పట్టణాల అభివృద్ధికి మంత్రి సీతక్క తన మార్కు పాలన చాటుతుందని ప్రజలు అంటున్నారు.తన బలం,బలగం ఈ ప్రజలే అని చెప్పే సీతక్క తన శాఖకు వన్నె తెస్తుందని ప్రజలు సంతోషం వ్యక్తం చేస్తున్నారు.




కష్టాల్లో మీకు అండగా ఉంటానని మాట ఇస్తూ...




పారిశుద్ధ్య కార్యక్రమంలో పాలుపంచుకుంటున్న సీతక్క

# సొంతింటి కలను నెరవేర్చడమే ప్రభుత్వ లక్ష్యం

**- ఎమ్మెల్యే కడియం శ్రీహరి**

*ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ :*



పేదవారి సొంతింటి కలను నెరవేర్చడమే ప్రభుత్వ లక్ష్యం అని స్టేషన్‌ఘన్‌పూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి అన్నారు. శుక్రవారం, జిల్లా సమీకృత కలెక్టర్ కార్యాలయంలోని మెయిన్ కాన్ఫరెన్స్ హాల్లో జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్, అదనపు కలెక్టర్లు పింకేష్ కుమార్, రోహిత్ సింగ్ లతో కలిసి కడియం శ్రీహరి ఇందిరమ్మ ఇళ్ల కోసం వచ్చిన దరఖాస్తులను క్షేత్రస్థాయిలో పరిశీలించేందుకు చేపట్టిన సర్వేలో భాగంగా జరుగుతున్న సర్వేతీరుపై మండలప్రత్యేక అధికారులు, అన్నిమండలాల ఎంపిడిఓలు, ఎంపీఓలు, సంబంధిత జిల్లా అధికారులతో సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఆరు గ్యారంటీలను అమలు చేసేందుకు కృతనిశ్చయంతో ఉందన్నారు. సమాజంలో నిరుపేదలకు సొంత ఇంటి కలసాకారం చేయాలనే ఉద్దేశంతో రాష్ట్ర ప్రభుత్వం ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణానికి సంకల్పించిందని పేర్కొన్నారు. ఇందులో భాగంగా మొదటి విడతలో ప్రతి నియోజకవర్గానికి 3500 చొప్పున ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణానికి పూనుకుందన్నారు. స్టేషన్‌ఘనపూర్ నియోజకవర్గానికి 63,420 ఇందిరమ్మ ఇళ్ల దరఖాస్తులు వచ్చాయన్నారు. ప్రభుత్వ మార్గదర్శకాలను తప్పనిసరిగా అనుసరించాలని, సర్వే ప్రక్రియలో ఎలాంటి వివాదాలు తలెత్తకుండా, కొత్త దరఖాస్తులకు వెసులుబాటు కల్పించాలన్నారు. ఇందిరమ్మ కమిటీ సభ్యులను ఈ సర్వేలో భాగస్వాములను చేయాలని, అలాగే గ్రామ స్థాయిలో విస్తృత ప్రచార కార్యక్రమాలు చేపట్టాలని, సర్వేకి సంబందించిన వివరాలతో గ్రామాల్లో ఫ్లెక్సీలను ఏర్పాటు చేయాలన్నారు. ప్రభుత్వం నిర్దేశించిన పత్రాల ఆధారంగా యాప్ లో దరఖాస్తుదారుల వివరాలను నమోదు చేయాలని, అధికారులందరూ సమన్వయంతో పనిచేయాలని సూచించారు. ఈనేపథ్యంలో జిల్లా కలెక్టర్ రిజ్వాన్‌భాషా మాట్లాడుతూ. అర్హులైన నిరుపేదలకు ఇల్లు ఇవ్వడమే ప్రభుత్వ ముఖ్య ఉద్దేశమని తెలిపారు. స్థలం కలిగి ఉన్న వారికి మొదటి ప్రాధాన్యత ఉంటుందని తెలిపారు. ఈ సందర్భంగా మండలాల వారీగా జరుగుతున్న సర్వే ప్రక్రియ గురించి ఎంపిడిఓలను అడిగి తెలుసుకున్నారు. ఈ సమీక్ష సమావేశంలో జెడ్పీ సీఈవో మాధురీషా, ఆర్డీవో వెంకన్న, డీఆర్డీఏ వసంత, డీపీఓ స్వరూప, హౌసింగ్ ఈఈ దామోదర్ రావు, డిప్యూటీ సీఈఓ సరిత, మునిసిపల్ కమిషనర్ వెంకటేశ్వర్లు, ఈడీఎం గౌతమ్ తదితరులు పాల్గొన్నారు.



# జనగామ వార్త

జనగామ టౌన్, పాలకుర్తి,దేవరుప్పల,తరిగొప్పుల, లింగాలఘణపురం

## ఇండ్ల సర్వే వివరాలల్లో జాగ్రత్తగా వ్యవహరించాలి

**- అదనపు కలెక్టర్ పింకేష్‌కుమార్**

*జనగామ టౌన్, డిసెంబరు13 ప్రభాతవార్త :*



జిల్లాలోని పెంబర్తి గ్రామ పంచాయతీ పరిధిలో జరుగుతున్న ఇందిరమ్మ ఇళ్ల సర్వే ప్రక్రియను జిల్లా అదనపు కలెక్టర్ పింకేష్ కుమార్ శుక్రవారం సందర్శించి పరిశీలించారు. ఈ సందర్భంగా సర్వేయర్ లు సర్వే చేస్తున్న తీరును, దరఖాస్తుదారుల వివరాలను ఆన్‌లైన్‌లో నమోదు చేసే విధానాన్ని క్షుణ్ణంగా పర్యవేక్షించారు. ఇందిరమ్మ ఇళ్ల సర్వే వివరాల నమోదులో జాగ్రత్తగా వ్యవహరించాలని, ఎటువంటి నిర్లక్ష్యం తగదని, ప్రభుత్వ మార్గదర్శకాలను తప్పనిసరిగా అనుసరించాలని, దరఖాస్తుదారుల వివరాల సేకరణలో ఖచ్చితత్వం పాటించాలని సర్వేయర్‌లకు ఆయన సూచించారు. అనంతరం జిల్లాకేంద్రంలోని ధర్మకంచలో గలమినీ స్టేడియంలో జిల్లాస్థాయి సీఎంకప్ క్రీడాపోటీల నిర్వహణకు సంబంధించిన ఏర్పాట్లను పర్యవేక్షించారు. ఈనెల 16నుంచి 21వరకు జిల్లాస్థాయి సీఎంకప్ క్రీడాపోటీలు జరగనున్నట్లు తెలిపారు. అందుకు తగినట్లుగా పకడ్బందీ చర్యలు చేపట్టాలని, మౌళిక వసతులను కల్పించాలని, పారిశుద్ధ్య నిర్వహణలో భాగంగా చెత్తచెదారం లేకుండా చూసుకోవాలని సూచించారు. ఈ పరిశీలనలో అదనపు కలెక్టర్ వెంట డిప్యూటీ సీఈఓ సరిత, డీవైఎస్ఓ వెంకట్‌రెడ్డి, ఇతర సంబంధిత అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## ఇండ్ల సర్వే ప్రక్రియను పరిశీలించిన కలెక్టర్

**- దరఖాస్తుదారుల వివరాలు యాప్‌లో పక్కాగా నమోదు చేయాలి**

**- జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్‌భాషా**

*జనగామ టౌన్, డిసెంబరు13 ప్రభాతవార్త :*



ఇందిరమ్మ ఇండ్లకు సంబంధించి దరఖాస్తుదారుల పూర్తి వివరాలను యాప్ లో పక్కాగా నమోదు చేయాలని జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్‌భాషా తెలిపారు. జనగామ మున్సిపల్ పరిధిలోని 20, 2వ వార్డుల్లో నిర్వహిస్తున్న ఇందిరమ్మ ఇళ్ల సర్వే ప్రక్రియను శుక్రవారం జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్ బాషా సందర్శించి పర్యవేక్షించారు. ఈసందర్భంగా కలెక్టర్ దరఖాస్తుదారుల ఇళ్లకువెళ్లి సమాచారం అడిగి తెలుసుకున్నారు. సొంతస్థలం ఉందా? ప్రస్తుతం ఉంటున్న ఇల్లు ఎవరిది? ఖాళీస్థలం ఉంటే ఎక్కడ ఉంది, అందుకు సంబంధించిన పత్రాలు ఉన్నాయా అని ఆరాతీశారు. అలాగే దరఖాస్తుదారుల పూర్తి వివరాలను యాప్‌లో పక్కాగా నమోదు చేయాలని సూచించారు. సర్వేచేపట్టే వార్డులకు సంబంధించిన దరఖాస్తుదారులకు ముందుగానే సమాచారాన్ని అందించాలన్నారు. అలాగే నియమనిబంధనలను పాటిస్తూ ఎటువంటి తప్పులు లేకుండా సరైన విధంగా సమాచారాన్ని సేకరించి, ఆన్లైన్లో నమోదు చేయాలని సర్వేయర్‌లను కలెక్టర్ ఆదేశించారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఈ ప్రక్రియలో భాగంగా సర్వే వేగవంతం అయ్యేందుకు సంబంధిత పత్రాలను దరఖాస్తుదారులు అందుబాటులో ఉంచుకోవాలని కోరారు. కార్యక్రమంలో స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ సుహాసిని, ఆర్డీవో గోపీరామ్, తదితరులు పాల్గొన్నారు.

## గొల్లకురుమసంఘం అధ్యక్షుడిగా పరిదే మల్లేశ్

*బచ్చన్నపేట, డిసెంబరు13 ప్రభాతవార్త :*



బచ్చన్నపేట మండలంలోని పోచన్నపేట గ్రామంలో కురుమ సంఘం నూతన కమిటీ ఎన్నుకున్నారు. గొల్లకురుమ సంఘం అధ్యక్షుడిగా పరిదే మల్లేష్ ఉపాధ్యక్షులుగా వస్తారు నర్సింలు, కార్యదర్శిగా బోడ ఐలయ్య, కోశాధిరిగా ముర్ర సిద్దులు,డైరెక్టర్లుగా తుప్పతి బాలయ్య, రెంట శ్రీనివాస్, బండినాగేష్, బడికే బాలసిద్దులు, పోతుల చంద్రమోళి, బుడిగే బాలరాజు, బీదాని నరేష్, సలహాదారు తుప్పది నరసింహులు, బుడిగె నవీన్‌లను ఎన్నుకున్నారు.

## త్వరలో అందుబాటులోకి సిటీస్కాన్ సేవలు

**- జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్‌భాషా**

*జనగామ, డిసెంబరు13 ప్రభాతవార్త :*



జనగామ జిల్లాకేంద్రంలోని మాతాశిశు ఆరోగ్యకేంద్ర సందర్శనలోభాగంగా ఆస్పత్రిలో త్వరలోనే అందుబాటులోకి సిటీస్కాన్‌సేవలు లభిస్తాయని జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్‌భాషా తెలిపారు. శుక్రవారం మాత శిశు ఆరోగ్య కేంద్ర సందర్శనలో భాగంగా సిటీ స్కాన్ లేకపోవడంవల్ల కలుగుతున్న ఇబ్బందులను జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్‌బాషా గమనించి ఈవిషయమై డిఎంఈ, మంత్రుల దృష్టి కి తీసుకెళ్లినట్లు తెలిపారు. ఈ నేపథ్యంలో నిరుపేద రోగులకు ఆర్థిక భారం తప్పించేందుకు, అలాగే మెరుగైన వైద్య సేవలు అందించేందుకు ఉమ్మడి జిల్లా ఇంఛార్జి మంత్రివర్యులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి, వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహ సహకారంతో మాతాశిశు ఆరోగ్య కేంద్రానికి సిటీ స్కాన్ యంత్రం మంజూరైన నేపథ్యంలో శుక్రవారం ఎర్బిస్ (ఇఆర్‌బీఐఎస్) కంపెనీ ప్రతినిధులు, వైద్యకళాశాల ప్రిన్సిపాల్ గోపాల్‌రావుతో కలిసి జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్‌బాషా తో సమావేశమై ఇన్స్టాలేషన్ ప్రక్రియపై సమీక్షించారు. త్వరలోనే ఈ సిటీస్కాన్ యంత్రం ఆసుపత్రికి చేరుకుంటుందని, ఆవెంటనే ఇన్స్టాలేషన్ ప్రక్రియ పూర్తి చేస్తామని కంపెనీ ప్రతినిధులు కలెక్టర్‌కు వివరించినట్లు తెలిపారు.

## ఇంటింటా ఇందిరమ్మ ఇండ్ల సర్వే

*బచ్చన్నపేట, డిసెంబరు13 ప్రభాతవార్త :*



మండలంలోని అన్ని గ్రామాల్లో ఇందిరమ్మ ఇండ్ల సర్వే ప్రారంభమైంది. గ్రామ పంచాయతీ కార్యదర్శులు, సిబ్బంది కలిసి ప్రజా పాలనలో ప్రజలు పెట్టుకున్న దరఖాస్తు చేసుకున్న జాబితా ఆన్లైన్లో రావడంతో ఆ జాబితా ప్రకారం ఇంటింటా తిరుగుతున్నారు. ప్రతీ ఇంటికివెళ్లి ఇంటికి సంబందించిన మూడు రకాల పోటోలు తీస్తున్నారు. అదే విధంగా ఇంటికి సంబందించిన డాక్యుమెంట్లు గ్రామాల్లో లేకపోవడంతో వాటి స్థానంలో ప్రాపర్టీ కింద ఇంటి, నల్లా పన్ను రశీదు ఏ ఏడాదికి ప్రజలు చెల్లించి పోటోలు దిగుతున్నారు. పెంకుటిల్లా, స్లాబ్, రేకుల ఇల్లా అనే వివరాలను అందులో పొందు పర్చుతున్నారు. ప్రతీ రోజు గ్రామాల్లో యాభై ఇండ్ల వరకు సర్వే పూర్తి చేయాలని అధికారులు ఆదేశాలు జారీ చేశారు. కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శులు, కారోబార్లు, పంచాయతీ సిబ్బంది. తదితరులు పాల్గొన్నారు.

## సుప్రీంకోర్టు తీర్పును అమలు చేయాలి

**- సమగ్ర శిక్ష ఉద్యోగులను విద్యాశాఖలో విలీనం చేయాలి**

**- టీఎస్‌యుటీఎఫ్ జిల్లా అధ్యక్షులు చంద్రశేఖర్‌రావు**

*జనగామ టౌన్, డిసెంబరు13 ప్రభాతవార్త :*

సమాన పనికి సమానవేతనం ఇవ్వాలనే సుప్రీంకోర్టు తీర్పును అమలుచేయాలని, అలాగే వెంటనే సమగ్ర శిక్ష ఉద్యోగులను విద్యాశాఖలో విలీనం చేయాలని టీఎస్‌యుటీఎఫ్ జల్లా అధ్యక్షులు చంద్రశేఖర్‌రావు తెలిపారు. సమగ్ర శిక్ష ఉద్యోగుల హక్కుల సాధనకై, సర్వీస్ రెగ్యులర్ చేయాలనే డిమాండ్‌తో జనగామ కలెక్టర్ కార్యాలయం ముందు జరుగుతున్న ఉద్యోగులు సమ్మె శిబిరానికి శుక్రవారం ఎస్ఎస్ఓ ఉద్యోగ సంఘం అధ్యక్షులు రమేష్ అధ్యక్షతన ఏర్పాటు చేసిన శిభిరాన్ని తెలంగాణ రాష్ట్ర ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ (టీఎస్‌యుటీఎఫ్) జిల్లా అధ్యక్షులు చంద్రశేఖర్‌రావు సంఘీభావం తెలిపారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్నోసంవత్సరాలనుండి నిబద్దతో పని చేస్తున్న ఉద్యోగులను రెగ్యులర్ చేయకపోవడం శోచనీయం అని, సమానపనికి సమానవేతనం ఇవ్వాలనే సుప్రీంకోర్ట్ తీర్పును అమలుచేయాలని, వారందరికీ మినిమం టైంస్కేల్ ఇవ్వాలని, వెంటనే సమగ్ర శిక్ష ఉద్యోగులను విద్యా శాఖలో విలీనంచేసి హెల్త్ కార్డులను మంజూరు చేయాలని, మెటర్నిటీ సెలవులను మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. ఎంఆర్‌సీ, కేజీబీవీ, యుఆర్ఎస్ స్కూల్స్‌లలో సమ్మెలో పాల్గొంటున్న వారికి ప్రత్యామ్యాయంగా రెగ్యులర్ టీచర్స్‌ను ప్రభుత్వం పంపాలనే నిర్ణయాన్ని వెంటనే విరమించుకోవాలని, ఉద్యోగులతో చర్చలు జరిపి సమ్మె విరమింపచేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో సంఘ ప్రధానకార్యదర్శి వెంకటేష్, శ్రీనివాసరావు, ఎఫ్‌డబ్ల్యుఎఫ్ కన్వీనర్ కృష్ణ చిక్కుడు శ్రీనివాస్, కృష్ణమూర్తి, యాదవరెడ్డి, శ్రీనివాస్, నాగరాజు, మర్రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



# రైస్ మిల్ హమాలీ కూలీ రేట్లు పెంచాలి

-కార్మిక సంఘాల

ఆధ్వర్యంలో వినతిపత్రం

నర్సంపేట,డిసెంబర్ 13, ప్రభాతవార్త

రైస్ మిల్లుల్లో పనిచేసే హమాలీ కార్మికుల కూలీ రేట్లు పెంచాలని బిఆర్‌టియు,ఏఐటియుసి కార్మిక సంఘాల అనుబంధ హమాలీ యూనియన్ ఆధ్వర్యంలో శుక్రవారం రైస్ మిల్ యాజమాన్య యూనియన్ అధ్యక్షుడు గంధం నరేందర్, కార్యదర్శి సింగిరికొండ మాధవశంకర్‌కు వినతిపత్రం ఇచ్చారు. ఈ సందర్భంగా బిఆర్‌టియు హమాలీ యూనియన్ రాష్ట్ర కార్యదర్శి కొల్లూరి లక్ష్మీనారాయణ, ఏఐటియుసి జిల్లా నాయకులు గుంపెల్లి మునీశ్వర్‌లు మాట్లాడుతూ ప్రతి రెండు సంవత్సరాలకు రేట్లు పెరగాలని ఇట్టి ఒప్పందంలో భాగంగా ఈనెల 21తో ముగుస్తుందని అన్నారు. పెరిగిన ధరలకు అనుగుణంగా కూలి రేట్లు పెంచాలని పెంచే విధంగా లేబర్ అధికారులు చొరవ చూపాలని అన్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు గుండెబోయిన కొమరయ్య, గాండ్ల రాములు, బొల్లం ప్రసాద్, ఎల్ల నాగులు తదితరులు పాల్గొన్నారు.

ఏఐఎఫ్‌టియు న్యూ ఆధ్వర్యంలో...: వరంగల్ జిల్లాలో గతంలో యజమానులతో



చేసుకున్న హమాలి తదితర కార్మికుల కూలీరేట్లు మరియు వేతనాల ఒప్పందం డిసెంబర్ 21వ తేదీతో ముగుస్తున్నందున శుక్రవారం మిల్ అండ్ హమాలీ వర్కర్స్ యూనియన్ ఏఐఎఫ్‌టియు న్యూ అనుబంధ కార్మిక సంఘం ఆధ్వర్యంలో పెరిగిన నిత్యవసర సరుకుల ధరలకు అనుగుణంగా పాత రేట్లపైన 50శాతం హమాలీ కార్మికుల కూలీ రేట్లు పెంచాలని, రైస్ మిల్లులలో దిగుమతికి ఉపయోగిస్తున్న ప్లాస్టిక్ సంచులను నిషేధించాలని, కేంద్ర ప్రభుత్వం తీసుకువచ్చిన లేబర్ కోడులను రద్దు చేయాలని, 50 సంవత్సరములు నిండిన హమాలి కార్మికుడికి నెలకు 5000 రూపాయల పింఛన్ సౌకర్యం కల్పించాలని, కార్మికులు పనిచేయుచున్న పరిశ్రమలలో త్రాగునీరు సౌకర్యం, విశ్రాంతి షెడ్ల నిర్మాణం, మరుగుదొడ్ల సౌకర్యం కల్పించాలని, అసంఘటిత కార్మికులకు సమగ్రమైన చట్టం తెచ్చి పని భద్రత కల్పించి, కనీస వేతనాలు అమలు చేయాలని, కార్మికులకు ఆరోగ్య భీమా సౌకర్యం కల్పించాలని తదితర డిమాండ్స్‌తో రైస్ మిల్లర్స్ అసోసియేషన్ అధ్యక్షులు గంధం నరేందర్‌కి, ప్రధాన కార్యదర్శి సింగిరికొండ మాధవశంకర్‌కి అలాగే ఫర్టిలైజర్ అసోసియేషన్ ప్రెసిడెంట్ దోమకుంట్ల సురేష్, ఐరన్ షాప్స్ అసోసియేషన్ ప్రెసిడెంట్ బూర అశోక్‌కి, నర్సంపేట మార్కెట్ కమిటీ సెక్రెటరీ సూపర్వైజర్‌కి వివిధ సమస్యలతో కూడిన డిమాండ్స్‌తో నోటీసు అందజేశారు. ఈ సందర్భంగా ఏఐఎఫ్‌టియు న్యూ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు మోడం మల్లేశం మాట్లాడారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రైతు కూలీ సంఘం జిల్లా కార్యదర్శి ఈర్ల పైడి, రైతుకూలీ సంఘం జిల్లా నాయకులు ఈరెల్లి రామచందర్, భూమా అశోక్, మిల్ అండ్ హమాలీ వర్కర్స్ యూనియన్ జిల్లా కార్యదర్శి రుద్రారపు ఎల్లన్న, జిల్లా నాయకులు మెరుగు జనార్దన్, మంద ఎల్లయ్య, ఇప్ప బాబు తదితరులు పాల్గొన్నారు.

# బాలికలు ధైర్యంగా సమస్యలను ఎదిరించే స్థాయికి ఎదగాలి

నర్సంపేట, డిసెంబర్ 13, ప్రభాతవార్త

బాలికలు ధైర్యంగా సమస్యలను ఎదిరించే స్థాయికి ఎదగాలి అని దారవత్ మౌనిక అన్నారు. శుక్రవారం నర్సంపేట పట్టణంలోని తెలంగాణ మైనారిటీ బాలికల గురుకుల పాఠశాలలో చైల్డ్ హెల్ప్ లైన్-1098 వరంగల్ ఆధ్వర్యంలో బాలికలకు చైల్డ్ హైల్ప్‌లైన్-1098 అందించే సేవలు మరియు బాలల సమస్యల గురించి అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రిన్సిపాల్ శ్రీపాల అధ్యక్షతన జరిగింది. ఈ కార్యక్రమంలో పాల్గొన్న చైల్డ్ లైన్ కేస్ వర్కర్ దారవత్ మౌనిక బాలికలను ఉద్దేశించి మాట్లాడుతూ బాలల సమస్యల పరిష్కారానికి బాలల రక్షణ, సంరక్షణ కొరకు జిల్లా కేంద్రంలో చైల్డ్ హైల్ప్ లైన్-1098 సేవలను అందిస్తున్నదని తెలియజేశారు. ఆపద



సమయంలో 18 సంవత్సరాలలోపు బాలబాలికలు ఎవరైనా చైల్డ్ హెల్ప్ లైన్ 1098కి ఉచిత కాల్ ద్వారా సమాచారం అందించి రక్షణ పొందవచ్చునని తెలిపారు. బాల్య వివాహాలు, బాలకార్మికులు, బాలల పైన లైంగిక వేధింపులు, బాలల అక్రమ రవాణా తదితర బాలల సమస్యల గురించి తెలిపారు. చైల్డ్ లైన్ సూపర్వైజర్ జక్కోజు కృష్ణ మాట్లాడుతూ చైల్డ్ హెల్ప్ లైన్ 1098 బాలల కొరకే ప్రత్యేకంగా పని చేసే హెల్ప్ లైన్ అని తెలిపారు. రిసోర్స్ పర్సన్‌గా హాజరైన స్వయంకృషి సంస్థ నిర్వాహకులు బెజ్జంకి ప్రభాకర్ మాట్లాడుతూ బాలికలు ధైర్యంగా సమస్యలను ఎదిరించే స్థాయికి ఎదగాలి అని కోరారు. ఆడపిల్లలే ఎక్కువ సమస్యలను ఎదుర్కొంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ శ్రీపాల, చైల్డ్ హైల్ప్ లైన్ కేస్ వర్కర్ దారవత్ మౌనిక, సూపర్వైజర్ జక్కోజు కృష్ణ, స్వయంకృషి సంస్థ నిర్వాహకులు బెజ్జంకి ప్రభాకర్, స్కూల్ కో ఆర్డినేటర్ శైలజ, కాలేజీ కోఆర్డినేటర్ కల్పన, బాలికలు పాల్గొన్నారు.

# అయ్యప్పస్వామి దేవాలయంలో ప్రత్యేక పూజలు

నర్సంపేట, డిసెంబర్ 13, ప్రభాతవార్త

నర్సంపేట పట్టణంలోని శ్రీ ధర్మశాస్త్ర అయ్యప్ప దేవాలయ ప్రాంగణం యందు ఆలయ సేవా చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ శింగిరికొండ మాధవశంకర్ గుప్తా ఆదేశాల మేరకు నైవేద్య వితరణ దాతలు పాలడుగుల పూర్ణచందర్ శ్రీలత జన్మదిన సందర్భం, వేములపల్లి మాధవి సంతోష్ కుమార్ దంపతుల కూతురు శ్రీహిత జన్మదినం, నర్సంపేట లారీ ఓనర్స్ అసోసియేషన్, కాకతీయ గురుకులం రుద్రగూడెం కమలాకర్ రావు, మల్లంపాటి సుప్రియ వంశీకృష్ణ దంపతుల కుమారుడు ధాత్రిక్, కేతిడి భర్గవి అశోక్‌రెడ్డి, జాటోతు మీనాక్షి మంజులాల్, పశువుల డాక్టర్ చెన్నారావుపేట సమ్మెట నిహారిక శ్రీకాంత్, మోతి నర్మదా సత్యనారాయణ రెడ్డి, బెంద్రం విజయ హరీష్‌రెడ్డి, గోదావరిఖని చావల శ్రీనివాస్ సుమలత పరిష హిమగిరి, కంచు రవి మంజుల, శశి ప్రీతం జన్మదినంలు అర్చకులు



ప్రాన్స్ పూజ నిర్వహణలో పూజా నిర్వహణలో ఆలయం అధ్యక్షులు సైఫా సురేష్ కమిటీ నుండి నూతన వస్త్రాలు ధరించి శిరస్సుపై స్వామివారి నైవేద్యం తీసుకురాగా 18మెట్లపై జ్యోతులు వెలిగిస్తూ స్వామివారికి నైవేద్యం సమర్పించగా శరణు ఘోషతో మాలధర స్వాములకు భక్తులకి మహాప్రసాద నైవేద్యం వితరణ చేశారు. ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి చింతల కమలాకర్ రెడ్డి, కోశాధికారి దొడ్డ రవీందర్ గుప్తా, మాదారపు చంద్రశేఖరం, శ్రీరాం ఈశ్వరయ్య, బండారిపల్లి చెంచారావు, పాలకుర్తి శ్రీనివాస్, వజినేపల్లి శ్రీనివాస్, శింగిరికొండ వేణుగోపాల్, పిన్న రామనాథం, దొడ్డ వేణు, మల్యాల రాజు, శ్రీరాముల శంకరయ్య, ఆలయ కమిటీ బృందం తదితరులు పాల్గొన్నారు.

## నర్సంపేట వార్త

నర్సంపేట,నల్లబెల్లి,చెన్నారావుపేట, దుగ్గొండి, నెక్కొండ, ఖానాపురం

# స్థానిక సంస్థల ఎన్నికల్లో గౌడకులస్తులు సత్తాచాటాలి

-మోకుదెబ్బ రమేష్‌గౌడ్‌పిలుపు

నల్లబెల్లి, డిసెంబర్ 13, ప్రభాతవార్త



రాభోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో పాల్గొని విజయం సాధించి గౌడ కులస్తులు తమ సత్తా చాటాలని గౌడ జన హక్కుల పోరాట సమితి మోకుదెబ్బ స్టేట్ వర్కింగ్ ప్రెసిడెంట్ అనంతుల రమేష్‌గౌడ్‌పిలుపునిచ్చారు. నల్లబెల్లి మండల కేంద్రంలోని శ్రీకంఠమహేశ్వర ఆలయం ఆవరణంలో మోకుదెబ్బ మండల కమిటీ సమావేశం శుక్రవారం జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన మోకుదెబ్బ రమేష్‌గౌడ్ మాట్లాడుతూ గౌడ కులస్తులు రాజకీయాలకు అతీతంగా తమ సమస్యల పరిష్కారం కోసం ఐక్యత చాటాల్సిన అవసరం ఎంతైన ఉందన్నారు. ఎన్నికల సమయంలో కుల సంఘం నిర్ణయానికి కట్టుబడి తమ సామాజిక అభ్యర్థులను గెలిపించుకోవాలని సూచించారు. మండలంలోని అన్ని గ్రామాలలో మెజారిటీ కులస్తులు గౌడ సామాజిక వర్గం ఉంటుంది కాబట్టి అగ్ర వర్ణాల ఉచ్చులో పడకుండా మన ఓట్లు మనమే వేయించుకోవాలన్నారు. సర్పంచ్, ఎంపిటిసి, జడ్పిటిసి, ఎంపిపి, సొసైటి ఎన్నికల్లో మెజారిటీ స్థానాలు గెలిపించుకొని సర్దార్ సర్వాయిపాపన్న పోరుషాన్ని గౌడకులస్తులు చూపెట్టాలని రమేష్‌గౌడ్ తెలిపారు. ఈ కార్యక్రమంలో మోకుదెబ్బ జిల్లా అధ్యక్షులు గోపగాని వెంకట్‌గౌడ్, రాష్ట్ర కార్యదర్శి మద్దెల సాంబయ్య, జిల్లా కార్యదర్శి కొండి రాముగౌడ్, నాతి రాజేంద్రప్రసాద్, నల్ల రమేష్‌గౌడ్ తదితరులు ఆపల్గొన్నారు.

# సమస్యల పరిష్కారానికై ఇందిరా పార్క్ ముందు జరిగే ధర్నాను జయప్రదం చేయండి

-జీఎంపిఎస్ జిల్లా కార్యదర్శి పరికి మధుకర్

నర్సంపేట, డిసెంబర్ 13, ప్రభాతవార్త

గొల్లకురుమల సమస్యల పరిష్కారానికై ఇందిరా పార్క్ ముందు నిర్వహించే ధర్నాను జయప్రదం చేయాలని గొర్రెలు,మేక పెంపకందార్ల సంఘం వరంగల్ జిల్లా కార్యదర్శి పరికి మధుకర్ అన్నారు. శుక్రవారం వరంగల్ జిల్లా నర్సంపేట మండలంలోని గురజాల,లక్నపల్లి,రాజపల్లి గ్రామాలకు ఇందిరా పార్క్ ముందు నిర్వహియు ధర్నాకు సంబంధించిన కరపత్రాలను గొర్రెల పెంపకందారుల సొసైటీ అధ్యక్షులకు అందించారు. అనంతరం ముగ్దుంపురం గ్రామంలో నిర్వహించిన శ్రీబీరన్న గొర్రెల పెంపకందార్ల సొసైటీ సమావేశానికి జిల్లా కార్యదర్శి పరికి మధుకర్ ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ గొల్లకురుమల,గొర్రెల కాపర్ల సమస్యలు పరిష్కరించడంలో ప్రభుత్వం విఫలమైందని ఆయన అన్నారు.



# భవన నిర్మాణ రంగ కార్మిక సమస్యలు పరిష్కరించాలి

*భూపాలపల్లి, డిసెంబర్ 13, ప్రభాతవార్త*




భూపాలపల్లి కలెక్టరేట్ కార్యాలయం ముందు తెలంగాణ రాష్ట్ర బిల్డింగ్ కన్స్ట్రక్షన్ వర్కర్స్ యూనియన్ ఏఐటియుసి ఆధ్వర్యంలో ధర్నా నిరసన కార్యక్రమం చేపట్టడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా బిల్డింగ్ కన్స్ట్రక్షన్ వర్కర్స్ యూనియన్ ఏఐటియుసి జిల్లా ప్రధాన కార్యదర్శి కుడుదుల వెంకటేష్ హాజరై ప్రసంగించారు. జయశంకర్ భూపాలపల్లి జిల్లాలో భవన నిర్మాణ రంగంలో రిజిస్టర్ నమోదు ఉన్న కార్మికులు సుమారుగా 40,000 మంది పైచిలుకగా కార్మిక వర్గం జిల్లాలో వివిధ పనుల నిర్వహిస్తూ వారి కుటుంబాలను పోషించుకోవడం జరుగుతుందన్నారు ఇటుక బట్టి తదితర రంగాలలో పనిచేస్తరాష్ట్రవ్యాప్త కార్యక్రమంలో భాగంగా నేడు జయశంకర్ భూపాలపల్లి జిల్లా కలెక్టర్ కార్యాలయం ముందు ధర్నా నిరసన కార్యక్రమం తెలియజేసి కార్మికులకు సంబంధించిన సమస్యల మెమోరండాన్ని ఏ ఎల్ ఓ అసిస్టెంట్ లేబర్ ఆఫీసర్ భూపాలపల్లి గారికి సమర్పించడం జరిగింది. భవన నిర్మాణంలో పనిచేస్తున్న కార్మికులకు ప్రమాదంలో మరణిస్తే యాక్సిడెంట్ 10 లక్షల ప్రమాద బీమా సాధారణ మృతి చెందితే 5 లక్షల ప్రమాద బీమా కార్మికుల ఆడపిల్లల వివాహ కానుక ప్రస్తుతి సౌకర్యాలకు ఒక లక్ష చొప్పున రూపాయల కేటాయించి ఇవ్వాలని అంగవైకల్యం చెందితే కాలు చెయ్యి విరిగినచో ఐదు లక్షల రూపాయలు మెడికల్ బెనిఫిట్ కింద ఇవ్వాలని పోలీస్ ఎఫ్ఐఆర్ తో గెజిటెడ్ సంతకాలతో సంబంధం లేకుండా కుటుంబ సభ్యుల వివరాల పట్టిక సర్టిఫికెట్లు పొందుపరచకుండా ఎలాంటి షరతులు లేకుండా క్లైములు తక్షణం అమలు చేయాలని పెండింగ్లో ఉన్న వివాహ కానుక ప్రస్తుత సౌకర్యం ప్రమాదం డెత్ లాంటి క్లైముల డబ్బులు తక్షణమే వేయాలని కార్మికుల నామిని పిల్లల వివరాలు తప్పులు దొర్లినచో ఏ ఎల్ ఓ లకే నమోదు చేసే అధికారం ఇవ్వాలని అలాగే ఆఫీసులో కార్మిక వర్గ యూనియన్ల నాయకులకు మాత్రమే ప్రాధాన్యత కల్పించాలని పైరవీకార్ల దందాలు ఆగడాలను ఉన్నతాధికారులు అరికట్టాలని ఆయన డిమాండ్ చేశారు. విధంగా లేబకార్మిక శాఖ కార్యాలయాల్లో ఖాళీగా ఉన్న పోస్టులను భర్తీ చేయాలని ఆధార్ లింకు రిస్టోరేషన్ గెజిటివ్ అటాచ్డ్ రేషన్ కార్డు వంటి నిబంధనలను రద్దు చేయాలని అడ్డాల వద్ద అన్నపూర్ణ క్యాంటీన్ కేంద్రాలు మూత్రశాలలు రెస్ట్ షెడ్లు నిర్మించి ఇవ్వాలని జిల్లా వాపితంగా అన్ని మండల కేంద్రాలలో కార్మిక వర్గ ప్రయోజనం కోసం అడ్డాలను ఏర్పాటు చేయాలని వారు మీమ్మ రంగంలో పేర్కొని ప్రభుత్వానికి కార్మికులతో కూడిన మెమోరండం సమర్పించడం జరిగింది ఈ కార్యక్రమంలో రాష్ట్ర కౌన్సిల్ మెంబర్ మహిళా విభాగం బండారి లావణ్య ,శ్రీపతి ,వసంత ,అనిత రాధా లక్ష్మి కొండపర్తి ఇస్తారి ,కానీ రవి, రమేషు, రేవల్లి శ్రీనివాస్, అంకం రాజబాబు, లేతకరి శ్రీనివాస్, లేతకారి తిరుపతి , సారయ్య ,రాజన్న, రేవెల్లి అశోక్, రమేష్ ,శ్రీనివాస్ ,పోలం లక్ష్మయ్య, దుర్గరాజు, పూల శ్రీను తదితరులు పాల్గొన్నారు

## హాస్పిటల్‌లో చికిత్స పొందుతున్న అమ్మాయికి జయశంకర్ ఫౌండేషన్ ఆర్థిక సాయం

*భూపాలపల్లి రూరల్, డిసెంబర్ 13, ప్రభాతవార్త:*




భూపాలపల్లి జిల్లా కేంద్రంలోని శాంతినగర్ కు చెందిన మాట్ల లక్ష్మి గారిది నిరుపేద కుటుంబం కావడంతో భూపాలపల్లి లోని అంబేద్కర్ బొమ్మ దగ్గర పండ్ల షాప్ నడిపించుకుంటూ ఇంటిని పోషించుకుంటుంది దురదృష్టవశాతం ఇటీవల తన కూతురు ఆకాంక్ష కి లివర్ మరియు ఊపిరితిత్తులు చెడిపోవడంతో హైదరాబాదులోని ఓ హాస్పిటల్ లో చేర్చడం జరిగింది ఆకాంక్ష వైద్యానికి చాలా ఖర్చవుతుందని డాక్టర్లు చెప్పడంతో వారిది నిరుపేద కుటుంబం కావడంతో వారి దగ్గర వైద్యానికి డబ్బులు లేకపోవడంతో వారి కూతురు ప్రాణాలని కాపాడాలని దాతల సహకారం కోరడంతో విషయం తెలుసుకున్న ప్రొఫెసర్ జయశంకర్ ఫౌండేషన్ చైర్మన్ అయిలి మారుతి వారి ఇంటికి వెళ్లి వారి కుటుంబాన్ని పరామర్శించి వారి కూతురు వైద్యానికి ఐదు వేల రూపాయల ఆర్థిక సహాయం అందించడం జరిగింది అలాగే వారి కుటుంబానికి అన్ని విధాలుగా అండగా ఉంటామని భరోసా కల్పించారు. జయశంకర్ ఫౌండేషన్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రత్యేక అలంకరణలో దుర్గామాత అమ్మవారు

*భూపాలపల్లి టౌన్, డిసెంబర్ 13, ప్రభాతవార్త:*



మార్గశిర మాసం రెండవ శుక్రవారం సందర్భంగా భూపాలపల్లి మున్సిపాలిటీలోని కేటీకే ఓసి టు దుర్గాదేవి ఆలయంలో ఆలయ పూజారి ముప్పిడొజు లక్ష్మణాచారి అమ్మవారిని ప్రత్యేక అలంకరణలు మరియు పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మున్సిపాలిటీలోని ప్రజలు వందలాది సంఖ్యలో వచ్చి అమ్మవారిని దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ఆలయ అర్చకుడు లక్ష్మీనాచారి మాట్లాడుతూ భక్తులు కోరుకున్న కోరికలు తీర్చే అమ్మవారిగా దుర్గామాత అమ్మవారు కేటీకే ఓసి 2 లో కొలువై ఉన్నారు. జిల్లా ప్రజలు దుర్గాదేవి భక్తులు అధిక సంఖ్యలో వచ్చి రోజు జరిగే పూజా కార్యక్రమాల్లో పాల్గొని అమ్మవారి కృపకు పాత్రులు కావాలని తెలిపారు.

## ఏఐటీయూసీ సెక్రటరీ జనరల్ కు వినతిపత్రం

*కోల్ బెల్ట్, డిసెంబర్ 13, ప్రభాతవార్త*



సింగరేణి కాలరీస్ ఎస్సీ ఎస్టీ ఉద్యోగస్తుల సంక్షేమ సంఘం వ్యవస్థాపక ఉపాధ్యక్షులు ఎం.వి రావు గారి ఆధ్వర్యంలో కలవడం జరిగినది . సింగరేణిలో ఎస్సీ ఎస్టీలకు ఇచ్చేటువంటి ప్రమోషన్ విషయంలో వినతి పత్రం ఇవ్వడం జరిగినది. సింగరేణి ఎస్సీ ఎస్టీ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఏఐటియుసి ప్రధాన కార్యదర్శి కొరిమి రాజ్ కుమార్ కలిసి సింగరేణిలో ఎస్సీ ఎస్టీలకు ప్రమోషన్స్ ఇవ్వాలని దానికోసం సింగరేణి యాజమాన్యంతో మాట్లాడి దానికి సంబంధించినటువంటి సర్క్యులర్ ను వెంటనే విడుదల చేయించవలసిందిగా కోరడమైనది. బ్రాంచి వైస్ ప్రెసిడెంట్ గడిపే చక్రపాణి, బ్రాంచ్ సెక్రటరీ మండల శ్రీనివాస్ డి.సంజీవరావు , కొచర్ల రవి, కె.శ్రీనివాస్ లు ఇతర ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

## ప్రజలకు ఎల్లవేళలా అందుబాటులో ఉండాలి

### నూతన మెడికల్ ఆఫీసర్ వినయ్ భాస్కర్

*మల్హార్ రావు, డిసెంబర్ 13, ప్రభాతవార్త*



మండల కేంద్రమైన తాడిచర్ల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నూతన మెడికల్ ఆఫీసర్ గా డాక్టర్ వినయ్ భాస్కర్ శుక్రవారం బాధ్య తలు స్వీకరించారు.ఈ సందర్భంగా డి డి ఓ డాక్టర్ సందీప్ మరియు మెడికల్ ఆఫీసర్ డాక్టర్ రాజు ఆధ్వర్యంలో సిబ్బంది పూల బొకేతో ఘనంగా స్వాగతం పలికారు.అనంతరం ప్రస్తుతం నిర్వహిస్తున్న వివిధ కార్యక్రమాలపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మెడికల్ ఆఫీసర్ మాట్లాడుతూ ప్రజలకు ఎల్లవేళలా అందుబాటులో ఉండాలని మరియు సమయపాలన పాటించాలని సిబ్బందికి సూచించారు.కార్యక్రమంలో ఆసుపత్రి సిబ్బంది, ఏఎన్ఎంలు మరియు ఆశా వర్కర్లు పాల్గొన్నారు.




## సిఐటియు ఆధ్వర్యంలో కార్మికుల సంతకాల సేకరణ


*కోల్ బెల్ట్, డిసెంబర్ 13, ప్రభాతవార్త*



భూపాలపల్లి ఏరియా కేటీకే1 ఇంక్లైన్ గని ఆవరణలో శుక్రవారం సింగరేణి కాలరీస్ ఎంప్లాయిస్ యూనియన్ (సిఐటియు) భూపాలపల్లి బ్రాంచ్ కార్యదర్శి కంపేటి రాజయ్య ఆధ్వర్యంలో కార్మికుల సంతకాల సేకరణా కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా రాజయ్య మాట్లాడుతూ పోరాటాల సంఘం సిఐటియు ఆధ్వర్యంలో కార్మికుల చిరకాల వాంఛ సొంతింటి కల సాకారం కోసం , కార్మికుల పెండింగ్ సమస్యల పరిష్కారం కోసం సింగరేణి వ్యాప్తంగా కార్మిక సంతకాల సేకరణ కార్యక్రమం చేపట్టామన్నారు. సొంతింటి పథకం ద్వారా కార్మికునికి వెసులుబాటు కల్పిస్తే పెర్క్స్ మీద ఇన్కమ్ టాక్స్ కోల్ ఇండియా లో ఇచ్చినట్లు సింగరేణిలో ఇవ్వాల్సిన అవసరం లేదని తద్వారా సంస్థకు ప్రతి కార్మికుని పేరిట 4000 లో నుండి 6000 ల రూపాయల ఆదా అవుతుందన్నారు. మెయింటెనెన్స్, కంపెనీ మున్సిపాలిటీలకు కట్టే పన్ను, క్వార్టర్లకు కాపలా ఉండే గార్డ్స్ జీతం ఆదా అవుతాయని తెలిపారు. సింగరేణి వ్యాప్తంగా 50వేల క్వార్టర్లు ఉన్నాయని వాటిలో మెజార్టీ క్వార్టర్లు 40 సంవత్సరాలు పైబడినవేనని, అవి ఇంజనీరింగ్ లెక్కల ప్రకారం నివాసయోగ్యం కావని, అందులో అవన్నీ కూడా సింగిల్ బెడ్ రూమ్ కాబట్టి, వాటిని కూల్చి నూతన క్వార్టర్లు కట్టాలన్న కోట్ల రూపాయల ఖర్చవుతుందని, అవి కూల్చి ప్రతి కార్మికునికి 250 గజాల స్థలం, 30 లక్షల రూపాయల వడ్డీ లేని రుణం ఇవ్వడం ద్వారా యాజమాన్యానికి చాలావరకు మిగులుబాటు కలగడంతో పాటు కార్మికునికి సర్వీసులో ఉండగానే సొంత ఇల్లు ఏర్పాటు అవుతుందని వివరించారు. నూతనంగా నిర్మించిన క్వార్టర్లు ప్రస్తుత నివాసం ఉంటున్న వారి పేర్ల మీదకు బదలాయించడం వల్ల పైన వివరించిన మిగులు వాటి సంస్థ కలుగుతుందని అన్నారు. ఈ సంతకాల ప్రతులన్నీ సంస్థ సీఎంఎండికి, ముఖ్యమంత్రికి పంపించడం జరుగుతుందన్నారు.

## కేటీకే ఓసిపి త్రీ ప్రాజెక్టులో బహుశాఖ సమావేశం విజయవంతంగా నిర్వహణ

*కోల్ బెల్ట్, డిసెంబర్ 13, ప్రభాతవార్త*



కేటీకే ఓసి త్రీ ప్రాజెక్టులో బహుశాఖ సమావేశం ఘనంగా నిర్వహించబడింది. ఈ సమావేశానికి కన్వీనర్ కవింద్ర అధ్యక్షత వహించారు. సంస్థ అభివృద్ధికి మరియు సుస్థిరతకు ప్రాధాన్యతను ఇస్తూ, ఈ సమావేశంలో అన్ని విభాగాల విభాగాధిపతులు పాల్గొన్నారు. అదేవిధంగా అన్ని స్థాయిల ఉద్యోగులు, అధికార వర్గం కూడా పాల్గొన్నారు. సమావేశంలో ప్రాజెక్టు ప్రస్తుత పరిస్థితి, ప్రతి విభాగంలోని ప్రగతి మరియు భవిష్యత్ లక్ష్యాలపై సమగ్ర చర్చ జరిగింది. అధికారులు తమ విభాగాల్లోని ప్రస్తుత పరిస్థితులను వివరించి, సంస్థను మరింత బలోపేతం చేయడం కోసం ఉత్పత్తి పెంపు మార్గాలను చర్చించారు. సంస్థలో ఉపకరణాల సమర్థవంతమైన వినియోగం, ప్రణాళికాబద్ధత, నూతన సాంకేతికత ప్రోత్సాహం, మరియు రక్షణ చర్యలు కీలకమని అభిప్రాయపడ్డారు. ఈ సందర్భంగా ఉద్యోగులు, అధికారులు సంస్థను భవిష్యత్ తరాలకు భద్రంగా అందించడమే తమ ప్రధాన లక్ష్యంగా ప్రకటించారు. సమస్యలను పరిష్కరించడంలో సమగ్ర దృష్టితో పనిచేసేందుకు ప్రతి ఒక్కరూ ముందుకు రావాలని నిర్ణయించారు. సమావేశం చివరలో, సంస్థకు సంబంధించిన సవాళ్లు, అవకాశాలు, మరియు విజయాలపై చర్చించడమే కాకుండా, ప్రతి ఉద్యోగి మరియు అధికారి వారి పాత్రకు సంబంధించి బాధ్యతను స్వీకరించాలని పిలుపునిచ్చారు. సమన్వయంతో పనిచేసినప్పుడు మాత్రమే మెరుగైన ఫలితాలు సాధ్యమవుతాయని ప్రతిజ్ఞ చేశారు.

# మీ భవిష్యత్తు మీపైనే ఆధారపడి ఉంది

-కష్టపడి చదివి ఉన్నతస్థాయికి ఎదాగాలి

-సైబర్ క్రైమ్ పట్ల అవగాహన కలిగి ఉండాలి

-మహబూబాబాద్ రూరల్ సిఐ సర్వయ్య



*మహబూబాబాద్,డిసెంబర్13,ప్రభాతవార్త:* విద్యార్థులు ప్రతి ఒక్కరు కష్టపడి చదువాలని మీ భవిష్యత్తు మీపైనే ఆధారపడి ఉందని మహబూబాబాద్ రూరల్ సిఐ సర్వయ్య అన్నారు. శుక్రవారం మున్సిపాలిటిపరిధిలోని జమాండ్లపల్లి జెడ్పిహెచ్ఎస్ పాఠశాలలో హెచ్.ఎం వెంకటేశ్వర్లు అధ్యక్షతన ఏర్పాటు చేసిన అవగాహన సదస్సులో వారు పాల్గొని మాట్లాడుతూ ప్రతి ఒక్కరు సైబర్ క్రైమ్ పట్ల అవగాహన కలిగి ఉండాలని సూచించారు. విద్యార్థులు 20సంవత్సరాలు కష్టపడి చదివి ఉన్నత కొలువు సాదించడం ద్వారా ఆ తర్వాత జీవితాంతం కుటుంబ సభ్యులతో ఆనందంగా గడపవచ్చాన్నారు. అదేవిధంగా విద్యార్థులు మీకు ఇష్టమైన క్రీడలను ఎంచుకొని వాటిపై దృష్టిసారించి క్రీడా రంగంలో ప్రతిభ కనబర్చాలన్నారు. విద్యార్థులు మీరు ఏ రంగం ఎంచుకున్న అంకితభావంతో పనిచేసి భావితరాలకు ఆదర్శంగా నిలువాలన్నారు. ముఖ్యంగా బాలికలు అపరిచిత వ్యక్తుల పట్ల అప్రమత్తంగా ఉండాలన్నారు. విద్యార్థులు ప్రతి తరగతిలో ఒకరితో ఒకరు పోటీపడి చదివాలన్నారు. సోషల్‌మీడియాలో తమ ఫోటోలను అప్‌లోడ్ చేయవద్దని సూచించారు. విద్యార్థులు మీ గురువులు చెప్పిన పాఠాలను శ్రద్ధగా విని మంచి ఫలితాలు సాదించి పాఠశాలకు, ఉపాద్యాయులకు, తల్లిదండ్రులకు, మీ గ్రామానికి పేరు తీసుకరావాలని కోరారు. ఈ కార్యక్రమంలో రూరల్ ఎస్సై దీపిక, ఉపాద్యాయ బృందం, కానిస్టేబుల్ సంపత్, విద్యార్థులు పాల్గొన్నారు.

# బయ్యారంలో ఉక్కుఫ్యాక్టరీ నెలకొల్పాల్సిందే

-ఉక్కుపరిశ్రమ సాధన

కమిటీ కన్వీనర్ గౌని ఐలయ్య



*బయ్యారం,డిసెంబర్13,ప్రభాతవార్త:* రాష్ట్ర విభజనలో ఇచ్చిన హామి మేరకు బయ్యారంలో ఉక్కు ఫ్యాక్టరీ ఏర్పాటు చేయాల్సిందేనని బయ్యారం ఉక్కు పరిశ్రమ సాధన కమిటీ కన్వినర్ గౌని ఐలయ్య అన్నారు. శుక్రవారం ఆయన మాట్లాడుతూ కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి బయ్యారంలో ఉక్కుపరిశ్రమ స్థాపన సాధ్యం కాదని చెప్పడం హస్యాస్పదంగా ఉందన్నారు. విభజన చట్టంలో నాడు ముడి ఖనిజ నిల్వల ప్రస్తావనే రాలేదన్నారు. ఉక్కుపరిశ్రమ స్థాపనకు, ఖనిజ నిల్వలకు సంబందం లేదన్నారు. 600కిలోమీటర్ల దూరంలో ఉన్న చత్తీస్‌ఘడ్ నుండి ముడి ఇనుప ఖనిజాన్ని, 400కిలోమీటర్ల దూరంలో ఉన్న బయ్యారం సమీపంలోని మాదారం నుండి డోలమైట్‌ను, భద్రాద్రి నుండి బొగ్గును తీసుకెళ్లి విశాఖపట్నం ఉక్కుపరిశ్రమ లక్షల కోట్లు గడిస్తుందన్నారు. అన్ని వనరులు ఉన్న బయ్యారంలో ఉక్కుపరిశ్రమను సాకులతో ఎగవేయడానికి కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం చూస్తుందన్నారు. అందులో భాగమే కిషన్‌రెడ్డి ప్రకటన అన్నారు. విభజన చట్టంలో పెర్కొన్న విధంగా బయ్యారంలో ఉక్కుఫ్యాక్టరీ నిర్మాణంకై కృషిచేయాల్సిన కిషన్‌రెడ్డి సాధ్యం కాదని ప్రకటించడం బాధ్యతారాహిత్యం అన్నారు. చట్టప్రకారం బయ్యారం ఉక్కుపరిశ్రమను నిర్మించాల్సిన బాధ్యత కేంద్రప్రభుత్వంపై ఉందన్నారు. ఇలాగే సాకులు చెబుతూ తప్పించుకోవాలిని చూస్తే తగిన ముల్యం చెల్లించక తప్పదన్నారు.

# గిరిజన సంఘం ఆధ్వర్యంలో ఇంటింటి సర్వే



*కురవి,డిసెంబర్13,ప్రభాతవార్త:* ప్రజల సమస్యలు అధ్యయనం చేయడానికై గిరిజన సంఘం ఆధ్వర్యంలో శుక్రవారం మండలంలోని నల్లెల శివారు సూర్యతండాలో ఇంటింటి సర్వే నిర్వహించారు. ఈ సందర్భంగా నాయకులు గిరిజన సంఘం నాయకులు మాట్లాడుతూ తండాల్లో వీదిలైట్లు లేవని, వికలాంగులకు, వృద్దులకు, పెన్షన్‌లు రాక ఇబ్బందులు పడుతున్నారన్నారు. రైతురుణమాఫి కాలేదని తండావాసులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారని తెలిపారు. వెంటనే రాష్ట్ర ప్రభుత్వం గత ఎన్నికల్లో ఇచ్చిన హామిలను అమలు చేయాలని డిమాండ్ చేశారు.

# జేవిఆర్ ఉద్యాన పరిశోధన స్థానంను సందర్శించిన శాస్త్రవేత్తలు



*మహబూబాబాద్ అగ్రికల్చర్,డిసెంబర్13,ప్రభాతవార్త:* శ్రీకొండా లక్ష్మణ్ తెలంగాణ ఉద్యాన విశ్వవిద్యాలయ వైస్ చాన్స్‌లర్ డాక్టర్ దండ రాజిరెడ్డి శుక్రవారం మల్యాలలోని జేవిఆర్ ఉద్యాన పరిశోధన స్థానంను సందర్శించారు. ఈ పర్యటనలో భాగంగా పరిశోధన స్థానంలో జరుగుతున్న పరిశోధనల గురించి, వాటి ఫలితాల గురించి క్షున్నంగా పరిశీలించి తగు సూచనలు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మల్యాలలో పండిస్తున్న సపోటా రకాలకు కాలిపత్తి, క్రికెట్ బాల్, పాల అనే మూడు రకాలకు రాష్ట్రవ్యాప్తంగా ఎంతో డిమాండ్ ఉందన్నారు. మల్యాల పరిశోధన స్థానం నుండి అలహాబాద్ సఫేదా జామరకం, కరొండి రకానికి రాష్ట్రవ్యాప్తంగా మంచి డిమాండ్ ఉందని తెలిపారు. మల్యాల పరిశోధన సిబ్బందితో పలు అంశాలపై చర్చించారు. ఆదర్శ రైతు బోడ సుందర్ పండిస్తున్న మిరపతోటను సందర్శించారు. రైతులందరు కూరగాయాలు సాగుచేసేటప్పుడు సమగ్ర సస్యరక్షణ చర్యలను పాటించాలని, క్రమం తప్పకుండా జీవన ఎరువులు, జిగురు అట్టలు, సమగ్ర నీటి యాజమాన్యం పాటిస్తే చీడపీడలను అరికట్టి రైతుల ఆధాయాన్ని పెంచవచ్చని సూచించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ లక్ష్మినారాయణ, కత్తుల నాగరాజు, జిల్లా ఉద్యాన,పట్టుపరిశ్రమ అధికారి జినుగు మరియన్న, ఆదర్శ రైతులు కృష్ణారెడ్డి, జయపాల్‌రెడ్డి, మల్యాల కళాశాల డీన్ డాక్టర్ చీనా నాయక్, ఆదర్శ రైతులు, పరిశోధానా స్థానం సిబ్బంది పాల్గొన్నారు.

## మహబూబాబాద్ వార్త

మహబూబాబాద్, మరిపెడ, కురవి, గార్ల, బయ్యారం

# టిపిటిఎఫ్ ఆధ్వర్యంలో ప్రభుత్వానికి మెమోరాండం

*మహబూబాబాద్ రూరల్,డిసెంబర్13,ప్రభాతవార్త:*



రాష్ట్రంలో ప్రభుత్వం ఏర్పడి సంవత్సరం పూర్తి అయినా విద్యా రంగానికి ఇచ్చిన హామిలు నెరవేర్చలేదని ఆ హామిలను గుర్తుచేస్తూ శుక్రవారం టిపిటిఎఫ్ ఆధ్వర్యంలో జిల్లా కలెక్టర్ ప్రభుత్వ ప్రధాన కార్యదర్శికి మెమోరండం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎన్నికల మెనిఫెస్టోలో ఉపాద్యాయులకు ఇచ్చిన హామి మేరకు రెండు సంవత్సరాలుగా పెండింగ్‌లో ఉన్న అన్నిరకాల బిల్లులను సత్వరమే విడుదల చేయాలన్నారు. జి.వో 317వల్ల స్థానికత కోల్పోయిన వారిని వెంటనే సొంత జిల్లాలకు పంపాలని, పెండింగ్‌లో ఉన్న డిఏలను విడుదల చేయాలని అన్నారు. అధికారంలోకి వచ్చిన ఆరు నెలల్లోనే అమలు చేస్తామన్న సిపిఎస్ రద్దును ఇప్పటికైనా చేయాలన్నారు. విద్యారంగానికి 15శాతం నిధులు కేటాయించి పాఠశాలల బలోపేతానికి కృషిచేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో టిపిటిఎఫ్ జిల్లా అధ్యక్షుడు బలాష్టి రమేష్, ప్రధాన కార్యదర్శి విష్ణువర్ధన్‌రెడ్డి, మైస శ్రీనివాస్, చుంచు శ్రీశైలం, ఉపాధ్యక్షుడు బొల్లం శ్రీనివాస్, సోమ విష్ణువర్ధన్, రాచకొండ ఉపేందర్, శ్రీనివాస్, బిక్షపతి, రామలింగారెడ్డి, యాకయ్య, వెంకటేశ్వర్లు, బాబురావు, విజయరాజ్, కార్తీక్, రఫిక్, నరేష్, చంద్రమౌళి, ప్రకాశం తదితరులు పాల్గొన్నారు.

# కురవి ఆలయ చైర్మన్‌గా రవీందర్‌రెడ్డి

-ఆలయ నూతన పాలకవర్గం ప్రమాణస్వీకారం

*కురవి,డిసెంబర్13,ప్రభాతవార్త:*



మహబూబాబాద్ జిల్లాలోని కురవి మండల కేంద్రంలో ఉన్న భద్రకాళి సమేత వీరభద్రస్వామి ఆలయలో పాలకమండలి ప్రమాణస్వీకారం శుక్రవారం దేవాదాయ శాఖ ఇన్‌స్పెక్టర్ ఆర్.సమత నేతృత్వంలో, ఆలయ కార్యనిర్వహణ అధికారి సత్యనారాయణ ఆధ్వర్యంలో అట్టహాసంగా నిర్వహించారు. ఆలయ చైర్మన్‌గా కొర్ను రవీందర్‌రెడ్డి, పాలక మండలి సభ్యులుగా బాలగాని శ్రీనివాస్, ఉప్పలయ్య, సంజీవరెడ్డి, జనార్ధన్‌రెడ్డి, రజిత, బిక్షపతి, గణేష్, సత్యనారాయణ, సక్రు, సోమ్లు, శ్రీను, వెంకటేష్‌గౌడ్, మల్లిఖార్జున్‌లను ప్రమాణస్వీకారం చేశారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ సుధాకర్, కాంగ్రెస్ మండపార్టీ అధ్యక్షుడు అంబటి వీరభద్రంగౌడ్, నారాయణ రాజేందర్‌కుమార్, కాలం రవీందర్‌రెడ్డి, సురేందర్, ఆనందం, వీరభద్రం, వీరన్న, నాగరాజు, లచ్చయ్య, దడిగల శరత్, నజీర్, నాగన్న, వెంకన్న, ఉపేందర్, కృష్ణారెడ్డి, మల్లయ్య, దిలీప్, జనార్ధన్, బంబి వెంకటరెడ్డి, గార్లపాటి వెంకటరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# మెటా ఆటో ఎక్స్పో ప్రారంభం



*మహబూబాబాద్ టౌన్,డిసెంబర్13,ప్రభాతవార్త:* మహబూబాబాద్ మున్సిపాలిటి పరిధిలో కాకతీయ టయోటా ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన మెగా ఆటో ఎక్స్ఫో కార్యక్రామాన్ని శుక్రవారం మార్కెట్ కమిటీ మాజీ డైరెక్టర్ మంగళంపల్లి కన్న జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. ఆయన వెంట అంబాల సాయికుమార్, కంపెనీ సిబ్బంది పాల్గొన్నారు.

# తెగిన కాలువకు మరమత్తులు చేపట్టాలి : సిపిఎం

నెల్లికుదురు,డిసెంబర్ 13,(ప్రభాతవార్త)

తెగిన ఎస్సారెస్పీ కాలువకు మరమత్తులు చేసి రైతుల పంటలకు నీరందించాలని సిపిఎం జిల్లా కార్యదర్శి గునిగంటి రాజన్న అన్నారు. శుక్రవారం రైతుల ఇంటింటి సర్వేలో భాగంగా సిపిఎం బృందం బొల్లికొండ నుండి వచ్చే డిబిఎం 48నుండి 10అర్ఎం చిన్ననాగారం వచ్చే సాగునీరందించే కాలువ తెగినచోట పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...దాదాపు కాలువ 2ఖండాల లోతుతో 2వందల మీటర్ల వరకు



దెబ్బతిందన్నందున రైతులకు సాగునీరు అందకపోవడంతో పంటలనే నమ్ముకున్న నెల్లికుదురు, రామన్నగూడెం, మదనతుర్తి, మర్రిక్రుంట తండకు చెందిన రైతు కుటుంబాలు ఆర్థికంగా నష్టపోతున్నాయని, తక్షణమే ప్రభుత్వం స్పందించి అధికారులు యుద్ధప్రతిపాదికన చర్యలు చేపట్టి యాసంగి పంటకు నీరందరించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో రైతులు రవి, ప్రవీణ్, పాన్య, బిచ్యా, శ్రీను, లక్ష్మతి, సైదులు, బాబుగౌడ్, యాకన్న, నర్సయ్య తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ చేనేత ఐక్యవేదిక రాష్ట్ర కార్యదర్శిగా వెల్లండ వెంకటేశ్వర్లు

నర్సంపేట, డిసెంబర్ 13, (ప్రభాతవార్త)



తెలంగాణ చేనేత ఐక్యవేదిక రాష్ట్ర కార్యదర్శిగా నర్సంపేట పట్టణానికి చెందిన వెల్లండి వెంకటేశ్వర్లు నియమిస్తున్నట్లు ఐక్యవేదిక రాష్ట్ర అధ్యక్షులు రాపోలు వీర మోహన్ తెలిపారు. ఈ సందర్భంగా వెల్లండి వెంకటేశ్వర్లు మాట్లాడుతూ పద్మశాలి చేనేత కార్మికుల సమస్యల పరిష్కారం కోసం కృషి చేస్తున్న చేనేత ఐక్యవేదికకు ధన్యవాదాలు తెలిపారు. చేనేత ఐక్యవేదికలో తను ఒక భాగమైనందున సంతోషంగా ఉందని అన్నారు. తనపై బాధ్యత ఉంచి కార్యదర్శిగా నియమించినందుకు అధ్యక్షులు వీర మోహన్‌కు కృతజ్ఞతలు తెలిపారు. సాధ్యమైనంత వరకు చేనేత కార్మికుల సమస్యల పరిష్కారం కోసం పద్మశాలి బిడ్డగా కృషి చేస్తానని అన్నారు. ఈ నెల 28వ తేదీన హైదరాబాద్ ధనుంజయ గార్డెన్‌లో జరిగు ప్రమాణ స్వీకార మహోత్సవానికి పద్మశాలీలు భారీగా తరలి వెళ్లాలని పిలుపునిచ్చారు.

## వ్యవసాయ రంగంలో స్వామినాథన్ కమిషన్ సిఫారసులు అమలు చేయాలి

**-అఖిలభారత ప్రగతిశీల రైతు సంఘం**

**రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కెచ్చల రంగారెడ్డి**

నర్సంపేట, డిసెంబర్ 13, (ప్రభాతవార్త)

దేశంలోని రైతాంగం పట్ల వ్యవసాయ రంగ అభివృద్ధి పట్ల కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలకు ఏ మాత్రం చిత్తశుద్ధి ఉన్న వ్యవసాయ రంగంలో సామినాథన్ కమిషన్ సిఫారసులను అమలు చేయాలని అఖిల భారత ప్రగతిశీల రైతు సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కెచ్చల రంగారెడ్డి, రాష్ట్ర సహాయ కార్యదర్శి చంద్రన్నలు ప్రభుత్వాలను డిమాండ్ చేశారు. శుక్రవారం నర్సంపేట డివిజన్ కేంద్రంలో ఏఐపికేఎస్ వరంగల్ జిల్లా కార్యవర్గ సమావేశం మైదంపాణి అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా కెచ్చల రంగారెడ్డి, చంద్రన్నలు మాట్లాడుతూ రాష్ట్రంలోని వరి ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో ఒక క్వింటల్ వరి ధాన్యానికి తరుగు పేరిట 5 నుండి 7కిలోల చొప్పున తీస్తూ రైతులను నిలువున దోచుకుంటున్న అరికట్టడంలో రాష్ట్రప్రభుత్వం సంబంధిత అధికారులు నిర్లక్ష్యం వహిస్తున్నారని పోడుభూమి పట్టాలు లేని రైతులు పండించిన వరి ధాన్యాన్ని కొనుగోలు చేయకుండా అనేక ఆంక్షలు విధిస్తూ పోడు రైతులను అనేక ఇబ్బందులకు గురి చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ సమావేశంలో ఏఐపికెఎస్ వరంగల్ జిల్లా ప్రధాన కార్యదర్శి చిర్ర సూరి, జిల్లా నాయకులు ధార లింగన్న, కత్తుల కొమురయ్య, గటికొప్పుల రవి, కుమార్, యాకన్న, మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.




## ఇచ్చిన హామిని ముఖ్యమంత్రి నిలబెట్టుకోవాలి

నల్లబెల్లి, డిసెంబర్ 13, (ప్రభాతవార్త)




గత సంవత్సరం సెప్టెంబర్ 13న అప్పటి పిసిసి అధ్యక్షుడు ప్రస్తుత తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ప్రభుత్వం అధికారంలోకి రాగానే టీచింగ్, నాన్‌టీచింగ్ ఉద్యోగులను రెగ్యూలర్ చేస్తానని ఇచ్చిన హామిని తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి వెంటనే అమలు చేయాలని ఆ సంఘం జేఏసీ గౌరవ జిల్లా అధ్యక్షుడు సుద్దాల ఆనందం డిమాండ్ చేశారు. శుక్రవారం టీచింగ్, నాన్‌టీచింగ్ ఉద్యోగుల దీక్షా శిబిరం 8వ రోజుకు చేరుకుంది. కస్తూర్బాగాంధీ బాలికల గురుకుల విద్యాలయం ఎంఆర్‌సి, స్కూల్ కాంప్లెక్ట్ పరిధిలో టీచింగ్, నాన్‌టీచింగ్ సిబ్బందిని కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రాగానే రెగ్యూలరైజేషన్ చేస్తానని ముఖ్యమంత్రి ఇచ్చిన హామిని వెంటనే నిలబెట్టుకోవాలని ఈ క్రమంలో ఏమైనా ఇబ్బందులు ఉన్నట్లయితే పేస్కేల్ వర్తింప చేయాలని ఆనందం పేర్కొన్నారు. లేని పక్షంలో రాష్ట్ర వ్యాప్తంగా జేఏసీ ఆధ్వర్యంలో ఉద్యమాన్ని ఉధృతం చేసి తమ హక్కులను సాధించుకుంటామని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో నల్లబెల్లి మండల అధ్యక్షులు ఉష, ప్రధాన కార్యదర్శి రవి, ప్రత్యేకాధికారి ఏ.సునిత, స్వప్న, శ్రీలత, రాజేందర్‌లతో పాటు 40మంది తాత్కాలిక ఉద్యోగులు పాల్గొన్నారు.

## పూర్వ విద్యార్థులు ఆర్థిక సహాయం



చెన్నారావుపేట,డిసెంబర్ 13, (ప్రభాతవార్త)

చెన్నారావుపేటలోని సిద్ధార్థ గురుకులం పూర్వ విద్యార్థులు బాధిత కుటుంబానికి ఆర్థిక సహాయం అందించారు. పాఠశాలకు చెందిన ఉపాధ్యాయుడు జగదీశ్వర్ ఇటీవల జరిగిన రోడ్డు ప్రమాదంలో చనిపోయిన విషయం తెలిసిందే. ఈ మేరకు 2005-2006 పదో తరగతి పూర్వ విద్యార్థులు ఉపాధ్యాయుని మృతి పట్ల విచారం వ్యక్తం చేశారు. తమవంతు సహాయంగా పాఠాలను నేర్పిన గురువు కుటుంబానికి అండగా నిలిచేందుకు ముందుకు వచ్చారు. తమ వంతు సహాయంగా వారి కుటుంబానికి 51,000 రూపాయలు అందించి మనోధైర్యాన్ని కల్పించారు. ఈ కార్యక్రమంలో నాటి పూర్వ ఉపాధ్యాయులు ఇంద్రసేనారెడ్డి, గణేష్, సదానందం, లక్ష్మణ్, పూర్వ విద్యార్థులు డాక్టర్ సందీప్, పృథ్వీ, శ్రావణ్, అశోక్, సుజిత్, సందీప్, రాకేష్, పూర్ణచందర్ తదితరులు ఉన్నారు.

# తొర్రూరు వార్త

## ఇందిరమ్మ ఇండ్ల సర్వే ప్రారంభం

ఇనుగుర్తి,డిసెంబర్ 13,(ప్రభాతవార్త)



ప్రజాపాలనలో భాగంగా రాష్ట్రప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకున్న ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి మండల కేంద్రంలో శుక్రవారం మండల ప్రత్యేక అధికారి కృష్ణవేణి, ఇంచార్జీ తహశీల్దార్ ఆకుల రవి సర్వేను ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ...ప్రభుత్వ ఆదేశాల ప్రకారం సొంత ఖాలిజాగ ఉండి అర్హులైన వారికి ఖచ్చితంగా ఇందిరమ్మ ఇండ్లను కేటాయించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో జిపి కార్యదర్శి లక్ష్మీకాంత్, ఇందిరమ్మ కమిటీ సభ్యులు కొణతం ప్రభాకర్, సలీమ్, గండు అజయ్, గ్రామపార్టీ అధ్యక్షులు గంజి రాజేందర్‌రెడ్డి, జిల్లా నాయకులు కట్టయ్య, బాబురావు, మురళి, రమేష్, రాములు, రామన్న, నారాయణ, వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

## వైకుంఠధామంలో కూలిన గద్దె నిర్మాణం చేపట్టాలి : సిపిఎం

నెల్లికుదురు,డిసెంబర్ 13,(ప్రభాతవార్త)




మండలంలోని నైనాల గ్రామ వైకుంఠధామం నిర్మాణం చేపట్టిన కాంట్రాక్టర్ సంబందిత పనులను సంపూర్ణంగా చేయలేదని, ఇటీవల కురిసిన భారీ వర్షాలకు వైకుంఠధామంలో గద్దె కూలినందున నిర్మాణం చేపట్టాలని సిపిఎం మండల నాయకులు పెరుమాండ్ల తిలక్‌బాబు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సిపిఎం ఇంటింటి సర్వేలో భాగంగా గ్రామంలోని వైకుంఠధామాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.....వైకుంఠధామంలో విద్యుత్ సౌకర్యం లేదని, విద్యుత్ సౌకర్యం కల్పించి విద్యుత్ మోటర్ అమర్చి వైకుంఠధామానికి వచ్చిన వ్యక్తులకు నీటి సౌకర్యం కల్పించాలన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం గ్రామకార్యదర్శి తోట నర్సయ్య, రామరాజు, సమ్మయ్య, వెంకన్న, యాకయ్య, వైవెంకన్న, లచ్చయ్య, నరసింహాచారీ తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్రస్థాయి పోటీలకు కంబాలపల్లి విద్యార్థి ఎంపిక

మహబూబాబాద్ రూరల్,డిసెంబర్13,(ప్రభాతవార్త)



జిల్లాలోని మాటేడులో జరిగిన జిల్లాస్థాయి గణితపోటీలో కంబాలపల్లి పాఠశాల విద్యార్థి వెంపటి విగ్నేశ్ ఇంగ్లీష్ మీడియం విభాగంలో తృతీయ స్థానం పొంది రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికైనట్లు కంబాలపల్లి పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎస్.రమేష్‌బాబు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పాఠశాల విద్యార్థులు వరుసగా మూడవసారి రాష్ట్రస్థాయి గణిత పోటీకి ఎంపిక అవడం పట్ల గైడ్ టీచర్ సతీష్‌కుమార్, గణిత ఉపాధ్యాయులు శ్రీధర్‌రెడ్డి, కాసం శ్రీనివాస్‌ను అభినందించారు. విష్ణువర్ధన్, ఉప్పలయ్య, సోహెన్‌బీ, తిరుపతి, సోమేశ్వర్, యూస్సీ, వెంకటేశ్వర్లు, మల్లారెడ్డి, కృష్ణమూర్తి తదితరులు పాల్గొన్నారు.

## పిల్లలకు వ్యాధినిరోధక టీకాలు వేయించాలి

*గూడూరు, డిసెంబర్ 13, ప్రభాతవార్త*

పుట్టిన పసి పాప మొదలు ఐదు సంవత్సరాల పిల్లలందరికీ తప్పనిసరిగా వ్యాధి నిరోధక టీకాలు వేయించాలని చైల్డ్ హెల్త్ ఇమ్యునైజేషన్ ప్రోగ్రాం అధికారి డాక్టర్ లక్ష్మీనారాయణ అన్నారు. మండలంలోని తీగలవేణి ప్రాథమిక ఆరోగ్యకేంద్రాన్ని శుక్రవారం ఆయన సందర్శించారు. ఈ సందర్భంగా వ్యాధి నిరోధక టీకాల నిర్వహణకు సంబంధించిన వివరాలతో కూడిన రిజిష్టర్లను తనిఖీ చేసారు. అనంతరం వ్యాక్సిన్ కోల్డ్ చైన్ సిస్టం, రిఫ్రిజిరేటర్లను పరిశీలించారు. వ్యాధి నిరోధక టీకాల కార్యక్రమం పిహెచ్‌సి పరిధిలో నూరు



శాతం పూర్తయ్యేలా చూడాలని వైద్యాధికారి రాంబాబును ఆయన ఆదేశించారు. వ్యాక్సినేషన్‌కు సంబంధించిన పలు సూచనలను సిబ్బందికి జారీ చేసారు. ఈ కార్యక్రమంలో పలువురు వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

## గూడూరులో జవాన్ మృతదేహంతో ర్యాలీ

*గూడూరు, డిసెంబర్ 13, ప్రభాతవార్త*

చత్తీస్‌ఘడ్ రాష్ట్రంలో విధి నిర్వహణలో మృతి చెందిన సిఆర్‌పిఎఫ్ జవాన్ గుగులోతు రమేష్‌నాయక్ మృత దేహంతో శుక్రవారం రాత్రి గూడూరు ప్రధాన రహదారిపై ర్యాలీ నిర్వహించారు. ఉమ్మడి వరంగల్ జిల్లా ఖానాపురం మండలంలోని కోమటిపల్లితండాకు చెందిన గుగులోతు రమేష్‌నాయక్ గత కొన్ని సంవత్సరాలుగా సిఆర్‌పిఎఫ్ జవాన్‌గా విధులు నిర్వహిస్తున్నాడు. కాగా ఈనెల 12న విధి నిర్వహణలో ఉండగా ఆయన మృతి చెందడంతో మృతదేహాన్ని శుక్రవారం రాత్రి గూడూరు మండలం మీదుగా ఆయన స్వగ్రామమైన కోమటిపల్లితండాకు తరలించారు. విషయం తెలుసుకున్న తండా పరిసర గ్రామాలైన భూపతిపేట, సీతానాగారం, వెంగంపేట గ్రామాలకు చెందిన అతని మిత్రులు, బంధువులు, రాజకీయ శ్రేణులు గూడూరు చేరుకొని మృతదేహానిన తరలిస్తున్న వాహనం కొరకు వేచి చూసారు. మృతదేహం భద్రపరచిన వాహనం గూడూరుకు చేరుకున్న



తర్వాత తహసిల్ కార్యాలయం నుండి జాతీయజెండాలతో ప్రధాన రహదారిపై ర్యాలీ నిర్వహించారు. బాణాసంచా పేలుస్తూ జవాన్ రమేష్ అమర్‌రహే అంటూ నినదించారు. గూడూరుకు చెందిన పలువురు మాజీ ప్రజాప్రతినిధులు, నాయకులు జవాన్ మృతదేహం వద్ద నివాళులర్పించి ర్యాలీలో పాల్గొన్నారు. మాజీ ప్రజాప్రతినిధులు ఎండి కాసిం, నూనావత్ రమేష్‌నాయక్, కత్తి స్వామి, మార్కెట్ వైస్‌చైర్మన్ నరేష్‌రెడ్డిలతో పాటు వివిధ పార్టీల నాయకులు పాల్గొన్నారు.





## నేడు విద్యుత్ సరఫరాలో అంతరాయం

*గూడూరు, డిసెంబర్ 13, ప్రభాతవార్త*

మండలంలోని గూడూరు, తీగలవేణి విద్యుత్ సబ్‌స్టేషన్‌లలో ఈనెల 14న నిర్వహణ పనులు చేపడుతున్నందున ఆరోజు ఆయా సబ్‌స్టేషన్ల పరిధిలో విద్యుత్ సరఫరాకు అంతరాయం ఏర్పడుతుందని అధికారులు తెలిపారు. మెయింటెనెన్స్ పనుల కారణంగా గూడూరులోని 33/11 కెవి సబ్‌స్టేషన్ పరిధిలో శనివారం ఉదయం 8 నుండి 11 గంటల వరకు సరఫరా నిలిపివేయడం జరుగుతుందని ఎఇ ప్రణీత్ తెలిపారు. అదేవిధంగా తీగలవేణి సబ్ స్టేషన్‌లో కూడా నిర్వహణ పనులు చేపడుతున్నందువల్ల దాని పరిధిలోని గ్రామాలలో ఉదయం 10 నుండి 12 గంటల వరకు విద్యుత్ సరఫరాలో అంతరాయం ఏర్పడుతుందని అయోధ్యాపురం ఎఇ అమ్ములు తెలిపారు. వినియోగదారులు గమనించి సహకరించాలని వారు కోరారు.

## సిఎం కప్ జిల్లాస్థాయికి ఎంపిక

*కేసముద్రం, డిసెంబర్ 13, ప్రభాతవార్త*

జిల్లాస్థాయి సిఎం కప్ క్రీడలకు కేసముద్రం శ్రీవివేకవర్ధిని విద్యార్థులు పలువురు ఎంపికైనట్లు పాఠశాల కరస్పాండెంట్ చిర్ర యాకాంతంగౌడ్ తెలిపారు. కాగా శుక్రవారం ఆ పాఠశాల ప్రాంగణంలో నిర్వహించిన కార్యక్రమంలో సిఎం కప్ ఖోఖో



మండల స్థాయి క్రీడలో ప్రతిభ చూపి జిల్లా క్రీడలకు ఎంపికైన బి అనిరుద్, వి భరత్, వి నగేష్,కె ప్రణయ్, హర్షిత్, వి అజయ్‌లను అభినందించి సన్మానించారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ చిర్ర నరేష్, పిఇటిలు డి లక్ష్మణ్, బి రమేష్ పాల్గొన్నారు.

## స్వర్ణ పతక విజేతకు సన్మానం

*గూడూరు, డిసెంబర్ 13, ప్రభాతవార్త*

ఇటీవల కొంబోడియాలో జరిగిన అంతర్జాతీయ పారా సిట్టింగ్ త్రోబాల్ పోటీల్లో విజయ బావుటా ఎగురవేసి బంగారు పతకం సాధించుకొచ్చిన గూడూరు శివారు గొల్లగూడెం ప్రాంతానికి చెందిన దయ్యాల భాగ్యను శుక్రవారం కాంగ్రెస్‌పార్టీ జిల్లా కార్యదర్శి వాంకుడోతు కొమ్మాలు, పిఇటిల ఆధ్వర్యంలో వేరువేరుగా ఘనంగా సన్మానించి అభినందనలు తెలిపారు. పూలదండలు వేసి శాలువాలతో సత్కరించారు. అంతర్జాతీయ స్థాయిలో బంగారు పతకం సాధించడం ఈ ప్రాంతవాసులకు గర్వకారణమన్నారు. కార్యక్రమంలో కాంగ్రెస్ మండల వర్కింగ్ ప్రెసిడెంట్ బీరం శ్రీపాల్‌రెడ్డి,



సయ్యద్, సుధాకర్, వ్యాయామ ఉపాధ్యాయులు రేగ రమేష్, కొట్టెం నగేష్‌లతో పాటు కొయ్యెడ సారంగపాణి, ఉపేందర్, రాములు, కుమార్, నాగేశ్వర్‌లు పాల్గొన్నారు.

## ఆదర్శ పాఠశాల ఉపాధ్యాయుల నిరసన

*కేసముద్రం, డిసెంబర్ 13, ప్రభాతవార్త*



ఉపాధ్యాయుల పలు సమస్యల పరిష్కారంలో ప్రభుత్వం అనుసరిస్తున్న ఉదాసీన వైఖరిని ఖండిస్తూ మండలంలోని కల్వల ఆదర్శ పాఠశాల ఉపాధ్యాయులు శుక్రవారం నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈమేరకు ఆరోజు మధ్యాహ్న భోజన విరామ సమయంలో నల్ల బ్యాడ్జీలు ధరించి నిరసన వ్యక్తం చేసారు. నోషనల్ ఇంక్రిమెంట్లు, పదోన్నతులు, కారుణ్య నియామకాల వంటి అంశాలపై పిఎంటిఎ సంఘం పిలుపు మేరకు ఈ నిరసన చేపట్టారు కార్యక్రమంలో దుర్గాప్రసాద్, చంద్రమోహన్, చంద్రశేఖర్, నాగరాజు, వీరబాబు, పూర్ణప్రసాద్, పార్థసారథి, శ్వేత, శ్రీదేవి, జయరేఖ, విజయకుమారి, నర్సయ్య, సోమయ్య, రమేష్ పాల్గొన్నారు.

## రెడ్ క్రాస్ సొసైటీ ఆధ్వర్యంలో తర్పాలిన్స్ పంపిణీ

*కొత్తగూడ డిసెంబర్ 13 ప్రభాతవార్త :*

గత కొంతకాలంగా భారీగా కురియడంతో కొత్తగూడ మండలం లోని కార్లాయి మరియు గూడూరు మండలం లోని వీరంపేట ఆదివాసీలు వర్షాకాలంలో తమ ఇల్లు కురుస్తున్నయని రెడ్ క్రాస్ సంస్థకు తెలపడంతో శుక్రవారం మహబూబాబాద్ జిల్లా రెడ్ క్రాస్ చైర్మెన్ వర ప్రసాద్ ఆధ్వర్యంలో తాటి పత్రిలనుఅందజేశారు. కార్లాయి మరియు వీరంపేట గ్రామంలో పరిస్తితి గమనించి గూడూరు మండలంలో ని రెవెన్యూ అధికారుల సహకారంతో గుర్తించిన ఆదివాసీ గ్రామాలు అయిన కొత్త గూడ మండలంలోని కార్లాయి గ్రామంలో45 తర్పాలిన్ గూడూరు మండలంలోని వీరంపేటలో 52 తర్పాలిన్ మరియు 52 దుప్పట్లు అవసరం అని రాష్ట్ర



రెడ్ క్రాస్ సొసైటీ హైదరాబాద్ వారికి తెలియచేసినాము ఆదివాసీ గ్రామాల అవసరం గుర్తించిన తెలంగాణ రాష్ట్ర రెడ్ క్రాస్ సొసైటీ హైదరాబాద్ మహబూబాబాద్ జిల్లా శాఖకు అవసరమైన తర్పాలిన్ అందచేయటం జరిగినదన్నారు. ఈ కార్యక్రమంలో రెడ్ క్రాస్ సొసైటీ చైర్మెన్ వర ప్రసాద్, కోశాధికారి మాధవ పెద్ది వెంకట్ రెడ్డి, సభ్యులు కట్ల వెంకన్న, తదితరులు పాల్గొన్నారు.

## సంక్షేమ హాస్టల్ డైట్ ఛార్జిలు పెంచిన సందర్భంగా పండుగ వాతావరణంగా సమావేశం నిర్వహించాలి

*గంగారం డిసెంబర్ 13ప్రభాతవార్త*

రాష్ట్ర పంచాయతీ రాజ్, గ్రామీణాభివృద్ధి, గ్రామీణ నీటిసరఫరా మరియు స్త్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రి వర్యులు శ్రీమతి ధనసరి అనసూయ సీతక్క గారి ఆదేశాంతో గంగారం మండలం లోని అన్ని సంక్షేమ వసతి గృహాలు రెసిడెన్సీయల్, కెజిబివి పాఠశాలలల్లో నూతనంగా



డైట్ ఛార్జిలు పెంచిన సందర్భంగా పండుగ వాతావరణం సంబరాలు నిర్వహించాలని గంగారం మాజీ ఎంపీపీ సువర్ణపాక సరోజన జగ్గారావు అన్నారు ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రాష్ట్ర ప్రజా ప్రభుత్వం అత్యంత ప్రతిష్టత్మకంగా పండుగ నిర్వహించే కార్యక్రమనికి విద్యార్థుల తల్లి దండ్రులు పోష్టికహారంపై పండుగ వాతావరణంలో అవగాహన కల్పించడం ప్రధాన ఉద్దేశమని, ఈ కార్యక్రమంలో మంత్రులు, ఎంపీలు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీ, ప్రత్యేక అధికారులు, సంక్షేమ వసతి గృహాలు, పాఠశాలల విద్యార్థులు వారి తల్లి దండ్రులతో కలసి భోజనం చేస్తారని అందుకు అనుగుణంగా విద్యార్థిని విద్యార్థుల తల్లి దండ్రులు ప్రజాప్రతినిధులకు ప్రధానోపాధ్యాయులు అందరూ పాల్గొని ప్రజా ప్రభుత్వం నిర్వహించే పండుగ వాతావరణంలో పలు పంచుకోవాలని ఆమె కోరారు

## గొలుసుకట్టు కాంట సీజ్ చేసిన తహసిల్దార్ రమాదేవి

*కొత్తగూడ డిసెంబర్ 13 ప్రభాతవార్త :*

ఆరు కాలం కష్టపడి పండించిన పంటను ప్రైవేట్ వ్యాపారులు గొలుసు కుట్టు కాంటతో మోసం చేస్తున్నారని సమాచారంతో శుక్రవారం తనిఖీలు చేపట్టామని తాసిల్దార్ రమాదేవి అన్నారు. వరి కొనుగోలు కేంద్రాలు తన ఖీ చేయుచున్న సమయములో వరి కొనుగోలు కేంద్రం జీసిసి గాందినగర్ నందు ప్రవేట్ వ్యాపారులకు సబందించిన కాంటాలు 20ర్థీ, 10ర్థీ లు మరియు స్కాటాల కొరకు ఉపయోగించు వస్తువుల విషయమై విచారించాగా ప్రవేట్ వ్యాపారము చేయుచున్న వ్యక్తికి సంబందించినదిగా తెలియపర్చినారు. అక్కడ ఉండబడిన తూనికలు కొలతల వస్తువులను సిజ్ చేస్తూ పై అధికారులకు నివేదిక సమర్పించడం జరుగుతుందన్నారు. మండలములో ఎవరైన ప్రభుత్వ నిబందనలను అతిక్రమించిన ప్రవేట్ వ్యాపారులపై తగు చర్యలు తీసుకోబడునని హెచ్చరించడం అయినదన్నారు

## అస్ట్రాలజీ జ్యోతిష్యం లో కృష్ణమాచారికి అవార్డు

*గంగారం డిసెంబర్ 13ప్రభాతవార్త*

తిరుమల తిరుపతి దేవస్థానం వారు నిర్వహించిన ఎన్ ఎస్ లైవ్ అస్ట్రాలజీ లో జ్యోతిష్య విశారద అవార్డును గురువారం గంగారం మండలం కరినగరం గ్రామానికి చెందిన కాసుల కృష్ణమాచార్యులు కోదండరామలయం పురోహితుడికి సలువతో సత్కరించి అవార్డు అందజేశారు

## ఇందిరమ్మ ఇళ్ల సర్వే ప్రారంభించిన చైర్మన్

*కేసముద్రం, డిసెంబర్ 13, ప్రభాతవార్త*

తెలంగాణా ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న హామీలలో భాగంగా ఇల్లు లేని పేదవారికి ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేసేందుకు చేపట్టిన సర్వే కార్యక్రమాన్ని కేసముద్రం మండలంలో శుక్రవారం మార్కెట్ చైర్మన్ గంట సంజీవరెడ్డి మండల ప్రత్యేకాధికారి మధుసూదన్‌రాజుతో కలిసి ప్రారంభించారు. అర్హులైన ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ఇళ్లు వస్తాయని, ఎవరు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని వారన్నారు. ప్రభుత్వ విధానాలకు అనుగుణంగా ఇళ్ల మంజూరు జరుగుతుందన్నారు. కార్యక్రమంలో ఎంపిడిఓ క్రాంతి, కాంగ్రెస్‌పార్టీ మండల అధ్యక్షుడు అల్లం నాగేశ్వర్‌రావు, డిసిసి ఉపాధ్యక్షుడు మహేందర్‌రెడ్డి, దస్రునాయక్, ఎంఇఒ యాదగిరి, బండారు దయాకర్, వెంకన్న పాల్గొన్నారు.



### మెస్ ఛార్జీల పెంపు ప్రారంభోత్సవ

# కార్యక్రమాన్ని విజయవంతం చేయాలి

**-జయశంకర్ భూపాలపల్లి**

**జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ**



ప్రభాతవార్త ప్రతినిధి - జయశంకర్ భూపాలపల్లి

మెస్ ఛార్జీల పెంపె ప్రారంభోత్సవ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని జయశంకర్ భూపాలపల్లి జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ తెలిపారు. శుక్రవారం డైట్ ప్రారంభోత్సవ కార్యక్రమం నిర్వహణపై ప్రకటన విడుదల చేశారు. ఈసందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ..కార్యక్రమంలో ఏదేని పొరపాటు జరిగితే ఆయా శాఖల అధికారులకు కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. మెనూ ప్రకారం నాణ్యయమైన భోజనం, పరిశుభ్రమైన త్రాగునీరు అందించాలని అన్నారు. వసతి గృహలు, రెసిడెన్షియల్, కేజీబీవి పాఠశాలల పరిసరాలు పరిశుభ్రంగా ఉంచాలన్నారు. ప్రారంభోత్సవ ఏర్పాట్లు పండగ వాతావరణంలో నిర్వహించాలని సూచించారు. ప్రారంభోత్సవ కార్యక్రమానికి ప్రజాప్రతినిధులు, విద్యార్థుల తల్లిదండ్రులు వస్తున్నారని, ఎలాంటి ఇబ్బందులు రాకుండా అన్ని ఏర్పాట్లు చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. వసతి గృహలు, రెసిడెన్షియల్, కేజీబివి ప్రత్యేక అధికారులు, వార్డెన్లు, ప్రిన్సిపాల్స్ పకడ్బందీ ఏర్పాట్లు చేయాలని ఆదేశించారు. జిల్లా వ్యాప్తంగా ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ, మోడల్ రెసిడెన్షియల్ మరియు కేజీబీవి వసతి గృహలు 61ఉన్నాయని అన్నింటిలో ప్రారంభో త్సవ కార్యక్రమాలు నిర్వహించ నున్నట్లు తెలిపారు. ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా రాష్ట్ర వ్యాప్తంగా అన్ని రెసిడెన్షియల్ గురుకులాలు, హస్టల్‌లలో డైట్, కాస్మోటిక్ ఛార్జీల పెంపు ప్రారంభోత్సవ కార్యక్రమాన్ని నేడు చేపట్టినందున జిల్లాలోని అన్ని సంక్షేమ వసతి గృహల్లో పకడ్బందీగా నిర్వహించాలని స్పష్టం చేశారు. రాష్ట్ర మంత్రులు, ఎంపీలు, ఎమ్మెల్సీలు, ఎమ్మెల్యేలు, ఐఎఎస్, ఐపీఎస్ అధికారులు జిల్లాలోని వసతి గృహల విద్యార్థులు, విద్యార్థుల తల్లిదండ్రులతో కలసి భోజనం చేయనున్నారని, ఏర్పాట్లు పండుగ వాతావరణంలో ఉండాలని ఆయన అధికారులకు సూచించారు. విద్యార్థులకు కొత్త డైట్ ఛార్జీల ప్రకారం చికెన్ కర్రీ, భగారా రైస్, మిల్ మేకర్ కుర్మా, సాంబార్, పెరుగు ఇవ్వాలని అన్నారు.

# జిల్లాను మాదకద్రవ్య రహితగా తీర్చిదిద్దాలి

**- జిల్లా కలెక్టర్ షేక్‌రిజ్వాన్‌భాషా**



ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ :

యువత మత్తుకు బానిస కాకుండా జనగామ జిల్లాను మాదకద్రవ్య రహిత జిల్లాగా తీర్చిదిద్దాలని జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్‌భాషా తెలిపారు. శుక్రవారం జిల్లా సమీకృత కలెక్టర్ కార్యాలయంలో డీసీపీ రాజమహేంద్ర నాయక్‌తో కలిసి జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్ బాషా మాదకద్రవ్యాల నియంత్రణ కమిటీ సభ్యులతో సమన్వయ సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రతీనెల ఈ సమావేశం తప్పనిసరిగా నిర్వహించాలని, మాదకద్రవ్య రహిత జిల్లాగా తీర్చిదిద్దేందుకు కృషి చేయాలని తెలిపారు. అలాగే మాదకద్రవ్యాలను ఎవరైనా వినియోగించినట్లైతే, వారి సమాచారాన్ని తెలిపిన వ్యక్తుల వివరాలను గోప్యంగా ఉంచుతామన్నారు. రైల్వేస్టేషన్, బస్టాండ్‌లలో పనిచేసే సిబ్బంది, ఆ పరిసరాల్లో ఉండే షాపు యజమానులు, వర్కర్లతో సమావేశాలను ఏర్పాటు చేసి, అవగాహన కల్పించాలని సూచించారు. రద్దీ ప్రాంతాల్లో, ప్రధాన కూడళ్లలో మాదకద్రవ్యాల వినియోగం వల్ల కలిగే అనర్థాలను తెలియజేసే ఫ్లెక్సీలను ఏర్పాటు చేయాలన్నారు. బార్లు, రెస్టారెంట్ల సిబ్బందితో సమావేశాలు నిర్వహించి, విస్తృతంగా ప్రచార కార్యక్రమాలు చేపట్టి, అవగాహన కల్పించాలన్నారు. డ్రగ్ టెస్ట్ కిట్లను అందుబాటులో ఉంచుకోవాలని సంబంధిత ఆరోగ్యశాఖ అధికారులకు సూచించారు. మాదకద్రవ్యాల రవాణా, వాడకాన్ని నివారించేందుకు గాను వివిధ వేదికల ద్వారా అవగాహన కార్యక్రమాలు చేపట్టాలన్నారు. మాదకద్రవ్యాలను రూపుమాపాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు. అనుమానిత ప్రాంతాల వద్ద పోలీస్ యంత్రాంగం గట్టి నిఘా పెట్టాలన్నారు. యువత చెడువ్యసనాలకు బానిసకావొద్దని, తమ ఉజ్వల భవిష్యత్తును పాడు చేసుకోవద్దని ఈ సందర్భంగా కలెక్టర్ కోరారు. ఈ సమావేశంలో వైద్యశాఖ ప్రోగ్రామింగ్ అధికారి రవీందర్ గౌడ్, జిల్లా ఎక్సైజ్ సీఐ ప్రభావతి, ఏసీపీలు కె.పార్థసారథి, భీం శర్మ, నర్సయ్య, జిల్లా ఇంటర్మీడియట్ అధికారి జితేందర్ తదితరులు పాల్గొన్నారు.

### వాహన మరమ్మత్తు షెడ్ ను తనిఖీ చేసిన మేయర్

ప్రభాతవార్త పోచమ్మ మైదాన్ కార్పొరేషన్

హన్మకొండ బాలసముద్రం లోని మహానగర పాలక సంస్థ నిర్వహిస్తున్న వాహన మరమ్మత్తుల షెడ్ ను గ్రేటర్ వరంగల్ నగర మేయర్ గుండు సుధారాణి శుక్రవారం ఆకస్మికంగా తనిఖీ చేసారు. ఈ సందర్భంగా వాహన మరమ్మతుల నిర్వహణా తీరును అధికారులను అడిగి తెలుసుకున్న మేయర్ మరమ్మత్తుల నిమిత్తం షెడ్డుకు వచ్చిన వాహానాలను త్వరితగతిన మరమ్మత్తులు చేయాలని అధికారులకు సిబ్బందికి సూచించారు. ఈ కార్యక్రమంలో ఎస్ ఈ ప్రవీణ్ చంద్ర, సీఎంహెచ్వో డాక్టర్ రాజారెడ్డి, డిప్యూటీ కమిషనర్ రవీందర్, ఈ ఈ లు మహేందర్, సంతోష్ బాబు, డి ఈ శివానంద్, ఏఈలు సంతోష్, ఫణి కుమార్, స్మార్ట్ సిటీ ప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

# రాజీ మార్గమే రాజ మార్గం

**- జాతీయ లోక్ అదాలత్‌ను సద్వినియోగం చేసుకోవాలి**

**- జిల్లా ప్రధాన న్యాయమూర్తి డి.రవీంద్ర శర్మ**



జనగామ టౌన్, డిసెంబరు13 ప్రభాతవార్త :

జాతీయ లోక్ అదాలత్‌ను అందరు సద్వినియోగం చేసుకోవాలని జిల్లా న్యాయసేవాధికారి సంస్థ చైర్మన్, జిల్లా ప్రధాన న్యాయమూర్తి డి.రవీంద్రశర్మ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. జాతీయ న్యాయ సేవాధికార సంస్థ, న్యూఢిల్లీ, తెలంగాణ న్యాయ సేవాధికార సంస్థ, హైదరాబాద్ వారి ఆదేశాల మేరకు ఈనెల 14న జనగామ జిల్లాలోని అన్ని కోర్టులలో జాతీయలోక్ అదాలత్ నిర్వహించడం జరుగుతుందన్నారు. ఇదివరకు కోర్ట్ ముందుకు రానికేసులు కానీ కోర్ట్‌లందు పెండింగ్‌లో ఉన్న కేసులుకానీ పరిష్కరించుకునే / రాజీ చేసుకునే వేదిక ఈలోక్‌అదాలత్ అని తెలిపారు. లోక్ అదాలత్‌లో కేసు దాఖలు చేసినప్పుడు కోర్టు రుసుము చెల్లించాల్సిన అవసరం లేదని, న్యాయస్థానంలో పెండింగ్‌లో ఉన్న సివిల్‌కేసు లోక్‌అదాలత్‌కు పంపబడి, ఆ తర్వాత పరిష్కరించబడినట్లయితే, వాస్తవానికి కోర్టులో చెల్లించిన కోర్టు రుసుము కూడా పార్టీలకు తిరిగి చెల్లించబడుతుందన్నారు. లోక్‌అదాలత్‌లో కేసు పరిష్కరించుకుంటే ఇరువర్గాలు గెలిచినట్లేనని తెలిపారు. ఈ లోక్‌అదాలత్‌ల ద్వారా సమయం, డబ్బు వృధా కాకుండా ఉంటుందన్నారు. ఈ జాతీయ లోక్‌అదాలత్‌లో రాజీకి పడదగ్గ క్రిమినల్ కేసులు, సివిల్‌కేసులు, కుటుంబ తగాదాకేసులు, డబ్బురికవరికి సంబంధించిన కేసులు మోటార్ వెహికల్ యాక్సిడెంట్ కేసులు, చిట్‌ఫండ్ కేసులు, ఎలక్ట్రిసిటీ కేసులు, చెక్కుబౌన్స్ కేసులు, ఇతర రాజీకి వీలున్నకేసులు సులభంగా పరిష్కరించుకోవచ్చునని తెలిపారు. ఈసందర్భంగా జాతీయ లోక్ అదాలత్‌ను అందరు సద్వినియోగం చేసుకోవాలని తెలియచేశారు.

## జాతీయ లోక్ అదాలత్‌ను విజయవంతం చేయాలి

**-జిల్లా ప్రధాన న్యాయమూర్తి రవీంద్రశర్మ**

మహబూబాబాద్,డిసెంబర్13,ప్రభాతవార్త:




నేడు జరిగే లోక్ అదాలత్‌ను విజయవంతం చేయాలని మహబూబాబాద్ జిల్లా ప్రధాన న్యాయమూర్తి రవీంద్రశర్మ కక్షిదారులకు పిలుపునిచ్చారు. శుక్రవారం వారు మాట్లాడుతూ జిల్లావ్యాప్తంగా వేల సంఖ్యలో కేసులు పెండింగ్‌లో ఉన్నాయని, అన్ని కేసులను సాధారణ పద్ధతిలో పరిష్కరించడం సాధ్యం కాదని అందుకే మన చేతిలో ఉన్న లోక్ అదాలత్ అనే ఆయుధాన్ని కక్షిదారులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. రాజీపడగలిగే క్రిమినల్, సివిల్, భూతగాదా, మోటారు వాహన ప్రమాదం, వివాహ, కుటుంబ తగాదా కేసులు, బ్యాంకు చెక్‌బౌన్స్, ఎలక్ట్రిసిటీ, చిట్‌ఫండ్స్, ఇన్సూరెన్స్, ఎక్సైజ్, విద్యుత్, ట్రాఫిక్, ఈ చలాన్ కేసులను ఇరు పక్షాల అంగీకారంతో పరిష్కరించడానికి సిద్ధంగా ఉన్నామన్నారు. కక్షిదారులు తమ కేసుల వివరాలకు సంబంధిత కోర్టుల్లో తెలియజేసి రాజీ కుదుర్చుకొని కుటుంబ సభ్యులతో ప్రశాంతమైన జీవితాన్ని గడుపాలన్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ సివిల్ జడ్జి సురేష్ ఉన్నారు.

## జాతీయ లోక్ అదాలత్‌లో పెద్ద ఎత్తున కేసుల పరిష్కారం

**-రాజీ మార్గమే రాజా మార్గమనే నినాదాన్ని చాటుకోవాలి**

**-జిల్లా ప్రధాన న్యాయమూర్తి, న్యాయసేవాధికార సంస్థ చైర్మన్ నారాయణ బాబు**

ప్రభాతవార్త ప్రతినిధి - జయశంకర్ భూపాలపల్లి



జయశంకర్ భూపాలపల్లి జిల్లా న్యాయసేవాధికార సంస్థ ఆధ్వర్యంలో జిల్లాలోని కోర్టు ప్రాంగణాల్లో శనివారం నిర్వహిస్తున్న జాతీయ లోక్ అదాలత్‌లో పెద్ద ఎత్తున కేసులను పరిష్కారం చేసుకోవాలని జిల్లా ప్రధాన న్యాయమూర్తి మరియు జిల్లా న్యాయసేవాధికార సంస్థ చైర్మన్ పి.నారాయణ బాబు సూచనలు చేశారు. జడ్జీ మాట్లాడుతూ..ప్రజలు ద్వేష భావాలను తగ్గించుకొని రాజీ మార్గాన్ని అలవాటు చేసుకోవాల న్నారు. రాజీ మార్గమే రాజా మార్గం అని మనసులో నాటుకోవాలని తెలిపారు. దాంతో విలువైన సమయం, డబ్బు దుర్వినియోగం కాదని అన్నారు. చిన్న చిన్న సమస్యలను పెద్దవి చేసుకొని పంతాలకు పోయి కేసుల్లో ఇరికితే పోలీసు స్టేషన్‌లు, కోర్టులకు ఎక్కితే నష్టమే తప్ప లాభం ఉండదని జడ్జీ అన్నారు. వివిధ కేసుల్లోని కక్షిదారులు ఇట్టి అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని జడ్జీ పేర్కొన్నారు.

## నర్సంపేట నుండి అరుణాచలంకి ప్రత్యేక బస్సులు

**-డిపో మేనేజర్ ప్రసూనలక్ష్మి**

నర్సంపేట, డిసెంబర్ 13, ప్రభాతవార్త



నర్సంపేట పట్టణం నుండి అరుణచలగిరి ప్రదక్షనకు 36 సీట్లు గల సూపర్ లగ్జర్ బస్సును ప్రారంభించనున్నట్లు నర్సంపేట డిపో మేనేజర్ ప్రసూనలక్ష్మి ఒక ప్రకటనలో తెలిపారు. 20-12-2024 శుక్రవారం సాయంత్రం 23-12-2024 సోమవారం వరకు 4 రోజులు అరుణాచలగిరి ప్రదక్షనకు 36 సీట్లు గల సూపర్ లగ్జర్ బస్సును ప్రారంభించనున్నట్లు నర్సంపేట డిపో మేనేజర్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు. నర్సంపేట నుండి బీమపల్లి, హనుమాన్‌టెంపుల్, జోగులాంబ అమ్మవారి టెంపుల్, కాణిపాకం వినాయక టెంపుల్, వెల్లూరు గోల్డెన్ టెంపుల్, అరుణాచలంగిరి ప్రదర్శన దర్శనాల అనంతరం తిరుగు ప్రయాణం ఉంటుంది కావున ఈ సదవకాశాన్ని ప్రజలు వినియోగించుకోవాలని కోరారు. 9959226052, 8919313229, 9989038476 నెంబర్లను సంప్రదించాలన్నారు.

# పేసా గ్రామ సభ ద్వారానే ఇందిరమ్మా ఇళ్ల లబ్దిదారుల ఎంపిక చేయాలి

: తుడుందెబ్బ కొత్తగూడ డిసెంబర్ 13 ప్రభాతవార్త

: పేసా గ్రామ సభ ద్వారానే ఇందిరమ్మా ఇళ్ల లబ్దిదారులను ఎంపిక చేయాలని తుడుం దెబ్బ జిల్లా అధ్యక్షులు సువర్ణ పాక వెంకట రత్నం డిమాండ్ చేశారు. శుక్రవారం మండల కేంద్రంలో విలేకరి సమావేశంలో ఆయన మాట్లాడుతూ పేసా షెడ్యూల్ ప్రాంత పంచాయితీ రాజ్ విస్తరణ చట్టం 1996 ప్రకారం పేసా గ్రామ సభలతో పాటు ఇతర పంచాయతీ రాజ్ స్థానిక పరిపాలన అధికారాలు, సంస్కృతి సంప్రదాయలు, మహిళ శిశు సంక్షేమ, చిన్న తరహా నీటి వనరులు, అటవీ ఉత్పత్తులు, మధ్యపాన నిషేధం, ఆదివాసీల భూమి హక్కుల పరిరక్షణ మరియు ఏజెన్సీ ప్రాంత అభివృద్ధి ప్రణాళిక ఏజెన్సీ లొ వడ్డీ వ్యాపార నిషేదం కొరకు " పేసా చట్టం" ని బీడీ శర్మ ఐఏఎస్ గారు 1996 సం..లో పేసా చాట్టాన్ని తీసుకు రావడం జరిగిందన్నారు.1996 లొ కేంద్ర ప్రభుత్వం చట్టం చేస్తే 2011 లొ భారత దేశం లొ ఉన్న రాష్ట్రాలు 2011 లొ నియమ నిబంధనలు రూపొందించుకొని 2014 లొ ఐటీ డీఏ లకు కమిటీల నిర్మాణం చేపట్టి ఆదివాసీ గుడాలల్లో చట్టం ని అమలు చేయాలనీ చెప్పడం జరిగిందన్నారు. ప్రస్తుత సమయంలో ఆదివాసీ గ్రామాలల్లో, గూడాలల్లో పేసా చట్టాన్ని నిరుకార్చే విధంగా కమిటీల పని తీరు ఉంది.పేసా చట్టానికి విరుద్ధంగ గ్రామాలల్లో మధ్యప్పాన విచ్చలవిడిగా దంద నడుస్తుంది.అరుగలం కష్ట పడి పంట పండించిన ఆదివాసీ రైతుల కష్టం వడ్డీ వ్యాపారులు దళరుల చేతిలో చిక్కి నలిగి పోతున్నారు.వడ్డీ వ్యాపారులు,దళరులను గుర్తించి కేసులు పెట్టాల్సిన రెవెన్యూ,వ్యవసాయ శాఖ ఆశీకారులు ఎం పట్టనట్టు వ్యవహరిస్తున్నారు.ఏజెన్సీ గూడాలలో పేసా గ్రామ సభ ద్వారానే ఇందిరమ్మా ఇళ్ల లబ్దిదారుల ఎంపిక జరగాలని 5 వ షెడ్యూల్ ఏజెన్సీ ప్రాంతం లొ 1/70,పేసా చట్టాలు అమలులో ఉన్నందున ఇందిరమ్మా ఇళ్ల లబ్దిదారుల ఎంపికలో పూర్తి బాధ్యత ఐటీడీఏ పిఓ గారి ద్వారానే జరగాలని విజ్ఞప్తి చేస్తున్నారు. గ్రామస్థాయిలలో ఆదివాసి గూడలలో పేసా గ్రామ సభ కమిటీలు చట్టాన్ని నీరుగాస్తున్నారని గ్రామ స్థాయిలో పేసా చట్టం గ్రామ సభలు నిర్వహించి ఆదివాసుల హక్కులు చట్టాలపై, సంస్కృతి సాంప్రదాయాలపై అవగాహన కల్పించడంలో పేసా గ్రామ కమిటీల నిర్లక్ష్యం స్పష్టంగా కనిపిస్తుందని, ఐటిడిఎ ఏటూర్ నాగారం పిఒ పేసా కో ఆర్డినేటర్ స్పందించి పాత కమిటీల ను రద్దు చేసి వాటి స్థానం లొ నూతన పేసా గ్రామ కమిటీ ల నిర్మాణం చేపట్టాలని కోరారు.ఈ కార్యక్రమం తుడుందెబ్బ మండల అధ్యక్షులు పూనెం సందీప్ కుమార్, తుడుం దెబ్బ నాయకులు ఈసం వెంకన్న, తుర్స క్రిష్ణ, ఈసం రంగా రావు పాల్గొన్నారు

# మృతుడి కుటుంబాన్ని పరామర్శించిన ఓడిసిఎంఎస్ వైస్ చైర్మన్ దేశి శ్రీనివాస్ రెడ్డి

కొత్తగూడ డిసెంబర్ 13 ప్రభాతవార్త:



మండలంలోని పోగులపల్లి గ్రామ సర్పంచ్ అజ్మీరా మంగమ్మ తండ్రి భూక్యా నారాయణ గుండెపోటు తో మరణించగా వారి పార్థివదేహాన్ని సందర్శించి నివాళులు అర్పించిన తెలంగాణ మలిదశ ఉద్యమ నాయకులు బాణోత్ రవికుమార్ వారివెంట ఓడి సి ఎం ఎస్ వైస్ చైర్మన్ దేశిడడీ శ్రీనివాస్ రెడ్డి, టిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు కొమ్మన బోయిన వేణు , కొత్తగూడ మాజీ సర్పంచ్ బూపతి తిరుపతి, వెలుబెల్లి మాజీ ఎంపిటిసి మోకాళ్ల సంతోషా రాణివెంకటేష్, రామన్నగూడం సర్పంచ్ బానోతు సుగుణ కిషన్ నాయక్, మాజీ సర్పంచ్ బానోతు వీరన్న, సారంగం పుల్సింగ్ బుక్యా, సునావత్ రాజేందర్, పత్తి పాక వేంకటాచారి, మండల నాయకులు తదితరులు పాల్గొన్నారు

## మావోయిస్టులకు గ్రామాల్లో ఆశ్రయం కల్పించదు

### పోలీసులకు సమాచారం అందించాలి

గంగారం డిసెంబర్13ప్రభాతవార్త

ఈరోజు ఎస్పి సుధీర్ రామ్నాథ్ కేకన్ ఐపీఎస్ గారి ఆదేశాల మేరకు గంగారం మండలం తిరుమల గండి గ్రామపంచాయతీ పరిధిలోని వెంకమ్మ గుంపు గ్రామ ప్రజలతో సిఐ బాబురావు గారు మాట్లాడుతూ కొందరు మావోయిస్టులు ఆశ్రయం పొందడానికి పాత పరిచయస్తులను ఆశ్రయించే అవకాశం ఉందని, ఎట్టి పరిస్థితుల్లో మావోయిస్టులను గ్రామాల్లోకి అనుమతించవద్దని, కాదని ఎవరైనా చట్ట వ్యతిరేక చర్యలకు పాల్పడినట్లయితే వారిపై కఠిన చర్యలు ఉంటాయని, కొత్తగూడ మరియు గంగారం మండలాలు ప్రశాంత వాతావరణంలో ఉన్నాయని ఇలాంటి వాతావరణాన్ని చెడగొట్టవద్దని, మిలిటెంట్లు మరియు సరెండర్ మావోయిస్టుల పై ప్రత్యేక నిగా ఉందని హెచ్చరించడం జరిగింది. వృద్ధులకు దుప్పట్ల పంపిణీ చేసిన గంగారం పోలీసులుప్రస్తుతం చలి తీవ్రతను దృష్టిలో ఉంచుకొని వృద్ధులు ఇబ్బంది పడే అవకాశం ఉందని గుర్తించిన గూడూరు సిఐ బాబురావు గారు నిరుపేద వృద్ధులకు ఆసరాగా ఉండాలని ఉద



్దేశంతో దాదాపుగా 30 కుటుంబాలకు దుప్పట్లు పంపిణీ చేయడం జరిగింది. ఉద్యోగ బాధ్యతతో పాటు సామాజిక బాధ్యతగా ప్రజల ఇబ్బందుల పట్ల స్పందించిన గూడూరు సిఐ బాబురావు గారికి వెంకమ్మ గుంపు ప్రజలు ధన్యవాదాలు తెలిపారు. ఈ సందర్బంగా సిఐ గారు మాట్లాడుతూ, పోలీసులు ఎల్లప్పుడూ మీకు అందుబాటులో ఉంటూ శాంతిభద్రతల రక్షణతో పాటుగా మీ యొక్క సామాజిక అభివృద్ధికి తోడుగా ఉంటారన్నారు. గ్రామంలో ఏవైనా సమస్యలు ఉంటే తన పరిధిలో పరిష్కారానికి కృషి చేస్తానని చెప్పడం జరిగింది. ఈ యొక్క కార్యక్రమంలో గంగారం ఎస్సై రవికుమార్, కొత్తగూడ ఎస్ఐ కుషకుమార్ మరియు పోలీస్ సిబ్బంది పాల్గొన్నరు

# విద్యాశాఖకు మంత్రిని కేటాయించాలని ప్రభుత్వ దిష్టిబొమ్మ దగ్ధం

ఎడ్యుకేషన్ కేయూ, డిసెంబరు 13 ప్రభాతవార్త :

కాకతీయ యూనివర్సిటీ సెకండ్‌గేట్ ముందు విద్యాశాఖకు మంత్రిని ఇప్పటివరకు కేటాయించకపోవడంతో రాష్ట్ర ప్రభుత్వ దిష్టిబొమ్మను ఏబీవీఎస్ఎఫ్ ఆధ్వర్యంలో దహనం చేశారు. అనంతరం ఏబీఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షులు మంద నరేష్ మాట్లాడుతూ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పటై సంవత్సరము గడుస్తున్నా విద్యాశాఖకు మంత్రిని కేటాయించకుండా విద్యార్థులకు సీఎం రేవంత్‌రెడ్డి అన్యాయం చేయడం చాలా బాధాకరం అన్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే విద్యార్థులకు న్యాయం చేస్తామని హామీ ఇస్తే విద్యార్థి లోకం కాంగ్రెస్ పార్టీకి ఓట్లు వేసి గెలిపిస్తే కాంగ్రెస్‌పార్టీ రాష్ట్రంలో అధికారంలోకి వచ్చాక సీఎం రేవంత్‌రెడ్డి విద్యాశాఖకు మంత్రిని కేటాయించకుండా పూర్తిగా విద్యార్థి లోకానికి అన్యాయం చేయడం సిగ్గుచేటని మందనరేష్ అన్నారు. ఇప్పటికైనా విద్యాశాఖ కు మంత్రినీ కేటాయించి విద్యార్థులకు న్యాయం చేయకుంటే జిల్లాలో పెద్దఎత్తున ఆందోళన చేస్తామనీ మంద నరేష్ రాష్ట్రప్రభుత్వాన్ని హెచ్చరించారు. కార్యక్రమంలో ఏబీఎస్ఎఫ్ నాయకులు గౌతమ్, రాహుల్, కిరణ్, రాజ్‌సాయి, సూర్యతేజ్, చైతన్య తదితరులు పాల్గొన్నారు.

# సమగ్ర శిక్ష ఉద్యోగుల రెగ్యులరైజేషన్ కోసం బీఆర్ఎస్ పార్టీ పోరాటం చేస్తుంది

డిసెంబర్ 13, ప్రభాతవార్త బాలసముద్రం

:ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారు గతంలో ప్రతిపక్షంలో ఉన్నప్పుడు అధికారంలోకి వచ్చిన వెంటనే చాయ్ తాగినంత సేపట్లో సమగ్ర శిక్ష అభియాన్ ఉద్యోగుల సమస్యలు తీరుస్తా అన్నాడు. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చి ఏడాది పూర్తవుతున్న రైట్ టు ఎడ్యుకేషన్ ఆక్ట్ ఎందుకు అమలు చేయడం లేదు.? అని ప్రశ్నించారు. వరంగల్ ఏకశిలా పార్కు ముందు ధర్నా చేస్తున్న సమగ్ర శిక్ష అభియాన్ ఉద్యోగస్తులకు సెప్టెంబర్ 13 నాడు హామీ ఇచ్చావు కదా. కాంగ్రెస్ ప్రభుత్వం రాగానే మీ ఉద్యోగాలు రెగ్యులరైజ్ చేస్తానన్నావు కదా. నువ్వు చెప్పిన మాటలే ఎందుకు మర్చిపోయావు? అసెంబ్లీ ముట్టడి చేస్తే అరెస్టు చేసి మహిళలని కూడా చూడకుండా పోలీస్ స్టేషన్లో పెట్టావు. ప్రజాస్వామ్యాన్ని పునరుద్ధరిస్తామని ఘనంగా చెప్పావు. నువ్వు ఇచ్చిన హామీ నీకు గుర్తు చేస్తే అరెస్టు చేస్తావు ఇదేనా ప్రజాస్వామ్యం అంటే? అంటూ విమర్శించారు. వెంటనే సమగ్ర శిక్ష అభియాన్ ఉద్యోగస్తుల సమస్యల పరిష్కారం చేయాలి అని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. విద్యార్థులకు పెట్టే అన్నం మెస్ బిల్లులను విడుదల చేయడంలో ప్రభుత్వం తీవ్ర నిర్లక్ష్యం చేస్తోంది అని విమర్శించారు. s ప్రజలను మంచి విజయోత్సవాలు చేసుకోవడం సిగ్గుచేటు. ఒక గంట కాదు నాలుగు గంటలు ఎక్కా పని చేద్దాం ఈ ముఖ్యమంత్రి మెడలు వంచుదాం అని అన్నారు. సమగ్ర శిక్ష అభియాన్ ఉద్యోగుల సత్తా చూపుదాం. సమగ్ర శిక్ష ఉద్యోగుల రెగ్యులరైజేషన్ కోసం బిఆర్ఎస్ పార్టీ పోరాటం చేస్తుంది అని మాజీ చీఫ్ విప్ బిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు వినయ భాస్కర్ సమగ్ర శిశు ఉద్యోగులకు హామీ ఇచ్చారు.

# రఘునాథపురంలో బిజెపి బూత్ కమిటీ అధ్యక్షుల ఎన్నిక

రాజాపేట డిసెంబర్ 13 ప్రభాతవార్త.

రాజాపేట మండలం రఘునాథపురం లొ భారతీయ జనత పార్టీ నూతన కమిటీ శుక్రవారం ఎన్నుకున్నారు . గ్రామశాఖ (శక్తికేంద్రం ఇంచార్జీ )గా బీమనపల్లి రమేష్ ని ఎన్నుకున్నారు. .116 వ, బూతు అధ్యక్షులుగా తమ్మాలి వెంకటేష్ ,117 బురేలా శ్రీను ,118 బొగ పాండు ,119 కటకం నర్సిములు లను బూత్ అధ్యక్షులను ఎన్నుకున్నారు .ఈ కార్యక్రమానికి యాదాద్రి జిల్లా భారతీయ జనత పార్టీ ఎలక్షన్ ఇంచార్జీ కానుగంటి శ్రీనివాస్ రెడ్డి , మండల అధ్యక్షులు దాచేపల్లి రాజు , మండల బూత్ కమిటీ ఇంచార్జ్ మెండు భగువన్ రెడ్డి , ప్రధాన కార్యదర్శి గుజ్జ రామచేంద్రం , బూర్గు శేఖర్ రెడ్డి , మండల మైనార్టీ మోర్చా అధ్యక్షులు ఎండీ రహిమాతుళ్ళ , యూత్ అధ్యక్షులు శ్రీరాముల హరి,మార్క నరేందర్ కటకం నగేష్, గొరెంకల పాండు, శెట్టి అశోక్ , బరిగె కృష్ణ, చెన్న నర్సిహులు, గొట్టిపాముల శ్రీను, కటకం పాండు, బొగ సత్య నారాయణ, పెండం బాలకిషన్, పాశికంటి శ్రీను, బల్ల బాలరాజ్, బొగ మహేష్, బింగి విరస్వామి, వేముల కృష్ణమూర్తి,కటకం నవీన్, మంగళ్లపల్లి నర్సిహులు. పాల్గొన్నారు.

# రేపు జిల్లా కోర్టులో లోకదాలత్

ప్రభాత వార్తా సుబేదారి:..

జాతీయ వ్యాప్తంగా నిర్వహించబోవుచున్న లోక్ అదాలత్ ను రేపు అనగా తేదీ:14.12.2024 శనివారం రోజున ఉదయం గం.10.00 ని.ల సమయంలోవరంగల్, హన్మకొండ జిల్లా కోర్టు ప్రాంగణంలో వరంగల్, హనుమకొండ జిల్లాల ప్రధాన న్యాయమూర్తులు మరియు జిల్లా న్యాయసేవాధికార సంస్థ, వరంగల్ చైర్మన్స్ బి.వి.నిర్మలా గీతాంబ మరియు సి.హెచ్.రమేష్ బాబు ప్రారం భించుచున్నారు. ఈ జా తీయ లోక్ అదాలత్ ప్రారంభోత్సవ కార్యక్రమానికి కమీషనర్ ఆఫ్ పోలీస్ అంబర్ కిశోర్ ఝా, వరంగల్, హనుమకొండ జిల్లాల కలెక్టర్లు డా.సత్య శారద, ప్రావీణ్య, ఉభయ జిల్లాల న్యాయమూర్తులు, జిల్లా న్యాయ సేవాధికార సంస్థ, వరంగల్, హనుమకొండ కార్యదర్శులు యం.సాయి కుమార్, క్షమాదేశ్ పాండే, వరంగల్, హనుమకొండ న్యాయవాదుల సంఘం అధ్యక్షులు, పబ్లిక్ ప్రాసిక్యూటర్స్, న్యాయవాదులు, వివిధ బ్యాంకు మేనేజర్లు తదితరులు పాల్గొనుచున్నారు.

# బొందుగులలో గొర్రెల, మేకల పెంపకం దారులతో సమావేశం

రాజాపేట, డిసెంబర్ 13 ప్రభాతవార్త.

రాజపేట మండలం లోని బొందుగుల గ్రామంలో గొరైల మేకల పెంపకదారుల అవగాహన సదస్సు శుక్రవారం నిర్వహించారు. ఈ అవగాహన సదస్సు ఇంటాస్ ఫార్మ కంపెనీ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో 30 మంది గొరైల మేకల పెంపకదారులు పాల్గొన్నారు. ఈ అవగాహన సమావేశంలో శీతాకాలంలో గొరైలకు మేకలకు ఆరోగ్యానికి సంబంధించిన విషయంలో ఎలాంటి జాగ్రత్తలు తీసుకోవాలని,

## కాంగ్రెస్ యువజన నాయకులకు పెద్దపీట

ఆలేరు డిసెంబర్ 13 ప్రభాతవార్త

కాంగ్రెస్ ప్రభుత్వం యువజన నాయకులకు పెద్దపీట వేస్తుందని ఆలేరు ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ బీర్ల అయిలయ్య అన్నారు. శుక్రవారం పట్టణ కేంద్రం లో స్థానిక వై ఎస్ ఎన్ గార్డెన్ ఆలేరు అసెంబ్లీ నియోజకవర్గ కాంగ్రెస్ విజయోత్సవ సభ నియోజకవర్గం అధ్యక్షులు మంగ కిరణ్ కుమార్ అధ్యక్షతన నిర్వహించారు. ముందుగా దుర్గామాత ఆలయం నుండి వై ఎస్ ఎన్ గార్డెన్ వరకు ర్యాలీ చేపట్టారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ పార్టీ గుర్తించి కష్టపడి పని చేసిన యూత్ కాంగ్రెస్, ఎన్ ఎస్ యు ఐ నాయకుల కు రాజ్యసభ సభ్యులు, ఎమ్మెల్సీ పదవులు ఇచ్చారని అన్నారు. రేపు రాబోయే స్థానిక సంస్థలలో యువజన నాయకులు సైనికులుగా పనిచేసే గెలుపు కోసం కృషి చేయాలని తెలిపారు. రానున్న రోజులలో కష్టపడ్డారు నాయకులకు గుర్తించి మళ్ళీ ఎన్నికల్లో అవకాశం కల్పిస్తామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమం లో నియోజకవర్గం ప్రధానకార్యదర్శి సురేష్ గౌడ్, ఉపాధ్యక్షులు రాజు గౌడ్, ఆలేరు మండల బండ పల్లి మహేష్, గుట్ట ఉదయ్ గౌడ్, సద్విక్, రమేష్, బుగ్గ శ్రీను, అనిల్ శ్రవణ్, యూత్ మండల అధ్యక్షులు కందుల వినయ్, ఎన్ ఎస్ ఐ పట్టణ అధ్యక్షులు ఉతా పవన్, కాసుల భాస్కర్, పర్ని నరేష్, తదితరులు పాల్గొన్నారు.

